
ఆంధ్ర ... త్రవారపత్రి


21-6-61



అనాథ పిండలీక

చిత్రకారుడు: ఇరుకుల కుమారిల స్వామిగారు (ఢిల్లీ)

వచ్చేవారం!

ప్రత్యేక కథల సంచిక!!

నేడే మీ కాపీ రిజర్వ్

చేయించుకోండి!


తప్పక చూడండి!
పరమ పవిత్రుడైన ఒకభక్తుని
పాదజలాన్ని భగవంతుడే
శిరమునదాల్చి ధన్యతజెందిన
దివ్యగాథ.....
శ్రీ గాయత్రీ ఫిలిమ్స వారి
శ్రీ కృష్ణ కుచేల
నిర్మాత-దర్శకుడు-చిత్రపు నారాయణమూర్తి B.A.
వాహినీ
విడుదల

కార్టూనులు

శ్రీ శంకర్‌గారి కార్టూను చాలా ఆకర్షణీయంగా వుంది. కానీ దానిలో పొరపాటు ఒకటి ఉంది పెండ్లి ఒకరినే చేసుకొంటారు కనుక—తక్కిన ప్రియులంతా ఆత్మహత్య చేసుకొంటారని ఒక యువతి చెబితే రెండవ యువతి "ఏకంగా ఎంతమందిని చేసుకొంటానన్నా వేమిటే?" అనడం అసంభవం దానికి బదులు—"ఎంతమందికి మాట యిచ్చావు ఏమిటి" అనడం సంభవం అని నా అభిప్రాయం

పి విశ్వేశ్వరరావు (కాకినాడ)

* *

కార్టూనులువేసే ఊమెన్''గారు'' పోయిన, సంవత్సరము మద్రాసు యూనివర్శిటీ స్త్రీల టెన్నిస్ టీమ్ మేనేజరుగా నియమితులైన మిస్ ఊమెన్ ఒకరేనా?

ఎస్ రుస్తుంసింగ్ (గుంటూరు)

ఈ ఊమెన్ పురుషుడు

* * *

కథ కాని కథ

మీరు 'కథకాని కథ' శీర్షికలో ఏమీ బాగాలేని రచనలకు ప్రైజులు ఇస్తున్నారు. కొన్ని చదువుతూంటే ఆ సంఘటనలు నిజంగా జరిగినవేనా అని పిస్తుంది

మీ రెప్పుడు 'అది బాగుంది, ఇది బాగుంది'అంటూ పొగుడుతూ రాసే ఉత్తరాలనే ప్రచురిస్తున్నారు, కాని విమర్శిస్తూ రాసే ఉత్తరాలు ప్రచురించటం లేదు అథవా ఒకటో రెండో వేసినా, చెవిటివాడి 'చెవిలో శంఖం వూదినట్లుగా' విమర్శల దారి విమర్శలదే, మీ దారి మీదే. అటువంటి రచనలను ప్రోత్సహించేకన్నా, ఆ'కథకానికథ' శీర్షికను తీసివేస్తే మంచిది

బి రామారావు (కర్నూలు)

* * *

"గళ్ళనుడికట్టు—54"లో 29—అడ్డము—ఆధారము "అంటునుంచి శివుడు" అని యిచ్చారు 7 వ తేదీ పత్రికలో దానికి నుడికట్టులో కాలుడు" అని వుంది కాలుడంటే యముడని అర్థముగదా. శివుడెలాగవుతుంది? ఇలా ఆధారాలనుమానాస్పదంగానో, తప్పుగానో యిస్తే "నుడికట్టు" ఆశయమే దెబ్బతింటుందేమో!

సి వెంకట్రామయ్య (మద్రాసు)

ఒకసారి శబ్దరత్నాకరం చూడండి.

* * *

సందేహము

మీరు ప్రతివారము ప్రచురిస్తున్న "మనమూ మన దేహస్థితి" చాలా బాగుంది. ఈ రచయిత, "దీపావళి" చిత్రానికి మాటలు వ్రాసిన "గాలి బాలసుందరరావు" ఒకరేనా?

కె సూర్యకాంతరావు (బాల్కొండ)

ఒకరే

* * *

ఉత్తరాలు

శ్రీ డా గాలి బాలసుందరరావుగారి అడ్రసు తెల్పగలరు

వి. ఎస్. కుమార్ (సికింద్రాబాదు)

కేరాఫ్. ఆంధ్రపత్రిక, 7 తంబుచెట్టి వీధి, మద్రాసు-1.

* * *

గారీకూపర్ అస్తమయంతో నటనా ప్రపంచంలో ఇంకో నక్షత్రంరాలిపోయింది. శ్రీ కూపర్ స్థానం అట్లా ఖాళీగా వుండిపోతుంది "లవ్ ఇన్ ది ఆఫ్టర్‌నూన్" "వేరాక్రజ్" చిత్రాలలో ఆయన నటన మరచిపోలేము

మీరు ప్రచురించిన వార్తలో చిన్న పొరపాటు దొర్లింది. "ఫేర్ వెల్ టు ఆర్మ్స్" చిత్రంలో నటించింది రాక్‌హడ్సన్‌కాని గారీకూపర్‌కాదు

బి వి. రమణయ్య (ఆటపాక)

* *

"యాదృచ్ఛికం" అనేకథ వ్రాసిన వారెవరో మీరు ప్రచురించలేదు. వారెవరో తెలియపరుస్తారని ఆశిస్తున్నాను.

భోగాల రామచంద్రరావు (విజయవాడ)

తారక

* * *

కథలు

"సాగరశ్రీ"గారు వ్రాసిన "జడ్జిగారి తీర్పు" అనే కథ చాలా బాగుంది ఆ కథ చదువుతుంటే నిజముగా విచారము కల్గి నాలో నేను చాలా బాధపడ్డాను

వై. నరసింహారావు (ఏలూరు)

* * *

"జడ్జిగారి తీర్పు" అన్న కథలో "ఆ రోజు సాయంత్రము నేను వర్కంతా పనిపూర్తి చేసుకొని" అని వ్రాసేరు వర్కు అనగా పని అని తెలుసుకొని వర్కంతా పని అంటే ఏమిటో తెలియలేదు అదే కథలో "రోజా లైట్‌హౌస్ కొండమీదికి వెళ్ళి కాలము గడుపుతూ ఉండేవాడిని" అని వ్రాసేరు. రోజా సముద్రపు కాలువను దాటుతూ లైట్‌హవుస్ కొండమీదకు వెళ్ళడము సులువైనపనికాదు (కథాకాలమునకు జడ్జిగారికి డాల్ఫిన్స్‌నోస్ కొండమీద లైట్‌హవుస్ కట్టలేదని తెలియదు కాబోలు.)

కృష్ణ (విశాఖపట్నం)

ఇది కేవలం అచ్చు పొరపాటు

* * *

సాగరశ్రీగారు వ్రాసిన "జడ్జిగారి తీర్పు" కథ చాలా బాగుంది ప్రసాద్ తన వలన మంజులతకి జీవితంలో అన్యాయము జరిగినదని తెలిసిన తరువాత ఆమెపై తనకున్న అపోహను మార్చుకొని, అందుకు ప్రతిఫలముగా తన కుమారుడు రఘుని లోకం హంతకునిగా నిర్ణయించినప్పటికి వాడు నిరపరాధిం కొ తీర్పు చెప్పటం బాగానే ఉన్నది కాని ప్రసాద్ లోకం తనను హర్షించదని 'రిజైన్' చేయుట ధైర్యవంతుల లక్షణముగాదు తన తీర్పు నిలబెట్టుకొనుటకు ధైర్యముగా నుండవలసినది అంతేకాక మంజులత అశాంతిమయ జీవితం గడుపుతూంటే ప్రసాద్ ఆస్తిని ఆమె పరంచేసి వెడలిపోవుట ఆమె అశాంతిని వృద్ధిచేయడమేకదా!

"చిట్టి" (బెర్హాంపూర్)

* *

సాగరశ్రీ రచించిన "జడ్జిగారి తీర్పు" కథ చాల అద్భుతముగా నున్నది ఈ రోజులలో అన్ని కష్టములకు ఓర్చి పతివ్రత అనిపించుకొన్న మంజులత పాత్ర చక్కగా నున్నది మొదటినుండి కథ చక్కగా నడచినది. జడ్జిగారు సరైన తీర్పు ఇచ్చినారు. రచయిత పేరుకు తగ్గట్టుగా సాగరములోని కెరటాల వలె చక్కగా ఉప్పొంగుతూ వారి కలము నడచినది.

ఎస్ సుబ్బారావు (కృష్ణలంక)

* * *

సాగరశ్రీగారు వ్రాసిన "జడ్జిగారి తీర్పు" అనేకథ అసందర్భంగాను, వాస్తవికతకు చాల దూరంగాను ఉంది. విశాఖపట్నంలో లా కాలేజీ 1949 లోనో, 1950 లోనో పెట్టారు అంతకుముందా పట్నంలో లా కాలేజీ లేనేలేదు అంటే ప్రసాదు 1951 లోనో, 1952 లోనోలాపాస్ అయి అయిదేండ్లు అంటే 1956—57 దాక ఫారిన్‌లో గడిపి, పదేండ్లు అంటే 1966-67 దాకా ప్రాక్టీసుచేసి జడ్జి అయ్యాడన్నమాట—అంటే ఈ కథాకాలం1966—67

ఇంకో విషయం ఏమంటే జడ్జిగారికి క్లయింట్లుండడం—ప్లీడర్లకి క్లయింట్లుంటారుగాని జడ్జిగారి కుంటారండీ ఎక్కడయినా?

విశాఖపట్నాన్ని మద్రాసుగాను, జడ్జిగార్ని పబ్లిక్ ప్రాసెక్యూటర్‌గాను మార్చేస్తే కథకు వాస్తవికత చేకూరేది (కొంత మాత్రమే)

జె వి రమణమూర్తి (హైదరాబాద్)

* * *

"జడ్జిగారి తీర్పు" "వాత్సల్యౌషధం" అనే కథలు నన్ను బాగా ఆకర్షించినవి నిజంగా రెండవ కథ చదువుతున్నంతసేపు దానిలో విలీనమైపోయేను. జానకిలా భర్తకు దూరమై బాధపడుతున్నవారు వాస్తవిక జగత్తులో కూడ ఎంతమంది ఉన్నారో అనిపించింది!

బి. నిర్మలశాస్త్రి (విశాఖపట్టణము)

* * *

"ప్రియబాంధవి" చదువుచున్నంతసేపు నా ముందు (మనసున) సినిమా దృశ్యములుగా ఒక్కొక్కటివచ్చి నా జీవిత కథను బోధించుచున్నట్లనిపించింది

రచయిత—పల్లెటూరి అయ్యవారి జీవితమును తగినట్లుగా తెలుపుతూ, వలపుగొన్న వనజ కథ వర్ణించుతూ, తన కథను సాగించి కడకు వారిని కలిపి వస్తాడు

వేళనే జంట చేయించడం కాలవశాత్తుగా జరిగి నట్టు చాలా చమత్కారంగా చూపెట్టాడు

ఎస్. వి. ఎ రాజు (గుంతకల్లు)

*   *   *

"ఆడపడుచు కట్నం" కథలో రేడియో బల్ల ముందు కుర్చీలో కూర్చుని శిరోజాలను భుజాల

ఉత్తరాలు

మీదుగా ఉరోజాలను కప్పేలా వేసుకుని చెక్కుటద్దాలకు చేతులుచేర్చి పాటవింటోందన్నారు. కాని చిత్రంలో "శిరోజాలు వీపు మీదున్నాయి చేతులు మోకాళ్ళ చుట్టూ వున్నాయి పాట అయిపోగానే ఆమె దృష్టి

రేడియోకి ప్రక్కగా ఫోటో స్టాండ్‌లోని రామం చిత్రంపై పడిందికాని "రేడియో మీదుంది రామంఫోటో" కథలో వర్ణన, చిత్రం ఒకేలా ఉంటే చిత్రం రాణిస్తుందని నా అభిప్రాయం.

బి. జోగారావ్ (రూర్‌కెలా)

(61-వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
వాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితము
1908

★

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

సంపుటము 53
సంచిక 41

21-6-61
బుధవారం

ప్లవ సం॥ నిజజ్యేష్ఠ శుద్ధ అష్టమి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి,
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం
నందా

కథలు :

గుణపాఠం	—	8
తరహామడిసి	—	16
స్వర్ణలత	—	26
ప్రేమాయణం	—	32

వ్యాసాలు :

రిక్షావాలా	—	12
స్త్రీలు-ఆర్థికస్వాతంత్ర్యం	—	21

శీర్షికలు :

ఉత్తరాలు	—	3
ఉమెన్ కార్టూన్	—	6
న్యూఢిల్లీ లేఖ	—	7
మనమూ—మన దేహస్థితీ	—	14
ఎప్పుడూ - ఇంతే	—	29
రాశిఫలాలు	—	30
వనితావాణి	—	47
సినిమా	—	48
గళ్ళనుడికట్టు	—	63
పొట్టికథలు	—	64


సీరియల్ కథలు :

'రేఖా' చిత్రకథ	—	24
80 రోజుల్లో భూప్రదక్షిణం	—	38
హరివంశం	—	54

బాలసాహితి :

అవకాశ దుర్వినియోగం	—	40
ఆమనిహాయలు (కవిత)	—	42

కొందరు రచయితలు తమ పూర్తి చిరునామా సరిగ్గా వ్రాయనందువల్ల మాకు చాలా ఇబ్బందిగా ఉన్నది. రచనలమీద పూర్తి చిరునామా స్పష్టంగా వ్రాయ ప్రార్థన.


మరి నాసంగతేం?
పెద్ద జీతం ఉపాధ్యాయుడు
ఉద్యోగ కాలం పొడిగింపు
కొద్ది జీతం ఉపాధ్యాయుడు
నాకోరిక తీరుస్తారా— ఆత్మహత్య చేసుకునేదా?
పంజాబీ సుబా ఏర్పాటు
తారాసింగ్ నిరాహారదీక్ష బెదరింపు
ముస్లిం లీగ్
కేరళ కాంగ్రెసు.
ముగిసిన ప్రణయం
OOMMEN



ఆకాశవాణి రజతోత్సవాన్ని పురస్కరించుకొని విడుదలచేసిన ప్రత్యేక తపాలా బిళ్లలను గోలో (న్యూఢిల్లీ) పోస్టాఫీసులో తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ వి. నంజప్ప, సమాచార శాఖమంత్రి డా॥ కేస్కర్‌కు అమ్ముతున్న దృశ్యం.

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

భారతదేశం మొత్తంమీదా, విచ్ఛేదకశక్తులు చుట్టుముడుతూవుంటే మన ప్రధాని శ్రీనెహ్రూ, దుర్గాపూర్‌లో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో "ఆఫ్రికాలో పోర్చుగీసు దురాగతాలనుగూర్చి" చర్చిస్తూ, చాలా భాగం గడిపివేశారు ఈ మాటంటే పోర్చుగీసులు అంగోలాలో చేస్తున్న అత్యాచారాలను, మానవ హననాన్ని ప్రోత్సాహపరుస్తున్నానని కాదు అర్థం అత్యాచారం ఎక్కడ జరిగినా అత్యాచారమే ఒక ఆఫ్రికాలోనేకాదు, ఈ అత్యాచారం జరిగింది. టిబెట్టులో చైనావారు చేసింది కూడా ఈ పాటిదే అయితే హంగేరీలో మాదిరిగానే టిబెట్టులో జరిగింది కూడా తక్కువ తెలుసుండచ్చు

అసలు ఈ సమస్యే చాలా ముఖ్యమైంది మొదట నే చెప్పినట్టుగా మనదేశంలో విచ్ఛేదక శక్తులు వేళ్ళు పాతుకుపోతున్నాయి అస్సాం భాషా సమస్యతో గంద్రగోళంగావుంది పంజాబును విడగొట్టాలని మాస్టర్ తారాసింగ్ ప్రయత్నాలు చేస్తున్నారు ఆగస్టు 15 నుంచి నిరశన వ్రతం చేయబోతున్నామని కూడా ఈయన ప్రకటించారు మౌలానా హాఫీజుల్ రహమాన్ నాయకత్వమునముసల్మానులందరు ఏదోవిధంగా ఉమ్మడి లాభసాటి వ్యవహారాలు చూచుకోవాలనుకుంటున్నారు శ్రీ జగజీవన్‌రామ్ సరేసరి ఆయన ఒక షెడ్యూల్డు కులాల జాతినే తయారు చేశారు బ్రిటిష్‌వారికాలంలో ముసల్మాను లనుభవించిన దానికన్న ఎక్కువ అవకాశాలనే ఈ జాతి అనుభవిస్తున్న దీ రోజున

ఇవన్నీ ఇలా వుంచండి మన ప్రధాన మంత్రి భాషాతత్వం, కమ్యూనిజాలపైన దండెత్తుతున్నారు భాషాతత్వాన్ని రెచ్చగొట్టింది, అసలీ దేశంలో బీజా వాపన చేసిందీ కాంగ్రెసుకాదూ! బ్రిటీషువారి హయాంలో ద్వి — త్రిభాషారాష్ట్రాలుగావున్న వాటిని భాషల ప్రాతిపదికపైన విభజించింది ఈ కాంగ్రెసే అన్ని కాంగ్రెసు సంఘాలను భాషల పునాదులపైనే ఏర్పాటు చేశారు స్వతంత్రం వచ్చిం తర్వాత కూడా ఈ పద్ధతే కొనసాగింది అసలు వీటిల్లో కూడా ఇంకో జటిల సమస్యవుంది అదే హిందీ భాషా సమస్య మానవుడు ఏదో భుక్తి కోసం విద్యను అభ్యసిస్తాడు ఈ ఉద్యోగాలవేటలో చిన్న తరగతి ఉద్యోగాలకు సంబంధించినంతవరకు ప్రభుత్వోద్యోగాలల్లో నిలకడ వుంది ఈ ఉద్యోగాలకు వ్యాపార రంగంలో లభించేదానికన్న ప్రభుత్వంలోనే ఎక్కువ లాభిస్తుంది ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో హిందీప్రవేశపెట్టటం మూలంగా హిందీ తెలిసిన వ్యక్తులకు న్యూఢిల్లీలోనే సుమారు 10 వేల అదనపు ఉద్యోగాలు లభించాయి వీరు చేసే పనల్లా ఇతర భాషల్లో వచ్చిన పత్రాలను హిందీలోకి తర్జుమా చేయుటం బడ్డటుందనుకోండి. దీన్ని ఒకళ్ళో, ఇద్దరో చదువుతారు అయితే దీన్ని తర్జుమా చేసేందుకు ఒక పెద్ద అనువాదక 'దళాన్నే' నియమించింది, ప్రభుత్వం ఏది ఏమైనా, ప్రభుత్వోద్యోగులకు సంబంధించినంతవరకు, దేశం మొత్తంమీద, హిందీ భాషా జ్ఞానులు మిగిలిన వారికన్న లాభం పొందారు అందుకే, హిందీ రాని ప్రాంతంవాళ్ళు (బెంగాలీలతో సహా) ఈ విధానం పట్ల (హిందీ అమలు పట్ల) దండయాత్ర ప్రారంభించారంటే, కాంగ్రెసుఅధిష్ఠానం ఆశ్చర్య పడాల్సిన అవసరమేంలేదు

బెంగాలులో ఒక ఉక్కు పరిశ్రమను స్థాపించారనుకోండి ఎవరో ఒక సేన్ అధిపతిగా వున్నాడు అతని స్థానాన్ని ఒక నియోగీ (బెంగాలీ)

(57-వ పేజీ చూడండి)

గుణ పాఠం

కె. సుబ్రహ్మణ్యం

"ఇప్పుడు మనస్నేహం ఇచ్చిపుచ్చుకోవటాలకే పట్టింపులోదిగింది. కనుక ఈడబ్బు నిర్మొహమాటంగా నీదే." అన్నాడు రామయ్యరుక్మయ్య చేతిలోబలవంతంగా నోట్లు ఉంచుతూ. రుక్మయ్య దిగాలుపడి...





"అతడి వంద రూపాయలు అతడికే పారేసా. ముష్టి రూపాయ లెవరిక్కావాలి" అంటూ రుసరుసలాడాడు రుక్మయ్య

"అదికాదు బావా! ఎంత చిన్న మొత్తమైనా అవసరానికొస్తుంది వాళ్ళ డబ్బు వాళ్ళు కళ్ళ కద్దుకుంటారు"—నచ్చ చెబుతోన్న ధోరణిలో అన్నాడు బావతో సుందరం

"నీకు తెలీదు లేవోయ్! మా స్నేహం ఇప్పటిదికాదు నేను బిల్డింగు కంట్రాక్టుల్లో విరివిగా సంపాయించే రోజుల్లో వీళ్ళందరికీ అప్పలిచ్చినవాణ్నే ఏదో ఇతర్ని అడగట మెందుకన్న అభిమానంతో, పాతమిత్రుడుకదా అని రామయ్య వద్ద వంద బదులు తీసుకున్నా నాకు అవసరం కొద్దీ కదూ తీసుకుంట?"

"నిజమే బావా! కాని—ఆర్నెల్లు అయిందని—"

"నీతో రామయ్య అన్నాడా? అయినా, తెలీక అడుగుతాను, మా కిద్దరికీ సంబంధించిన విషయాల్లో నిన్నెవరు జోక్యం కలిగించుకోమన్నారయ్యా?"

"రామయ్యగారే కబురు పంపారనుకో బావా!"

"ఏమిటీ! రామయ్య కళ్ళు నెత్తిమీదికొచ్చి నట్టున్నయ్యే"

"రామయ్యగారు నాతో అనలేదనుకో బావా! ఆయన కొడుకు చంద్రం—"

"అనుకో — గినుకో" అని బావమరిదిని అనుకరిస్తూ రుక్మయ్య అన్నాడు "చూడు సుందరం! ఆ కుర్రకుంకకి ఎంత కావరం నీతో చెప్పి పంపుతాడా!"

రుక్మయ్య కళ్ళు కొట్టొచ్చినట్టు చూసాయ్ 'ఇదేమి కర్మంరా బాబూ! ఏదో బావయింటికొచ్చి ఈ మాట ఎందుకు చెప్పానా!" అని తనలో వాపోయినాడు సుందరం

సుందరం బావతో భోజనానికి కూచున్నాడు. అయినా బావ మాట్లాడలేదు రుక్మయ్య భార్య రంగమ్మ వడ్డిస్తూ ఇదంతా గమనిస్తూనేఉంది. రుక్మయ్య అసలే ముక్కోపి తనేమైనా మాట్లాడితే తమ్ముడి సమక్షంలో తనకు వడ్డింపులు తప్పవు అని భయపడి నోరు మూసుకుంది

ఎండాకాలం. ఇద్దరికీ సావిట్లో చెరో మంచం, పక్కా అమర్చింది రుక్మయ్య పని ఉన్నట్టు తలూపి బైటికి వెళ్ళబోతుంటే, సుందరానికి వినిపించని స్థాయిలో "ఏమండీ! మా సుందరంతో ఏమైనా పేచీ వచ్చిందా?" అని అడిగింది రంగమ్మ

"ఆ—అంతా పేచీయే ఈ రోజుల్లో కుర్రాళ్ళకి కొమ్ములు బారెడు పుట్టుకొస్తున్నాయ్ పెద్దల గౌరవం మంట గలిపే రోజులివి!" అంటూ చుట్ట వెలిగించుకుంటూ వెళ్ళాడు రుక్మయ్య

ఇంతలో రంగమ్మ సావిట్లోకి వచ్చి—"ఒరేయ్ సుందరం! బావతో ఏమైనా అన్నావా?" అంది ఆదుర్దాగా

"బావతో అసందర్భంగా ఏమీ అనలేదు అక్కయ్యా! ఆయన కంతలేసి కోపమైతే ఎలాగా? నేనూ కోపిష్టినేకాని నిన్ను చూసి—" చటుక్కున ఆపి, అనరాని మాట అన్నానే అని మదనపడ్డాడు సుందరం

"అది సరేగాని, జరిగిం దేమిటిరా?"

గుణపాఠం

"బావకీ రామయ్యగారికీ పాతస్నేహమట. నా కింతకుముందు ఆ సంగతి తెలీదనుకో. వాళ్ళ గొడవలు అంతకన్నా తెలీవు. రామయ్యగారి కొడుకు నేనూ ఒక్క కాలేజీలోనే చదివాం. ఏదో స్నేహితుడి మాట కాదనలేక బావతో ఒక్క ముక్క చెప్పానంతే. దాంతో తారా మండలానికి ఎగిరిపడ్డాడు. ఇది న్యాయమేనంటావా?"

"అవును. జ్ఞాపక మొచ్చిందిరా. రామయ్యగారికి నగరానికి బదిలీ అయిందికదూ. రెండో కూతురు వసంతకేమైనా సమంధాలొస్తున్నయ్యా?" అని ఆసక్తితో అడిగింది రంగమ్మ అసలు విషయం మరిచిపోయి.

"ఆఁ—ఏం సంబంధాలొస్తున్నయ్యో నాకేమి తెలుస్తుంది? ఎవరి కుటుంబం గొడవలు వాళ్ళవి. నాకు వాళ్ళ అబ్బాయితో స్నేహం గాని,"

"అన్నట్టు—అసలు జరిగిందేమిటిరా సుందరం!"

"రామయ్యగారికి బావ ఏదో డబ్బు ఇవ్వాలిటతో"

"ఎంతేమిటి?"

"వంద రూపాయలు."

"ఓస్! మీ బావ అలాంటి వంద లెన్నో బదులిచ్చి పోయపడ్డారు, అయిన వాళ్ళకీ, కానివాళ్ళకీ. ఇప్పు డేముందిలే — ఇల్లు తప్ప. ఉన్న రెండెకరాల పొలం తాకట్టులోనే ఉంది. సంవత్సరం నుంచి కంట్రాక్టులు లేవు. జాగర్త పడితే ఈ పొలమైనా దక్కేది. వడ్డీ ఎంతకాలం కడతాం. పొలం అమ్మేద్దామనుకుంటున్నారు మీ బావ" అంది కన్నీళ్ళు చెంగుతో ఒత్తుకుంటూ రంగమ్మ.

"బావ సంపాదన నే నెరుగనా అక్కయ్యా! కాని — రామయ్యగారు స్నేహం పాటించి అడగలేకపోతున్నారు. చంద్రం వాళ్ళనాన్నకి నచ్చజెప్పి నే నిటు బైలుదేరుతుంటే బావని అడిగి కనుక్కోమన్నాడు. ఇదీ తప్పేనా?"

"ఆ రామయ్యగారికి మీ బావ ఎన్నిమాట్లు అప్పివ్వలేదూ. ఆయనే స్వయంగా అడక్క కుర్రాడి చేత కబురు పెట్టటం మీ బావ గౌరవానికి లోటు కాదా?"

"అసలు అప్పుగా యిచ్చిన డబ్బు రామయ్యగారిదికాదు. బావ నగరానికేవో కంట్రాక్టుల పనికోసంవెళ్ళి ఆయన్ని రెండొందలు బదులడిగాడట. ఆయన దగ్గిర అప్పుడు ఎవ్వరని ఏగాని లేక, చంద్రానికి వ్యాసరచన పోటీలో వచ్చిన వంద రూపాయల్ని సర్దివారుట"

"ఓ—అలాగా!" అంటూ విస్తుపోయింది రంగమ్మ "మరి ఈమాట బావతో ఎందుకు చెప్పావుకావు?"

"ఆయన చిటపటలాడుతూ నన్ను చెప్పనియ్యందే" అంటూ వినుక్కున్నాడు సుందరం

మరునాడు ఊరిలో పనులు చూసుకొని నగరానికి రైలెక్కాడు సుందరం సుందరం వెళ్ళంగానే రంగమ్మ సుందరం చెప్పింది భర్త చెవిన వేసింది. అయినా రుక్మయ్యకి కోపం తగ్గలేదు.

"అయితేనేం? రామయ్యదే డబ్బు అనుకుని బదులు పుచ్చుకున్నానుగాని ఆ కుర్రాడిది అని

తెలిస్తే అప్పుడే గిరాటేసిఉండును ఇంతకీ ఎవరి డబ్బు అన్నది ప్రధానంకాదు నేను తీసుకుంది రామయ్య దగ్గిర కాబట్టి ఇతరులెవ్వరికీ దీంట్లో ప్రమేయంలేదు. ఈ కుర్రాళ్ళముందు లోకువై పోయ్యానా?"

ఆలోచిస్తుంటే రంగమ్మ కెటూ పాలుపోవటం లేదు తమ్ముడు సుందరం, పాపం! స్నేహం పాటించి చంద్రం తరపున డబ్బు విషయం ఎత్తాడు కాని తప్పు లేదే ఇందులో! తన డబ్బు కనుక చంద్రానికి ఆతాపత్రయముండటం అనుచితంకాదు స్నేహితుణ్ని తనే అడగలేక, మర్యాదగా కొడుకు ద్వారా అడిగించారు రామయ్యగారు! మరి తప్పు తన భర్తదేనా?కాదు—కాదు—ఆయన రామయ్యగారినే స్వయంగా అడిగి బదులు తీసుకున్నారు అంతమాత్రాన ఆయన్ని అర్భకుడైన చంద్రం—అదీ సుందరం ద్వారా డబ్బుకి కబురు పెట్టటం ఆయన గౌరవమర్యాదలకు భంగం కలిగించటమే కుర్రాళ్ళ దృష్టిలో ఆయన లోకువ కారూ? వేలకొద్దీ రూపాయలను కళ్ళ జూసిన ఆయనకి ఈ వంద రూపాయల అరువు ఎన్ని తలవంపులు తెచ్చింది!

వారంరోజులు తిరగకముందే డబ్బు పుచ్చుకొని నగరానికి ప్రయాణమైనాడు, రుక్మయ్య వెళ్ళేముందర—"నా మాటవిని రామయ్యగారితో తగాదా పెట్టుకోకండీ!" అంటూ ప్రాధేయ పడింది రంగమ్మ

"మాద్దాం" అన్నాడు వ్యంగ్య ధోరణిలో నవ్వుతూ రుక్మయ్య.

నగరంలో తెల్లవారు జామున రైలుదిగి హడావుడిగా సుందరం ఇంటికెళ్ళాడు రుక్మయ్య బావ ఆకస్మిక ఆగమనంతో అప్పుడే నిద్రలేచి బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటున్న సుందరం ఆశ్చర్యపడ్డాడు పరామర్శలైనాక స్నానానికి నీళ్ళుతోడి—"రండి అన్నయ్యగారూ! స్నానం చేద్దురుగాని" అన్నది సుందరం భార్య

"నా కిప్పుడు స్నానం అక్కర్లేదమ్మా! జరుగురు పనులున్నాయి" అంటూ "రుక్మయ్య సుందరంవైపు తిరిగి—" ఏమోయ్! రామయ్య ఇంటికెళ్దాంపద" అన్నాడు

"అదేమిబావా! ఇంతపొద్దున్నే! కాఫీ టిఫిన్లు కానిచ్చి వెళ్ళవచ్చునుగా."

"అలా వీల్లేదు తక్షణం మనం వెళ్ళాల్సిందే" అన్నాడు ఆత్రుతగా రుక్మయ్య

"నేనెందుకులే రావటం! మీ గొడవల్లో ఇరుక్కోవటం తప్పు" అన్నాడు సంకోచిస్తూ సుందరం.

"కబుర్లకేం, చప్పున బైలుదేరవయ్యా"

ఇక తప్పదురా, అనుకుంటూ రుక్మయ్యవెంట రామయ్య ఇంటికెళ్ళాడు సుందరం రామయ్య నగరంలోని ఒక హైస్కూలుకి హెడ్‌మేస్టరుగా మూడొందలు తెచ్చుకుంటున్నాడు ఆస్తిపాస్తులు లేకపోయినా, పెద్ద కొడుకు చంద్రం సంపాయించి తెచ్చే వంద రూపాయల ఆసరాతో, గుట్టుగా వెట్టుకొస్తున్న సంసారం రామయ్యది పెద్ద కూతురి పెళ్ళి చేశాడు ఇంకో అమ్మాయి వివాహ సమస్య ఉండనేఉంది చిన్నబ్బాయి కాలేజీలో చదువుకుంటున్నాడు.

ఇంటి వసారాలో కూచొని పేపరు తిరగేస్తు


(59-వ పేజీ చూడండి)

వార్తాపత్రికల నెదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితి

ప్రస్తుతము దేశములో న్యూస్‌ప్రింట్ కొరత విపరీతముగా వున్నందున అనేక పత్రికలు మూతపడే ప్రమాదపరిస్థితి ఏర్పడిన విషయాన్ని ప్రజానీకమునకు ఎరుకపరచవలసిన విధి మాపైన వున్నది.

రూపాయికాతాలో వార్తాపత్రికలకు లైసెన్సుల మీద న్యూస్‌ప్రింట్ (పత్రికల కాగితము)ను సక్రమముగా అందజేయుటకు గాను కేంద్ర వాణిజ్య మంత్రిత్వము అవసరమైనచర్యలేమీ తీసుకొనలేదు. సీపామిల్లు సరకు సరఫరా చేసే స్థితిలో లేనప్పుడు కూడా నేపా న్యూస్‌ప్రింట్ తెప్పించుకొనుటకు పత్రికలకు అనుమతి పత్రాలు జారీచేశారు. వర్తమాన లైసెన్సింగ్ కాలానికి లైసెన్సు జారీచేయుటలో కూడా మంత్రివర్గము తరపున చాలా అలస్యము జరిగింది. ఇటువంటి అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనుటకు గాను దేశములో న్యూస్‌ప్రింట్ నిల్వ లేనందున వార్తాపత్రికలు ఎదుర్కొంటున్న పరిస్థితి చాల తీవ్రంగా వుంది.

[ఈస్టరన్ న్యూస్ పేపర్ సొసైటీచే జారీచేయబడి జాతీయ శ్రేయస్సు దృష్ట్యా ఈ పత్రికచే ప్రకటితమైనది]



ఫొటో శ్రీ వెంకటేశ్వర్లు

వొప్పిసెట్టి వెంకటేశ్వర్లుతో ఇంటర్వ్యూ

సి. వి. రాజగోపాలరావు

"సైకిల్‌రిక్షా త్రొక్కడంవల్ల రోజుకు నాలుగైదు రూపాయలు వస్తాయి. కాని ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా యీ వృత్తిని విడిచిపెట్టివేస్తాను దీనికి కారణం యీ వృత్తి చేసేవారిపై ఎవరికీ గౌరవం, మర్యాద లేకపోవడమే పైగా ఎంతో నీచంగా కూడా చూస్తారు" అన్నాడు వొప్పిసెట్టి వెంకటేశ్వర్లు తన సైకిల్‌రిక్షా జీవితాన్ని గురించిన ప్రశ్నలకు సమాధానం యిస్తూ. వెంకటేశ్వర్లు వయస్సు 30 సంవత్సరాలు ఐదేళ్ళుగా విజయవాడలో సైకిల్‌రిక్షా త్రొక్కుతూ జీవనం గడుపుకుంటున్నాడు

"అయితే యీ పనిలో ఎందుకు చేరా" వని అడిగితే—"నా పెంపుడుతండ్రితో మాట పట్టింపు వచ్చి పదేళ్ళక్రితం రాజమండ్రినుంచి విజయవాడ వచ్చేశాను. అప్పుడు ఏలూరు రోడ్డులోని ఒక కాఫీ హొటలులో చేరాను ఐదేళ్ల తర్వాత ఆ హొటల్ యజమాని మారాడు అందువల్ల అక్కడ పని మానివేశాను మరోచోట దొరకలేదు. అప్పటినుంచీ సైకిల్‌రిక్షా తొక్కుతున్నాను మరోపని ఏదయినా దొరికితే యీ పని తక్షణమే మానివేస్తాను" అన్నాడు

'రాజమండ్రిలో సొంత యిల్లు ఉంది కాని అక్కడకు వెళ్లను' అంటాడు విజయవాడకు రాకముందు రాజమండ్రిలో ఒక అల్యూమినియం కంపెనీలో పనిచేసేవాడట తండ్రితో పడకపోయినా రాజమండ్రిలో ఉద్యోగం మానివేయడానికి కారణం—ఆ సమయంలో, అల్యూమినియం రేకు రావడంవల్ల ఎంతోమంది పనివారు బయటికి పోవలసి వచ్చింది పైగా కూలి రేటు తగ్గించారు

అయితే రాజమండ్రి వెళ్లినా రిక్షాయే తొక్కుతావా అంటే—"అక్కడకు వెళ్ళనే వెళ్లను. ఒకవేళ వెళ్లినా సైకిల్‌రిక్షా పుచ్చుకోను ఏమంటే పుట్టి పెరిగినచోట యీపని చేయడం యిష్టం లేదు" అన్నాడు పొట్టపోసుకొనేందుకు రిక్షా త్రొక్కుతున్నాడే గాని ఆ వృత్తిపై గౌరవం ఎంత మాత్రం లేదు "నీ కాయకష్టంపై బ్రతుకుతున్నావు అది అగౌరవం కాదుకదా" అంటే "ఎటువంటివాడయినా 'ఒరేయ్ రిక్షా' అని పిలుస్తాడు ఎలాంటివారి నయినా రిక్షా ఎక్కించుకోవలసిందే" అని వాపోయాడు "రోజుకు నాలుగు రూపాయలయినా వస్తుందికదా—ఏమయినా మిగులుస్తున్నావా" అంటే వచ్చిన డబ్బు ఖర్చుకే సరిపోతుంటే ఇక మిగల్చడం ఎక్కడ అంటాడు మరి రిక్షా జీవితంనుంచి విముక్తి ఎట్లా అంటే "అది అంతే" నంటాడు. ఎప్పటికయినా ఏదో ఒక అవకాశం రాకపోదని ఆశ.

"ఉదయం 6 గంటల నుంచి సాయంకాలం 4 వరకు ఒకరు, సాయంకాలం 4 నుంచి ఉదయం 6 గంటల వరకు మరొకరు రిక్షాను తీసుకొంటారు. రోజుకు బాడుగ 2—20 న పై నాకు సొంత రిక్షా లేదు కాని ఉన్నవా ళ్లున్నారు నే నిక్కడ కాఫీహొటల్‌లో పనిచేస్తున్నప్పుడు రిక్షా త్రొక్కే ఒకరిద్దరు యజమాను లయ్యారు రిక్షాలను బాడుగకు యిస్తున్నారు" అని మరికొన్ని ప్రశ్నలకు జవాబు చెప్పాడు

రిక్షా త్రొక్కేవారిలో తరగతులను గురించి చెబుతూ యిలా అన్నాడు "బెజవాడలో 1300 రిక్షా లున్నాయి అసలు వీటికి 2600 మంది త్రొక్కేవారు కావాలి కాని యిప్పుడీ పట్టణంలో మరో ఐదారు వందల మందైనా రిక్షా త్రొక్కేవారున్నారు వీరికి ఒక రిక్షా అని లేదు కొంత మంది రిక్షా తీసికొన్నవారు అలసటవల్లనో, అనారోగ్యంవల్లనో, నిద్ర పోదామనో త్రొక్కలేక యితరులకు యిస్తారు అయితే త్రొక్కే గంటలను ఒట్టి యజమానికి చెల్లించే బాడుగలో వంతును చెల్లిస్తాడు మిగిలిన డబ్బును తాను తీసికొంటాడు ఇలాంటి వారికి ముఖ్యంగా రాత్రి వేళలే పని ఉంటుంది"

"కొంతమంది రిక్షాలలోనే పండుకొంటారు-

కాని నాకు అది సరిపడదు రిక్షాను ప్రక్కగా పెట్టి క్రింద పడుకొంటాను"

రిక్షాలో ఎలాంటివారు ఎక్కితే నీకు యిష్టం అని ప్రశ్నిస్తే—"ఇష్టం, అయిష్టం అనేది లేదు డబ్బులు ఎవ రెక్కువ యిస్తారని తోస్తే వారిని రిక్షా ఎక్కించుకొనడం యిష్టం" అన్నాడు రిక్షా కావాలంటే ఎలాంటివారికైనా కట్టవలసిందేననీ, ఇక యిష్టా యిష్టాలకు చోటు లేదనీ అంటాడు

అమాయకులైన ప్రయాణికులను మోసగించే రిక్షావాళ్ళు లేకపోలేదని వెంకటేశ్వర్లు ఒప్పుకుంటున్నాడు అయితే ప్రయాణికులలో కూడా పేచీ పెట్టేవారున్నా రన్నాడు.

రిక్షావారి యూనియన్‌ను గురించిన ప్రశ్నకు సమాధానం యిస్తూ, యూనియన్‌లో తాను చేర లేదనీ, దానికి కారణం యూనియన్‌వల్ల కలిగే మేలు ఏమీ లేకపోవడమేననీ అన్నాడు తక్కినవా రెందుకు చేరారని అడిగితే యించుమించు సగం మంది చేరనే లేదుకదా అన్నాడు ఐదేళ్ళక్రితం రిక్షావారికి, యజమానులకు బాడుగ విషయమై పేచీ వచ్చిందనీ, అప్పుడయినా యూనియన్ కాక మధ్యవర్తుల జోక్యంవల్లనే అద్దె రు 2—50 న పైసల నుంచి రు 2—20 నయా పైసలకు తగ్గించారనీ, ఆ తర్వాత యిప్పటివరకు పేచీ ఏమీ లేదనీ చెప్పాడు

రి[illegible] పని అ[illegible]గానే యింటికి వెళిపోతా



శ్రీ వెంకటేశ్వర్లు.

నని, పనిలేకపోతే రిక్షాలో కూర్చో బుద్ధి పుట్ట దనీ మరో ప్రశ్నకు సమాధానం యిచ్చాడు.

తన ఖర్చును గురించిన ప్రశ్నకు యిలా జవాబు చెప్పాడు: "రిక్షా తొక్కుతున్నప్పుడు నాకు రోజుకు రు. 1—50 న. పై. లు ఖర్చు అవుతుంది. టీ త్రాగేందుకు, చుట్టలకు మాత్రమే నేను ఖర్చుచేస్తాను. కొంత యింటిఖర్చు అవుతుంది. మిగిలినది పనిలేని రో[illegible] సరి


పోతుంది" వెంకటేశ్వర్లు నెలకు రు 2—50 న. పై యింటి అద్దెను చెల్లిస్తున్నాడు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు

జట్కాలవల్ల తమకు మంచి పోటీ ఉన్నదని మరొకప్రశ్నకు బదులు చెప్పాడు "నలుగురు వరకు ఉంటే రెండు రిక్షాలలో వెళ్ళవలసి ఉంటుంది కాని రెండు రిక్షాలకు యిచ్చే బాడుగకు మూడణాలు, పావలయో తక్కువకు జట్కావాలా కడతా నంటాడు దీనివల్ల మాకు చాలా నష్టం కలుగుతోంది"

ఎంతదూరం రిక్షా తొక్కగలవంటే "ఇదివరలో సామాన్యంగా గుంటూరు (20 మైళ్ళు) వెళ్ళేవాడిని రిక్షా తొక్కుతూంటే అసలు అలసట ఉండదు ఒకమారు కంకిపాడు 75 నిమిషాలలో యిద్దరిని తీసుకు వెళ్ళాను" అన్నాడు విజయవాడ నుంచి కంకిపాడుకు పదిమైళ్ళ దూరం ఉంటుంది

సైకిల్‌రిక్షాల దొంగతనం కూడా జరుగుతుందట స్టేషన్‌వద్ద రిక్షాలు పెట్టి పైకి వెళ్ళినప్పుడు సామాన్యంగా యీ దొంగతనాలు జరుగుతాయి విజయవాడ నుంచి ఒక రిక్షాను తీసుకోపోయి ఉయ్యూరులో తొక్కుతూండగా పట్టుకున్నారట ఒకమారు వెంకటేశ్వర్లు రిక్షా కూడా పోయింది కాని విజయవాడలోనే దొరికింది—

[illegible]



మనమూ మనదేహస్థితీ

డా॥ గాలి బాలసుందరరావు

ఉచ్చారణ లోపములు: సవరణ

ఉచ్చారణ లోపములు సవరించడానికి పూనుకొనే ముందు (1) ఉచ్చారణ లోపములున్నవి (2) అవి ఎంతవరకు సవరించడానికి వీలుంటుంది (3) అందుకు అవలంబించదగిన విధాలేమిటి అని నిర్ణయించుకోవాలి

ఉచ్చారణ లోపములు తెలుసుకోడానికి, పిల్లలయినా, పెద్దలయినా మాటలాడే విధానాన్ని పరిశీలించాలి వీలుంటే రికార్డు చేయాలి మొదటిమాటు తను మాట్లాడడం గమనించబడుతున్నది అని రోగికి తెలియకుండా యీ పరిశీలన చేయాలి తరవాత, అతనికి తెలియజెప్పి అతను ప్రయత్నం చేసి మాట్లాడేటట్లు చేసి అదీ పరిశీలించాలి రెండవమాటు కొన్ని లోపాలు లేకపోవచ్చు లేక మరీ అధికం కావచ్చు అల్లా అధికమయినప్పుడు సభాభీతి వున్నదని గ్రహించాలి ఆత్మవిశ్వాసం కలిగేవరకు వారిని నలుగురిలో మాట్లాడనివ్వకూడదు ఉచ్చారణలోపంవున్నవారు ఏ ఏ శబ్దములలో తప్పు చేస్తున్నారో గమనించి, ఏ మాటలలో ఆ శబ్దంలోపిస్తున్నదో లేక మార్చబడుతున్నదో లేక వికృతి పొందుతున్నదో గమనించి, ఆ శబ్దమును ప్రత్యేకంగానూ, మరొక మాటలోనూ అనిపించి అల్లా అనగలరేమో పరిశీలించాలి. ఈ పరీక్షలు చేయడానికి ప్రత్యేక నైపుణ్యం కలవారు ప్రత్యేక సాధనములతో చేయవచ్చును. లేక, ఇంట్లో శబ్దజ్ఞానం కలిగి, కొంచెం విద్యావంతులయిన పెద్దలు ఏ సాధనములూ లేకుండానే చేయవచ్చును కాని నిపుణులు అవలంబించే పద్ధతులు ఎక్కువ ఫలితాన్ని తక్కువ కాలంలో కలిగిస్తవి

ఉచ్చారణలోపములు సవరించబూనుకునేవారు, రోగుల విశ్వాసాన్నీ అనురాగాన్నీ ముందుగా ఆకర్షించుకోవాలి భీతి, సిగ్గు చాలా వాగ్రోగములకు, ముఖ్యంగా ఉచ్చారణ లోపములకు కారణం విశ్వాసమూ, అనురాగమూ సంపాదించిన తరవాత రోగి దృష్టిని సాధనవైపుకు మళ్ళించాలి "ఇదిగో నేను ఒక శబ్దమును కొన్నిమార్లు అంటున్నాను నేను ఎల్లా అంటున్నానో చూడు నా నాలుక ఏ స్థానంలో ఎలా వున్నదో, నా పెదవులు ఏ స్థానంలో వున్నవో నా ముఖ కవళికలు ఎల్లా మారుతున్నవో శ్రద్ధగా గమనించు నేను కొన్నిమార్లు చేస్తాను. అప్పుడు నికి ప్రయత్నించాలి"

ఫుడు యివ్వాలి ఇల్లా మతి యిస్తానని చెప్ప పిలోనూ పనికిరాదు. కుదించుకుపోయి ఉన్న హుమతులు యివ్వడం రోగి ఏకాంతంగా వున్నప్పుడు ప్రమాదంలేదు. కాని నలుగురిలో అపజయానుమానంభయున్నులయిన రోగులకు మరీ ప్రమాదకరం. ఈ విధానాన్ని 'మిలిసెన్' అనే శాస్త్రజ్ఞుడు ఏర్పరచాడు. ఇది చాలా మంచి ఫలితములను యిచ్చింది ఈ విధానంలో 'స్' 'ర్' 'శ్' 'ష్' శబ్దములు ఎక్కువగా సాధనకు ఉపయోగిస్తారు

శబ్దోత్పత్తి విధానం దృశ్యంగా చూపించినందున, సాధనకారు లిచ్చిన ప్రోత్సాహంవల్ల, బహుమాన వాంఛవల్ల చాలామంది, మొదటిమారో లేక కొద్ది సార్లలోనో విజయం పొందుతారు. కాని విజయం పొందనివారిమీద కోపం ప్రదర్శించే వ్యక్తులు వాగ్రోగ నిపుణులు కాలేరు, కాగూడదు. విపరీతమైన ఓర్పు, మానవత్వం వున్నవారే యీ పనికి పూనుకోవాలి

ఒక మాటలో ఒక శబ్దం అనలేని రోగికి మరొక మాటలో ఆ శబ్దం అతను అనగలగడం రికార్డు చేసి వినిపిస్తే ఎంతో ప్రోత్సాహం ఎంతో ధైర్యం ఆత్మ విశ్వాసం కలిగి తనకు "ఉచ్చారణ లోపములు జన్మతః వచ్చినవికావు అనివార్యములూకావు" అనే విశ్వాసం ఏర్పడుతుంది. ఒకమాటు శబ్దోచ్చారణలో కిటుకు తెలిశాక తరవాత చాలా తేలిక.

ఒకమాటు ఈ సాధనాలవల్ల రోగి ఎంతవరకు బాగుపడడానికి వీలుంటుందో తేలిన తరవాత, ఆ యీ రోగులకు పనికివచ్చేటట్లుగా ప్రత్యేక విధానాలు కనిపెట్టవచ్చును

వాగ్రోగ నిపుణులు, ఉచ్చారణ లోప నివారణలో యీ క్రింది హంశములను బాగా గమనించాలి.

1. ఉచ్చారణ లోపములకు శారీరక కారణము లుంటే అవి నివారించడమో, సవరించడమో చేయాలి

2 శబ్ద గ్రాహక యంత్రముల సాహాయ్యంతో రోగికి తప్పు శబ్దమేదో, సరియైన శబ్దమేదో వినిపించాలి.

3. చిత్ర సహాయ్యంతోనూ, నాలుకను ఆ యా స్థితులలోవుంచి చూపించినందున, సరిగ్గా ఒక శబ్దమును ఉచ్చరిండంఎల్లాగో చూపించాలి

4. ఒకమాటు రోగి ఒక శబ్దమును ఉచ్చరించడం నేర్చుకున్నాక, ఆ శబ్దం వచ్చే మాటలను అతనిచేత ఉచ్చరింపజేయాలి.

5 మాటలలో ఆ శబ్దంవచ్చేక ఆ శబ్దంవచ్చే మాటలతో ఏర్పడిన చిన్న చిన్న వాక్యములు రోగిచేత చెప్పించాలి. ఈ చెప్పించడం అతను అప్రయత్నంగా అతి సహజంగా చెప్పేటట్లు చూడాలి.

6. తప్పులు ఎక్కువ చూపించకుండా రోగి సరిగా అన్నమాటలే ముందుగా అతనికి వినిపించి ప్రోత్సహించాలి.

ఈ పద్ధతులు చెముడులేని రోగులలో చాలా మటుకు సహకరిస్తవి దృష్టి, శ్రవణము లేనివారికి మాటలు నేర్పడం సామాన్య విషయంకాదు అందుకుచాలా ప్రత్యేక సాధనములు, కృషి, నైపుణ్యమూ కావాలి

నైసర్గిక లోపములలో పంటివరసలో కలయిక లేకపోవడం దవడలలో కలయిక లేకపోవడం నాలుక చివర క్షీణం పెద్దదై నాలుక లేకపోవడం, అంగిలిలో తొర్రలు పెదవులలో తొర్రలు శస్త్ర చికిత్సవల్ల చాలా సవరించవచ్చును. ఈ లోపములు, ఉన్న ఉచ్చారణ లోపములను అధికం చేయవచ్చును ఇందులో కొన్ని లోపములు మాత్రమే ఉచ్చారణ లోపములను స్వయంగా కల్పించవచ్చును. మిగతా లోపములు మొదట్లో ఉచ్చారణలో కష్టం కలిగించినా, క్రమంగా సాధన చేసినకొద్దీ, ఆ యా పరిస్థితులకు తగినట్లుగానే నాలుక పెదవులు వుంచడం అలవాటైపోతుంది అయినా సవరించడానికి వీలయినప్పుడల్లా యీ వాఙ్నిర్మాణ లోపములను సవరించడం చాలా మంచిది

వాక్కు నిర్మితిలో ఉన్నలోపంకంటె, పరిసరములలో వుండే లోపాలు సవరించడం చాలా కష్టం. ఒకప్పుడు మనదేశంలో కొన్ని జాతులవారూ, వారిలో ఒక సాంఘిక శ్రేణికి చెందినవారూ వారి యిళ్ళు వారి పరిసరములు విడిచి పాఠశాలకు పోవడంగాని, పండితులమధ్య సంచరించడంగాని జరిగేవికాదు. ఇప్పుడు అల్లాకాదు. ఒక సంస్కారం లేని కుటుంబంలో వ్యక్తి అవకాశాలువుంటే వేషభాషలలో పూర్తిగా మారిపోవచ్చును. ఇల్లా జరగడం సర్వత్ర వారికీ వారి వారికీ సుఖకరమైంది కాదు. సాధారణంగా తల్లిదండ్రులూ పెద్దలూ, తమ పిల్లలు విద్యావివేకాలలో అభివృద్ధి పొందడం చూచి ఆనందిస్తారు. కాని ప్రస్తుతం తండ్రికున్న సంస్కారం తల్లి ఉండదు. తల్లి తప్పులతోనో దీర్ఘాలు తీస్తూనో మాట్లాడుతుంటే తండ్రి వెక్కిరించడం వేళాకోళం చేయడం జరుగుతుంది తండ్రిని అనుకరించే పిల్లలు, ఆ వేళాకోళం తమరూ చేయడం ఆరంభించి, అదే ఉచ్చారణ పద్ధతి వారిలో మిగిలిపోతుంది. తల్లినే అనుకరిస్తే అసలే ప్రమాదం. ఒక్కొక్కప్పుడు-పాఠశాలకుపోయి స్వచ్ఛమయిన ఉచ్చారణ నేర్చుకున్న పిల్లలు విద్యాశూన్యులయిన తల్లి దండ్రుల ఉచ్చారణను సవరించడం సాగిస్తారు వారు నేర్చుకోకపోతే చదువురాని మొద్దులని భావంతో చూస్తారు కూడా. ఆ పరిస్థితులలో తల్లిదండ్రులకు, ఇంట్లో యితర పెద్దలకూ రోషంవచ్చి "నీకు చదువువద్దు గిదువువద్దు మా చేతికింద పడివుండు అనాలనిపిస్తుంది. మరికొన్ని సమయాల్లో పిల్లలు ఉచ్చారణ సవరించవలసిన సాధనకారులకు ఇంట్లోవారిని పిల్లలు అనుకరించడం చాలా

ఇబ్బంది కలిగిస్తుంది. అటువంటి పరిస్థితుల్లో పిల్లలను కొన్నాళ్ళ హాస్టలులో, స్వచ్ఛంగా మాట్లాడే వారిమధ్య ఉంచడం అవసరం.

మరికొన్ని పరిస్థితుల్లో స్కూలుకు వెళ్ళి బాగా మాట్లాడ్డం నేర్చుకున్న పిల్లలు యింటికి వచ్చినప్పుడు ఆ అవకాశంలేని చదువురాని పిల్లలు పండితుడొచ్చాడో అనీ, నాటకంలోలా మాట్లాడుతున్నాడనీ ఏడిపించడము కూడా జరుగుతుంది. ఇటువంటి బాధలు ఉచ్చారణ లోపములు సవరించేటప్పుడు వుండ [illegible] కూడదు.

మాటలాడడం ఒక శబ్దమును ఉచ్చరించడం కాదు. అనేక శబ్దముల కలయికవల్ల ఏర్పడిన మాటను సంఘీయులు అలవాటు పడ్డట్టు వారికి అర్థమయ్యేటట్లుగా వాక్య కల్పనచేసి మాట్లాడడం. పైన వివరించిన పరిస్థితిలో, పరిసర భేదంవల్ల ఈసంఘాంగీకారం, వేరు వేరు పరిస్థితులతో వేరుగా వుంటుంది. కొందరు నటీ నటులు అభినయించేటప్పుడు స్పష్టంగా మాట్లాడతారు. కాని యింటికి వెళ్ళాక పూర్వపు ధోరణిలోనే మాట్లాడతారు. ఈ వైరుధ్యంవున్నచోట ఎక్కడోక్కడ ఏదో ఒక మాటలో ఉచ్చారణలోపం బయటపడుతూనే వుంటుంది.

ఒక సంఘాంగీకారం పొందిన ఉచ్చారణకంటె ఆ భాష మాట్లాడే అందరి అంగీకారం పొందిన ఉచ్చారణ చాలా ఉత్తమముంది.

"ఓ తమరేనా?" అంటూ పరిహాసంగా చేతులుకట్టుకు, స్తంభానానుకుని నిల్చుంది రాధ. మాధవరావు మనస్సులో చీమకుట్టినట్లయింది.

ఉస్సురుమని నిట్టూర్చి రైలు కదిలింది.

కిటికీ చెంతనున్న, కొడుకు నుద్దేశించి తండ్రి ఇలా అన్నాడు · "అబ్బాయ్! నే చెప్పిన సంగతులన్నీ జ్ఞాపకం వుంచుకుని, బాధ్యత ఎరిగి ప్రవర్తించు జరిగే వాటిని అప్పుడప్పుడూ ఉత్తరంలో తెలియపరచు! అంతేగాని, విపరీతానికి చోటివ్వకు! ఉంటాను...."

"అలాగే నాన్నా!" అని మందహాసం చేశాడు కొడుకు.

కదిలిన రైలు వడిచింది ....పరుగెత్తింది... వేగంగా పరుగెత్తింది.. ..

ప్లాటుఫారంమీద నిల్చుని—కనుదూరమయ్యే రైలును కన్నార్పకుండా చూస్తూ ఉండిపోయాడు—తండ్రి.

*   *   *

"ఒరేయ్ మాధవ్!.... ఓ సంతోషమైన వార్త!"— గదిలోకి జొరబడుతూనే అన్నాడు గిరీశం.... .

కాలేజీకి వెళ్ళడానికి తయారవుతున్న మాధవరావు "ఎవరికి?— నీకా లేక నాకా?" అని ప్రశ్నించాడు

"నీకేనోయ్!"

"ఏమిటే విషయం?"

"నీకోసం ప్రత్యేక గది కావాలంటూ చాలా రోజుల నుంచీ ప్రయత్నం చేస్తున్నావుగదా! నీ ప్రయత్నం ఫలించకపోయినా, నీ కోరిక తీర్చగల మార్గాన్ని నేను కనిపెట్టాను"

"చంపక చంపుతున్నావుగానీ, చెప్పి ఏడవరాదూ"

"అయితే చెప్పను.. ...."

"అంతకే కోపమా? బాబ్బాబు! నా తండ్రివి గదూ! చెప్పమ్మా?"

"అలా రా దారికి!...నీకోసం గది చూపిచ్చాను..."

"ఎక్కడ?"

"ఒకచోట .....అన్ని వివరాలు గూడా తెలుసు





ఉన్నాను. వెళ్ళి పోవడమే తరువాయి....."

"ఇప్పుడెళ్ళి కమక్కుని అద్వాన్నా ఆడి ఇచ్చినర్నం... లేకపోతే—చేయి జారిపోవచ్చు...

"అలాంటి భయమేమీవద్దు. సాయంత్రం కాలేజీ విడిచింతర్వాత ఇద్దరం కలిసే వెళ్దాం..!"

'నిశ్చయంగా?'

"ఈ గిరీశం చెప్పిన మాట తప్పుతాడనుకుంటున్నావా? ఇడియట్!"

"బాబ్బాబు! కాంతిమ ఓంక్రాంతి...... బయలుదేరుదామా?......"

"రైట్!..."

ఆ నాలుగు కాళ్ళూ బయటికి నడిచాయి.

* * *

అయినా గిరీశం కారణాంతరాలవల్ల ఆడిన మాట తప్పినట్టు ప్రవర్తించాడు. హఠాత్తుగా వాళ్ళ మామయ్య రోడ్డుమీద ప్రత్యక్షమవడం మూలంగా మాధవరావుతో తను రాలేనని విచారం వెలిబుచ్చాడు అలావుండి ఒక మంచి చేశాడు. తను మూపిచ్చిన చోటు చిరునామామ మాధవరావుకు అందించి, ఆ చోటు పరిష్కతుల్ని సూక్ష్మీకరించి, కొంతగా విశదీకరించి వెళ్ళి మాట్లాడుకొమన్నాడు

సగం చాలి తృప్తిపడి—మాధవరావు బస్సు ప్రయాణంచేసి పెరంబూరు రైల్వే స్టేషను ప్రాంతం చేరుకునేసరికి—[illegible]గా చీకటి అల్లుకో ప్రారంభించింది చిరునామాను చేతబట్టుకుని—నలుగుర్ని నోరు విప్పి అడిగి— ఆ చోటును కాదు తను చేరుకోదలచిన యింటిని పట్టుకున్నాడు మాధవరావు.

అది అట్టే పెద్ద యిల్లుకాదు...కాని, యింటి ముందువేపు పూలమొక్కలూ అవీ, రోడ్డు నానుకుని వేపచెట్టూ మ్రిచెట్టూ అందంగా పెరిగి వున్నాయి ఆ యింటికి చిన్నపాటి దాబా వుంది. ఆ దాబామీద ముందువేపుగా గోడ వుంది ..అంతే గాని, ఆ యింటికి చెప్పుకోదగ్గ ప్రత్యేకతలేదు. కాని 'టులెట్ ఎ రూమ్' అని చిన్నపాటి బోర్డు అక్కడ వుండడం ప్రత్యేకత

కాలరు సవరించుకొని—ముందు గేటుదాటి, ద్వారం సమీపించాడు మాధవరావు. ..లోపలినుండి రేడియో సంగీతం వినిపిస్తోంది ..ఆ యింట్లో మనో ఆలజడి ఉన్నట్టు అనిపించలేదు

'సార్! " అని ఒక్కసారి మెల్లగా పిలిచాడు మాధవరావు.....చప్పుడులేదు .. మళ్ళీ రెండోసారి ఇంకొంచం గట్టిగా పిలిచాడు. ఏ చప్పుడూ లేదు మూడోసారి పిలవబోయి పోరెత్తబోయిన మాధవరావు—అంతలో నెమ్మ వాకిలిమండి వస్తున్న ఆ పరికిణీ పడతినిచూసి—పెదాలు మూసుకున్నాడు.

మరెందుచేతనో ఆ వస్తున్న పరికిణీ పడతిని చూస్తుండగానే—అతని హృదయం వేగంగా కొట్టుకోసాగింది 'పిరికి' అని, తన అంతరాత్మ తనను నిందిస్తున్నట్టు అనిపించింది

కాని, విచిత్రం యేమిటంటే—వాకిలిలోని దీపపు వెలుగులో ఆ పరికిణీ పడతి ముఖం గుర్తించేసరికి ఆ చల్లటి గాలిలోనూ—అతని ముఖం ముచ్చెమటలు మయమయింది వెర్రిబాగులు — నేను దిగి పారిపోవాలనిపించింది గూడా! కాని,

మాధవరావు ఆ ప్రయత్నంలోకి దిగకముందే

విషమంగా నవ్వింది......

మాధవరావు ఆమె వేపు సూటిగానైనా చూడలేక నీళ్ళు నమిలాడు

"హో తమరేనా?" అంటూ పరిహాసంగా చేతులు కట్టుకు, స్తంభాన్నానుకుని నిల్చుంది. "దారి తప్పి వచ్చినట్టున్నారు... ..ఏమిటీ విశేషం?"

"విశేషం. . .లేదు .. ..ఏమీ.....లేదు....ఇది, మీ యిల్లని... నాకు తెలీదు....." అనిన మాధవరావు మాటలు తడబడ్డాయి . .

"తీరా వచ్చి .. తెలియక వచ్చానని చెప్పడంలో మీకు 'ఇది'గా లేదూ?"

మాధవరావు మనస్సులో చీమ కుట్టినట్టయింది. నొచ్చుకున్నాడు. బాధ పడ్డాడు కొంత ఆవేశం కూడా కలిగింది

"మిస్ రాధా! ఎదురు చూడని చోటుకు వచ్చానన్నమాట వాస్తవమే! కాని ఎవరి కోసమూ నేనిక్కడకు రాలేదు అక్కడున్న బోర్డును చూసి వచ్చాను ."

గదికోసం వచ్చారన్నమాట! బాగుంది కుంటిసాకు ఆ గది ఎవరికీ యివ్వదలుచుకోలేదు!"

"అలా అయితే మొదట ఆ బోర్డును తీసి అవతల పారేయండి! " అని చిరాకుగా వెనుదిరిగి నడవబోయిన మాధవరావు—అప్పుడే లోపలినుండి రంగంలోకి వచ్చిన వితంతు స్త్రీని చూసి ఆగాడు కళ్ళద్దాల జోడు—విభూతి రేఖలూ—మధ్య రకం పచ్చటి శరీరం—ఆమెను నిమిషంపాటు రెప్పవాల్చకుండా చూశాడతడు

"ఏమిటమ్మాయ్" ఎవరితో మట్లాడుతున్నావూ?" ఆ వచ్చిన రాధ తల్లి ప్రశ్నించింది

"ఏమీలేదమ్మా! .. ఆయన గారికి డాబామీది గది అద్దెకు కావాలట! " అంది రాధ—ముఖంమీది శిరోజాలను వెనక్కు తోసుకుని మాధవరావు వేపు చురచురా చూస్తూ."

"అలాగా! లోపలికిరా బాబూ! మాట్లాడుకుందాం..." అన్న ఆమె గొంతుకలోని చలనానికి మాధవరావు మనస్సు బాగా చల్లబడింది.

"అడ్డమైన వారికీ—అద్దెకివ్వడం అంత మంచిదికాదమ్మా" అంది రాధ చురుగ్గా

"ఆ విషయం నేనూ ఎరుగుదును. .నువ్వూరుకో రాధా!" అని కూతురిని మందలించి—అతన్ని లోపలికి రమ్మని ఆహ్వానించింది—రాధ తల్లి—పార్వతమ్మ.

మాధవరావు పార్వతమ్మను వెంబడిస్తూ—స్తంభానికానుకుని నిల్చున్న రాధవేపు క్రీగంట చూశాడు.

"తరహా మడుసులు!" అని గొణిగింది రాధ

మాధవరావు చెవులు మూసుకున్నాడు.

తను చదువుకుంటున్న కాలేజీలోనే రాధ చదువుకుంటోంది ....రాధ బి. ఎ మొదటి సంవత్సరం చదువుతోంది. ...తను రెండ సంవత్సరం చదువుతున్నాడు ఆమెను మిత్రులతో కలిసి వెళ్తున్నప్పుడు తరుచూ చూసేవాడతను. అంతేగాక కాలేజీ కుర్రవాళ్ళకు రాధ మోహనరూపంమీద ఎంత మక్కువవుందో అంత భయం గూడా వుండేది. ఆమె ప్రవర్తనలో అంతకాఠిన్యం వుండేది. మితిమీరిన చనువు చూపబోయిన ఇద్దరి ముగ్గురి కుర్ర కుంకలకు చెంపపెట్టులను వడ్డించి—మంచి పాఠం నేర్పిన ఆమెను కాలేజీ విద్యార్థులు ఎవరూ మరచిపోలేరు .

పార్వతమ్మతో చనువుగా మాట్లాడి అద్దె గదిని తనకు కుదుర్చుకున్నాడు మాధవరావు. అడ్వాన్సు చెల్లించిన తర్వాత—తను రేపు గది చేరబోతున్నట్టు చెప్పాడు పార్వతమ్మ తల వూపింది. పిదప మాటల సందర్భరీత్యా—తన స్వస్థలం చిత్తూరు అని చెప్పినప్పుడు పార్వతమ్మ ముఖంలో విశేషమైన మార్పు కనిపించింది......

"చిత్తూరులో పరంధామయ్యగారిని ఎరుగుదువా బాబూ?" అని హఠాత్తుగా ప్రశ్నించింది పార్వతమ్మ.

ఆ పేరుగల వ్యక్తితో తనకు ఆత్మీయత వున్నా,

పరిహాస మడిసి

ఐదేండ్ల అమ్మాయి వచ్చి తల్లిని అడిగింది.

"అమ్మా! నాన్నగారు ఎప్పుడూ నిన్ను కసురుకుంటూ వుంటా రెందుకే?"

తల్లి :తిన్న దరక్క.

కూతురు: "నాకైతే నేమో తిన్నది అరగ లేదని మందు పోస్తూ వుంటావు; మరి నాన్న కెందుకు పోయలేదు." అన్నది అమాయకంగా.

డి. పాపయ్య (గుంతకల్లు)

మాధవరావు ఆ విషయం ఆమె వద్ద కనబరుచుకోలేకపోయాడు.....కాని—"ఆ పేరుగల ఆయన వున్నట్టు నాకు తెలుసు.. ..కాని చూసి ఎరుగను . ఎందుకడుగుతున్నారు?" అని ప్రశ్నించాడు.

"ఆయన నాతోబుట్టువు....కొన్ని సంవత్సరాలకు నిరుడు మా యింటాయనకూ—ఆయనకూ మధ్య జరిగిన మనస్పర్థల మూలంగా ఈనాటి వరకూ దూరపు వ్యక్తులుగానే వున్నాం....బాబూ! ఆయనకు ఒక కొడుకు గూడా వుంటున్నాడు....ఈ నాటికి నీలాగే పెద్దవాడై వుంటాడు....అతన్ని నువ్వెరుగుదువా?" అని ఆతురత నిండిన ఆందోళనతో ప్రశ్నించింది పార్వతమ్మ.

మాధవరావు తన మనస్సును కుదుటపరుచుకున్నాడు "ఆ వివరాలన్నీ నాకు 'సరిగా' తెలియవు. . వీలయితే—మరోసారి వెళ్ళినప్పుడు కనుక్కొని వస్తాను ...మరిచాను . .అతని పేరేమిటో గూడా మీకు తెలీదా?"

పార్వతమ్మ నిట్టూర్చింది . "గుర్తులేదు...."

పార్వతమ్మను మరో పేరెట్టి పిలవాలని మాధవరావు హృదయం ఆందోళన పడింది అయినా సమయం ఉచితమైంది గాదని ఓర్చుకున్నాడు. ఆమెవద్ద సెలవు తీసుకుని బయటికి నడవబోయి తమ సంభాషణలు వింటూ—అంత సేపూ వాకిలి గుమ్మం దగ్గరే నిల్చున్న రాధ వేపు చూశాడు

ఆమె అతన్ని చూసి ముఖం దింపుకుంది

ఈసారి ఆమె ప్రవర్తన మాధవరావుకు చిరాకు కలిగించలేదు. ఆవేశాన్ని కూడా తెప్పించలేదు సానుభూతి ఏర్పరిచింది

* * *

"మీ రిక్కడ నిలకడగావుంటే—కొన్ని నిబంధనలు పాటించాలి"—గది తాళాలు అందివ్వబోయే ముందు మాధవరావును ఆదేశించింది రాధ.

"ఏమిటి?"

"ఒక రిద్దరు తప్పితే మిత్రుల ముఠా మీ గదిలో చేరకూడదు "

"ఓహో!"

"నో స్మోకింగ్"

"వాడుకలేదు"

"అల్లరి పనికిరాదు .."

"చిన్న పిల్లాడ్నికాను"

"తరుచూ మాకు అనవసరమైన ఇబ్బందులు కలిగించకూడదు "

"కొన్ని అవసరం ఏర్పడడం తప్పితే"

"అంటే?"

"ఆ అవసరాలేమిటో—నే నిప్పుడు చెప్పలేను..."

"తరహా మడుసులు!" అని ఉరిమింది రాధ—అతని చేతిలో తాళాలు పెడ్తూ

"థేంక్స్" అన్నాడు మాధవరావు .

* * *

వాస్తవంలో మాధవరావు కులాసారాయుడుకాడు. హోటలు ఖర్చూ, సినిమా ఖర్చూ అట్టే ఉండ వతనికి చదువు మినహా, మరో బాధ్యత తన నెత్తిమీద వున్నట్టు —అతడు అతి జాగ్రత్తగా ప్రవర్తించసాగాడు అదృష్టఫలంకొద్దీ—పార్వతమ్మ యింట్లో తనకు గది లభించడం మరీ మంచిదయింది. అందువల్ల తన బాధ్యతలోని దృశ్యాలను అవలీలగా గుర్తించవచ్చని అతను ఉప్పొంగిపోయాడు

చదువు విషయంలో రాధ యెప్పుడూ అతన్ని ఏ విధమైన ఆదేశాన్నీ యాచించలేకపోయింది. ఒక యువకుడు తన యింట్లో అద్దెకుంటున్నాడన్న విషయాన్నే ఆమె బొత్తిగా కనబరుచుకోలేకపోయింది ఆమె ఎంత విముఖత చూపించగల్గిందో అంతకంత సదభిప్రాయం ఆమెమీద యేర్పడ మొదలెట్టింది—మాధవరావుకు ఏనాటికైనా ఒకనాటికి ఆమె అనురాగం పొందగలననే ఆశాభావం అతని హృదయంలో బలంగా నాటుకుపోయింది

వెలలు గడిచాయి .

ఆరోజు కాలేజీ విడిచిపెట్టింతర్వాత— మాధవరావు మిత్రులతో కొంతసేపు గడిపి, తన గదికి చీకటిపడే వేళకు చేరుకోబోయాడు ఇంటిలో అడుగుపెట్టి డాబామెట్లు ఎక్కబోయిన సమయంలో—ఆ యింటిలోపలినుండి డాక్టరు రావడం గుర్తించాడు. మాధవరావుకు ఆశ్చర్యమేసింది డాక్టరు

వెనకే విచారవదనంతో వచ్చిన రాధ—డాక్టరును సాగనంపి లోపలికి వెళ్ళబోయి మెట్లమీద నిల్చున్న మాధవరావువేపు ఒకసారి చూసింది

మాధవరావు— "మిమ్మల్ని అనవసరంగా ఇబ్బంది పెడుతున్నందుకు క్షమించాలి డాక్టరు వచ్చి వెళుతున్నారెందుకో?" అని ప్రశ్నించాడు

"అమ్మకు గుండె నొప్పి " అని రెండు మాటలతో జవాబుచెప్పి, వెళ్ళిపోయింది రాధ

మాధవరావు ఆలోచించాడు .జబ్బుతోవున్న పార్వతమ్మను వెళ్ళి చూడడం ఉచితమా, లేక ఇలా చూడడంవల్ల రాధకు అనవసరమైన ఇబ్బందులను కలిగించడం ఉచితమా?

కాని మరో ఆత్మీయత అతన్ని హృదయాన్ని ఉద్రాత లూగించింది. మెల్లగా నడిచి యింట్లోకి ప్రవేశించాడు . మంచంమీద పడుకున్న పార్వతమ్మ అతన్ని కళ్ళు విప్పి చూడలేని స్థితిలో ఉండిపోయింది

"మీకు శ్రమ లేకపోతే—మీ తల్లిగారిని ఒక్కసారి చూడాలనుకుంటున్నాను " అన్నాడు మాధవరావు—పార్వతమ్మ చెంత కూర్చున్న రాధ నుద్దేశించి

అతనివేపేనా చూడకుండా—రెండు చేతులా ముఖం కప్పుకుని విచారించింది రాధ

మాధవరావు మౌనంగా—నడిచి—పార్వతమ్మ దగ్గరికి వెళ్ళి చూశాడు

"డాక్టరేం చెప్పారు?" అని ప్రశ్నించాడతడు , "మనస్సుకు 'షాక్' కలిగించే సంఘటనలేవి ఆమె ముందు పనికి రావన్నారు .నాకేదో భయంగా వుంది . "

"రాధా" అంటూ ఆప్యాయంగా పిల్చాడు మాధవరావు అతని పిలుపులోని ఆర్ద్రత రాధనిప్పుడు ఆవేశపూరితురాలను చేయలేదు ఆవేదన నిండిన ముఖంతో అతనివేపు చూసింది ఆమె కనుకొలకులలో విచ్చిన చెమ్మను, పశ్చాత్తాపం నిండిన చూపులతో చూశాడు

"మీరేమీ అనుకోకుండావుంటే—ఒక్క విషయం అడగాలనుకుంటున్నాను ." అన్నాడు మాధవరావు తల వూపింది రాధ

"ఒకరి కొకరు దిక్కుగా తలచి—మీ రిద్దరే ఏకాంతంగా జీవిస్తున్న మీ జీవితాలను గురించి కొంత తెలుసుకోవాలని కొన్నాళ్ళనుంచి నాకు కోరికగా వుంది నీ కిష్టమయితే, చెప్పదలిస్తే—నేను వినడానికి తయారుగా వున్నాను . అందుకై— మీకు నా చేత నీలైనంత సహాయం చేయడానికి సిద్ధంగా వున్నాను "

"నేను మాత్రం ఏం చెప్పగలను?" అని నిట్టూర్చి, ఇలా అంది రాధ "వివరాలన్నీ పూర్తిగా తెలియకపోయినా-మా అమ్మ నాకు చెప్పినంతవరకూ, నాకు అర్థమయినంతవరకూ—చెప్పగలను

మీరంటున్నట్టు మేమిప్పుడు దిక్కులేని పక్షులమే

చిత్తూరులో-మాఅమ్మకు అన్నగారువుంటున్నారట . చనిపోయిన మా నాన్నగారికీ, ఆయనకీ ఏదో పేచీలు వచ్చి కోర్టువరకూ వెళ్ళారట. అందువల్ల మా నాన్నగారికి ఎంతో నష్టం కలిగిందట ఆ విరోధంకొద్దీ మాకూ, చిత్తూరులోని మా మామగారికీ బంధం తెగిపోయినట్టు మా నాన్నగారు నిర్ణయించి-నాళ్ళనాటే ఈ యింట్లో మాట్లాడగూడదని చెప్పారట.... అప్పటికి నేను మూడేళ్ళ పాపని.. మామయ్యకు నాకంటే ఆరేళ్ళ పెద్దవాడైన కొడుకున్నాడట అతనిప్పుడు—నాకు సరితూగే వరుడుగా వుంటాడని అమ్మ అభిప్రాయపడుతోంది నాన్నపోయిన తర్వాత, మామయ్య కొడుక్కి నన్ను పెళ్ళిచేసి రెండు కుటుంబాల సంగమం చేకూర్చాలని అమ్మ కోరిక .. తన ఆశయం నెరవేరుతుందో లేదో నని అమ్మ బెంగ!" అని ముగించింది రాధ

మాధవరావు ఆమె మాటలువిని చిరునవ్వు నవ్వుకున్నాడు "మీ మామయ్య కొడుకుని నువ్వు కళ్ళారా చూడలేదంటున్నావు అతన్ని చేసుకోవడంలో నీ అభిప్రాయమేమిటి?"

"నా ఆత్మవాంఛకంటే అమ్మగారి ఆత్మను తృప్తిపరచడమే—నా జీవిత లక్ష్యమని నే నెప్పుడో నిశ్చయించుకున్నాను "

"అలా అయితే మీ మామయ్య కొడుకు, కురూపిగానో, కులీనుడిగానో వున్నా—అతన్ని నువ్వు చేసుకోడానికి సిద్ధపడుతున్నావన్నమాట. "

"అతనలావుండకూడదనే భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను. 'మనస్సుకు తగినట్టు మాంగల్యం' అనే వాక్యం సత్యమయితే— నా ఆనందాలకు మంచిదారి ఏర్పడగలదని భావిస్తున్నాను "

ఆమె మాటలు విని నివ్వెరపోయాడు మాధవరావు రాతిగుండె, కాఠిన్య ప్రవర్తనగల రాధలోని నిజాయితీని గుర్తించి—ఉప్పొంగిపోయాడు

"రాధా! ఇంతవరకూ నిన్ను మగవారిని హేళన చేసే అహంకారివని అభిప్రాయపడ్డాను కాని నీ హృదయంలో ఎంతటి ఉత్తమమైన గుణవజ్రాలున్నాయి! "

తనను ఏదైనా సహాయం చేసిపెట్టమని రాధ ప్రాధేయపడుతుందని అభిప్రాయపడ్డ మాధవరావు తప్పటడుగులు వేశాడు ఆఖరికి యోచించి ఓ నిశ్చయానికి వచ్చాడు.

తెల్లవారిన తర్వాత—తను చిత్తూరువెళ్ళి రాధ మామయ్య, ఆ మామయ్య కొడుకునీ తీసుకు వస్తానని—రాధ దగ్గర చెప్పినప్పుడు—ఆమె వద్దని నిరాకరించలేకపోయింది

* * *

రెండోరోజు ఉదయాన—

తల్లిగారి పూజా పునస్కారాలకు తోడుపీడ్లై పనులు చేసిపెడుతున్న రాధ—వీధిలో బండి ఆగిన చప్పుడువిని వీధికివచ్చి చూసింది అప్పుడు— తన తల్లి పోలికేవున్న పరంధామయ్యను ఫలానా అని గుర్తించడానికి ఆమెకు అట్టేసేపు పట్టలేదు.. ఆయన టాక్సీనుండి దిగారు ఆయన వెంట మాధవరావు దిగాడు

"ఇదిగో ఈ అమ్మాయే మీ చెల్లెలు పార్వతమ్మగారి కుమార్తె....పేరు రాధ.. ..' అని పరంధామయ్యకు పరిచయంచేసి— ఆయన ఫలానా అని రాధకు చెప్పాడు .

హృదయం పుప్పొంగేలా నవ్వి— నమస్కరించిన రాధను ఆశీర్వదించారు పరంధామయ్య

రాధ కళ్ళు ఇంకెవరికోసమో వెతికాయి

అది గమనించిన మాధవరావు చిరునవ్వు నవ్వి "మీ రెవర్ని ఎదురు చూస్తున్నారో నాకు తెలుసు.... కాని, అతను మీ చూపు కిప్పుడే అందడు హఠాత్తుగా మీముందు నిలిచి తల్లినీ, కూతురినీ ఆశ్చర్యంలో ముంచేయబోతున్నాడు " అన్నాడు

మాధవరావు పరిహాసం రాధకు సిగ్గు కలిగించింది .. ముఖం దించుకుని లోపలికి వెళ్ళిపోయింది.

పార్వతమ్మ తన అన్నగారినిచూసి ఆనంద బాష్పాలు రాల్చింది . దూరమయినపోయిన బంధుత్వం మళ్ళీ పెనవేసుకో ప్రయత్నించాలని ఉబలాటపడింది పరంధామయ్య అంగీకరించారు

"అబ్బాయి రాలేదా అన్నయ్యా?" అని అడిగింది పార్వతమ్మ .

"నాతోనే వచ్చాడమ్మా " అని పరంధామయ్య అంటూన్నంతలో—మాధవరావు పరిహాస ధోరణిలో ఈలవేసి తటుక్కున ఆపాడు

"అవును అడగడం మరిచాను అబ్బాయి పేరేమిటో?" అని పార్వతమ్మ అడుగుతున్నప్పుడు—మాధవరావు చల్లగా బయటకి జారుకుని డాబా మీద తన గది చేరుకున్నాడు

"మాధవరావు" అని పరంధామయ్య చెప్పినప్పుడు—తల్లీ కూతురిద్దరూ కొయ్యబారిపోయారు

* * *

దూరపు నక్షత్రాల వెలుగును చూస్తూ ఆలోచిస్తూ—పిట్టగోడవద్ద నిలుచున్న మాధవరావు, తన సమీపాన చేతి గాజుల గలగల శబ్దంవిని, మెల్లగా తిరిగి చూశాడు

కాఫీ గ్లాసుతో తన చెంత నిలుచుంది రాధ

ఆమె చేతిలోని కాఫీ గ్లాసును విచిత్రంగా చూశాడు మాధవరావు ...మొట్ట మొదటిసారిగా ఆమె చేతినుండి కాఫీని అందుకోబోతున్నానన్న తృప్తి అతనికి కాఫీని అందుకుని గుట గుటా త్రాగేసి "థేంక్స్" చెప్పాడు అప్పుడే ఆమె తనకేసి తీక్షణంగా చూస్తోందని గ్రహించాడు తను

అతని పెదిమల మధ్య చిరునవ్వు మెరిసింది.

"ఎందుకీ నాటకం?" అని జాలిగా ప్రశ్నించింది రాధ.

"మొదట-నేనూ నాటకంగా నడిపించాలని అనుకోలేదు అత్తయ్యా, నువ్వూ ఈ పట్టణంలో వుంటున్నారని నాకు ముందే తెలుసు కాని, మిమ్మల్ని చేరేంతవరకూ అత్తయ్య తన బాధల్ని చెప్పేంతవరకూ — మీరు ఫలానావారని తెలుసుకోలేకపోయాము... తెలిసిన తర్వాత గూడా కొంత నాటకమాడాను ... ఎందుకో తెలుసా?"

"ఎందుకో?"

"నీ కోసం! "

తన జవాబుకు రాధ ముఖంలోని రంగులను చూచాయగా గుర్తించగలిగాడు, అంతటి చీకటిలోను!


రాధ అతని చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుంది.. ఏదో చెప్పాలనే అనుభూతి ఆమెను వేధించింది. కాని, అలా నడుచుకోలేకపోయింది.

"బావా! . " అని ఉచ్చరించడానికి కొన్ని నిమిషాల ప్రయత్నం జరిగింది

"నేను నీ బావను కాను ఒక తరహా మడిసిని !" అని నవ్వి రెపరెపలాడే ఆమె ముంగురులను సరిదిద్దాడు మాధవరావు. ★

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్

మిమ్మల్ని హిమబిందువు వంటి తాజాదనముతో స్నానానంతరపు హాయితో రోజంతా ఉంచుతుంది!



నవోత్సాహము చేకూర్చే మరియు మనసుకు ఉల్లాసము కలిగించే పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్‌ను ఒంటిమీద జల్లుకోండి. అది ఎంతో త్వరగా చెమటను పీల్చి మండుతున్న ఎండ రోజున కూడ మీకు స్నానానంతరపు తాజాదనమును మరియు సువాసనను కలిగిస్తుంది. చాలసేపు తాజాదనముతో ఉండుటకు ఎల్లప్పుడూ పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం పౌడరును వాడండి.

చీస్‌బ్రొ- పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఎ. లో స్థాపింపబడినది)

సి. కృష్ణకుమారి

స్త్రీలు - ఆర్థిక స్వాతంత్ర్యం

"నువ్వసలు నా ఇంట్లో వుండనక్కర్లేదు తక్షణం వెళ్ళిపో. ఎన్నిసార్లు చెప్పినా నీకు నా మాటంటేనే లక్ష్యం లేకుండాపోతోంది ఎన్నిసార్లు చెప్పాను బియ్యం అమ్మితే వూరుకోనని నెల రోజులు రావలసిన బియ్యం ఇరవై రోజులా రావల సింది? వెచ్చాలు అప్పుడే ఎట్లా అయిపోయినై? ఏం! మాట్లాడవేం! అవున్లే చాటుగా అమ్ముకుని, పుట్టింటారికి పెట్టేరకానివి మరి! ఇటు నేను ఎట్లా శ్రమపడి చస్తేనేం, నీకు నేనంటే ఏ మాత్రమైనా అభిమానంవుందా? అందుచేతే ఇక మనిద్దరికి పడదుగాని, పుట్టింటికి దయ చెయ్యి" అంటూ గోల పెడ్తున్నాడు ఒకానొక భర్త భార్యమీద. తక్షణం పుట్టింటికివెళ్ళి పొమ్మని ఆజ్ఞాపించాడు అట్లా గాకపోతే తనే ఎటన్నా వెళ్ళి పోతానని బెదిరించాడు ఆమె బ్రతిమలాడింది మరె ప్పుడూ బియ్యం అమ్మనని బంధువుల రాక పోకలవల్ల వెచ్చాలు అంత తొందరగా అయి పోయినై అని విన్నవించుకుంది. అంత కావలసి వుంటే రోజువారీగా లెక్క చెప్తాను అంది అసలు ఆయన ఆమె మాటలు వింటేగా !

ఆయన బెదిరింపు, సాధింపుల ఫలితమే ఆమె పుట్టింటికి జేరవలసి వచ్చింది పిల్లల్తో సహా. ఆమె తరుఫు బంధువులు వచ్చి ఆయనకు నచ్చ చెప్పబోయారు ఊహు! ఆయన ఆగ్రహం అవ ధులు దాటివుండటాన ఒప్పుకోలేదు ఇది మా ఇరుగుపొరుగుల్లో ఒకరికి జరిగిన దుర్ఘటన

విచిత్రమేమిటంటే ఆయన తప్పంతా ఆమెదే నని అందరితోను చెప్తాడు. ఆమె, ఇంట్లోకి తెచ్చిన సరుకులు, బియ్యం అమ్ముకుంటుందట పుట్టింటి వారికి పెడ్తుందట. ఇదీ ఆయనగారి ఫిర్యాదు

"పిల్లలు పెరుగుతున్నారు పసిపిల్లలకూ డబ్బుతో అవసరాలు బోలెడుంటై ఇరుగు పొరు గుల్ని చూసైనా లోకంలో అన్నీ తమకే కావాలని కోరుకుంటారు పిల్లలు అట్లాగే మా పిల్లలూ రోజ్జూ చిల్లర డబ్బులకోసం నన్ను వేధించుకు తింటారు తండ్రిని చూస్తే భయం అసలు యెదురుగ్గానైనా వెళ్ళలేరు అందుచేతే' అవి కొనుక్కుంటాం—ఇవి కొనుక్కుంటాం' డబ్బి య్యమని వేధిస్తారు నన్ను ఆయనగారేమో ఏ విధానా 'కాని' రాల్చరు నా చేతిలో తనకు తోచిన సరుకుల్ని మాత్రం ప్రతినెలా ఇంట్లో తెచ్చి పడే స్తారు. అవి నెల పొడుగూ వాడుకోమంటారు పొరపాటున, నా గ్రహపాటున ఒక్కొక్క నెల ఖర్చధి కమై తెచ్చిన సరుకులు అయిపోతై మళ్ళీ తెమ్మంటే లేరు. మరేం చెయ్యను ! ఇంటికి పంట వస్తుంది కాబట్టి ధాన్యం సమృద్ధిగా వుంది కాబట్టి తప్పనిసరైనప్పుడు వడ్లనో, బియ్యాన్నో కొద్దిగా అమ్మి ఆ వచ్చిన డబ్బుతో పిల్లల అవసరాలు, ఇంట్లో అవసరాలు తీరుస్తాను ఈపాటి డబ్బు పుట్టింటి వాళ్ళకు ఎందుకు పెడ్తాను? నాకు గతి లేదుగాని నా పుట్టింటివాళ్ళకు నేనెట్లా పెడ్తాను? అయినా ఆయనగారికి మాత్రం నేనేదో నా వాళ్ళకు పెడ్తానని అనుమానంగాని అసలు సంగతి ఆలో చించరు" అంటుంది ఆమె, తనదే తప్పని నిందించి మాట్లాడే సభ్యులతో

నిజమే! ఆ భర్త భార్యని నిందించి, ఇంట్లో నుండి వెళ్ళగొట్టేముందు ఒక్కసారి ఆమె బియ్యం అమ్ముకోవటానికి గల కారణాన్ని, తన ప్రవర్త నని గురించీ ఆలోచించవలసింది

ఈ మాట నేను గట్టిగా అంటే మగవారంతా ఏకగ్రీవంగా "ఏమిటండీ! అట్లా ఆడవాళ్ళని వెనవేసుకొస్తారు! ఆడవాళ్ళు బియ్యం అమ్ముకో వటం పొరపాటు అవుతుందా కాదా? మగవాడు రక్తం పిండి శ్రమించి సంపాదిస్తుంటే ఆడది దుర్వినియోగం చెయ్యటం సమంజసమైన పద్ధతా? ఏ మొగవాడు ఒప్పుకుంటాడు ? మగవారికి ఆ మాత్రం బాధ్యత తెలియదా? ఇంట్లో అవసరాలు తెలియవా? అంతగా డబ్బు కావలసివుంటే ఆడ వాళ్ళు మొగవారిని అడిగి తీసుకోవాలిగాని, చాటు మాటు వ్యవహారాలు మేము ఒప్పుకొనేది లేదు!" అంటారు కోపంగా, అతి రోషంగా

ఆ మాటా నేను కాదనను. నెలంతా శ్రమించి నెలాఖరున చేతికి అందిన జీతపు రాళ్ళని తీసు కొచ్చి భార్య చేతుల్లో పోసి, ఇంటి ఖర్చు చూడ మనే మగవారూ వున్నారు. ఇనప్పెట్టె తాళం చెవులు భార్యకిచ్చి వందల లెక్కన ఆమె చేతి మీదిగా వాడేందుకు ఒప్పుకునేవారూ వున్నారు. అసలు తమ రోజువారీ ఖర్చుకు (కాఫీ, సినిమా, సిగ రెట్లు వగైరాలకు) కూడ భార్య దగ్గర చెయ్యి జాపే మగవారూ లేకపోలేదు (ఈ రకం మగవారి సంఖ్య ఎక్కువో, తక్కువో చెప్పే ధైర్యం నాకు లేదు) తమకు కావలసిన పాంట్లు వగైరా సెలక్షను కూడ ఆడవాళ్ళకే అప్పజెప్పే అన్నయ్యగార్లూ లేకపోలేదు అందుచేత ఇటువంటి మగవారు ఆడ వారికి ఆర్థిక స్వాతంత్ర్యం ఇస్తారనటంలో నాకే మాత్రం సందేహమూలేదు ఇటువంటి వారిని గురించి నే నసలు చర్చించటమూ లేదు అందు చేత ఈ రకానికి చెందిన మగవారు 'గప్‌చుప్'గా వుండటం మంచిది

ఎటొచ్చీ నేను వ్రాస్తున్నది 'ఆడవారికి ఆర్థిక స్వాతంత్ర్యం కూడదు 'కానీ' డబ్బులు ఆడదాని దగ్గర వుండరాదు, (వుంచరాదు) డబ్బు పెత్తనం అంతా మాదే' అనుకుని ప్రవర్తించే మగవారిని గురించి మాత్రమే

ఒక భర్తకు భార్య జేబులో చిల్లర కాజేస్తుం దని అనుమానం ఆ డబ్బు పిల్లలే తీసుకుని వుండ వచ్చు. అయినా ఆమెగారే ఆ దొంగతనానికి వారసు రాలు అని ఆయనగారి ఆలోచన దాంతో తగ వులు, తంటాలు. ఈ అనుమానంతోనే ఆయనగారు పొద్దాకులు జేబులు తడుముకుంటూనే వుం టావా (చొక్కావంటిన వున్నానరే) ఈ అనుమానం ఒక్కొక్కసారి నిజమే అవుతుంది మరొకసారి ఘోరమైన అబద్ధమై వూరుకుంటుంది



"నేను కాఫీతాగనుగాని పాలు తీసుకురా"
"అయితే కొమ్ముచెంబు కూడా తీసుకురమ్మన్నావా?"
చిత్రకారుడు జి జి కృష్ణమూర్తి (గుంటూరు)

స్త్రీలు-ఆర్థికస్వాతంత్ర్యం

ఈ రకానికి చెందిన ఒక భర్తగారి జేబులో నుండి ఒకసారి అర్థ రూపాయి బిళ్ళ మాయమైంది (అప్పటిదాకా ఆయన చాలా జాగ్రత్తగానే వున్నాడు సుమండీ! స్నానం చేసేముందు తప్పనిసరిగా చొక్కా వంకిన తగిలించవలసి వచ్చింది. (అప్పుడే జరిగింది ఈ దోపిడీ అంతా) ఇంకేం, ఆ తర్వాత అర్ధరూపాయి జేబులోనుండి అపహరింపబడ్డది అని గ్రహించిన ఆ భర్త అమాంతం భార్యని రంకెపెట్టి పిల్చి, తప్పు ఒప్పేసుకుని అర్ధరూపాయిని తనకు అందివ్వమని ఆజ్ఞాపించాడు ఆమె తెల్లబోయింది తనెరగనని వొట్టేసుకుంది 'నీ వొట్టు గట్టునపెట్టి డబ్బు ఇస్తావా? చస్తావా?' అని మొండికేసి, చెయ్యి చేసుకోబోయాడు ఈ గొడవంతా చాటుగావుండి వింటున్న అసలు దొంగ అయిన కొడుకు తల్లి దెబ్బలు తినటం సహించలేక వచ్చి నేరం ఒప్పేసుకుంటాడు. అయితే ఆ కాజేసిన అర్ధ రూపాయి మాత్రం ఎప్పుడో ఖర్చయిపోయివుంటుంది విజానిజాల తీరులు ఇట్లాగే వుంటయ్

మా బంధువుల్లో ఒకాయన వున్నాడు ఆయన ఇంట్లో సరుకులన్నీ ఒక గదిలో దాచేసి తాళం వేసి, ఏ రోజు కారోజు సరుకులన్నీ కొలిచి మరీ ఇస్తాడు కారణమేమిటంటే ఆ వెచ్చాలు భార్య దూబరాగా వాడుతుందనీ, ఇంకా ఆడపిల్లలకు కట్టబెట్టి పంపుతుందనీ ఆయన ఊహ ఈ విధమైన దూబరాని ఆపటానికే ఆయన ఈ విధంగా యేరోజు కారోజు వెచ్చాలన్నీ కొలిచి యిస్తాడన్నమాట ఇట్లా జరుగుతోంది లోకంలో వ్యవహారం

ఈ విధంగా ఆడవాళ్ళవల్ల ఒరుగుతున్న దూబరా, చాటు మాటు వ్యవహారాలు మగవారికి నచ్చకపోవచ్చు ఒక్క విషయం మాత్రం ప్రతివారు ఆలోచిస్తే బాగుంటుంది స్త్రీ కూడా ఒక వ్యక్తి. లోకంలో ప్రతి క్షణం మారిపోతున్న వింత వస్తువులు ఆమెనూ ఆకర్షిస్తాయి అన్నీ గాకపోయినా ముఖ్యమైన కొన్ని వస్తువులైనా తమకూ కావాలని స్త్రీలకూ వుంటుంది అయితే అవి కొనుక్కోవటానికి డబ్బు కావాలి; ఉద్యోగం చేసే స్త్రీల సంగతి వదిలెయ్యండి! సామాన్యమైన స్త్రీలనే దృష్టిలో పెట్టుకుని చూస్తే వాళ్ళకు డబ్బు ఎట్లా వస్తుంది? భర్తని అడగాలి ప్రతి చిన్న వస్తువుకు ఆయనగారి నడిగినా డబ్బు ఇవ్వడు ఉదా :— చూడండి! ఒక భర్త తన భార్యకు తనకు తోచినయే 'మొద్దు' చీరో తెస్తాడు ఆమె కది నచ్చకపోయినా యేదో ఒకటి అని సరిపుచ్చుకుంటుంది. ఆ తర్వాత ఆమెకు మంచి చీరె కొనుక్కోవాలని మనసౌతుంది అడిగితే డబ్బు భర్త ఇవ్వడు. (డబ్బు లేకగాదు ఇవ్వ బుద్ధిగాదు) ఆమెకు పట్టుదల యెక్కువౌతుంది అందుచేతే చాటుమాటుగా డబ్బు పోగు చేస్తుంది తనకు నచ్చిన చీరె కొని తీరుతుంది సాధారణంగా పల్లెల్లో ప్రతి ఇంటా ధాన్యానికి కొదవ వుండదు అందుచేతే ఆడవాళ్ళు వడ్లుపోసో, బియ్యంపోసో తమకు నచ్చిన వస్తువులు కొనుక్కుంటూంటారు ఈ పద్ధతిని కొంత

మంది మగవారు చూసీ చూడనట్లు వూరుకుంటారు మరికొందరు మగవారు అట్లా వూరుకోకుండా తెగిందాకా ముడిపెట్టి గందరగోళం చేస్తారు

ఇక పిల్లలు దొంగతనం చెయ్యటానికి కారణం కూడా యిదే ఇంట్లో ఎక్కడ దాచినా చిల్లర డబ్బులు మాయమవుతున్నవంటే, అవి పిల్లలు తీస్తారు అంటే, ఎందుకా అని ఆలోచించాలి. పిల్లలందరిదీ ఒక్క చిన్న ప్రపంచం ఒకరిని మరొకరు అనుసరించాలని ఆలోచిస్తారు ఒకరి దగ్గర వున్న వస్తువులే ఇవతల పిల్లలూ కావాలని కోరుకుంటారు తమ కోరికల్ని పిల్లలు తల్లి దండ్రులకు తెల్పినప్పుడు పెద్దలు సమంజసమైన కోరిక అని గ్రహించినప్పుడు తీరిస్తే పిల్లలు సంతోషిస్తారు. అట్లా కానప్పుడు, పెద్దలు పిల్లల్ని ప్రతి విషయంలోను నిర్లక్ష్యం చేసినప్పుడు పిల్లలు అడ్డదారులు త్రొక్కి జేబులు ఖాళీ చెయ్యటం, ఇతరుల వస్తువుల్ని దొంగతనంగా తెచ్చుకోవటం లాంటి పనులు చేస్తారు ఈ పద్ధతే వారి భావి జీవితానికి దౌర్భాగ్యం లాంటిది

అయినా స్త్రీలు బియ్యం పొరుగమ్మకు అమ్మటం దూబరా, చీరెలు కొనుక్కోవటం దూబరా, పిల్లలకు చిల్లర డబ్బు లివ్వటం దూబరా, వాళ్ళు కోరిన వస్తువులు కొనిపెట్టటం దండుగ అనుకొనే మగవారు తమ దూబరా సంగతి ఒక్కసారి ఆలోచించాలి ఒక్కొక్క సినిమా నాలుగుసార్లు చూసే మహానుభావులు ఎంతమందిలేరు! చీట్లపేకలో డబ్బు తగలేసే ప్రబుద్ధుల మాటేమిటి? పోనీ మీరు వేసుకునే పాంట్లు, షర్టులు, ధోవతులు వగైరా బట్టల ఖరీదు సాధారణమైన ధోరణిలో వుండేటట్లు కొంటారా? పోనీయండి! మీ దూబరా సంగతి నేను ప్రశ్నించను ఎందుచేతనంటే సంపాదించుకునే మీరు ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టి దర్జాగా వుండాలనుకోవటంలో తప్పేమీలేదు.

ఒక్క విషయం! మీ ఖర్చుతోపాటు మీ భార్య అభిరుచుల్ని, మీ పిల్లల కోరికల్ని కూడ ఒక కంట కనిపెడ్తే బాగుంటుంది భార్య పట్ల మీరు మరీ మొండిగా ప్రవర్తించకపోతే ఆమె చేతులోను కొంత డబ్బు అవసరం అని గ్రహించి వుదారంగా ప్రవర్తిస్తే, డబ్బు ఆమె చేతికే యిచ్చి ఇంటిని గురించి ఈ డబ్బు నువ్వేవాడు అని అంటే స్త్రీకి డబ్బు విలువా తెలుస్తుంది బాధ్యతవహించిన వ్యక్తి కాబట్టి సమంజసమైన ఖర్చులేపెట్టి, డబ్బు మిగిలితే ఇంట్లో పిల్లల అవసరాలు, తన అవసరాలుకూడా తీర్చుకుని తృప్తిపడుతుంది పోనీ జీతండబ్బు అంతా ఇవ్వకపోయినా ప్రతినెలా పిల్లలకు అంతో ఇంతో ఇస్తే వాళ్ళ ప్రాణానికి ఎంతో హాయిగా వుంటుంది అట్లాగే అన్ని ఖర్చులతోపాటు భార్యకు కూడా ప్రతినెలా ఐదో పదో ఇచ్చి ఇంట్లో ఇతరత్రా కావలసిన వాటికి వాడుకోమంటే అమెకు అడ్డదార్లు త్రొక్కే అవసరం యేముంటుంది? అట్లా గాకుండా, ఏపూట ఖర్చులు ఆ పూట కొలిచియిస్తూ, ఇవే నెలా సరి పోవాలని ఒక గట్టి గీత గీసి చాలీచాలని సరకులు తెచ్చిపడేస్తే ఆ ఇల్లాలికి ఆ ఇంట్లో ఎటువంటి స్థానం వుందంటారు? అవి చాలక మళ్ళీ సరుకులు తెమ్మని చెప్పే హూంకరించే భర్త ని చూసే కారుడుగా (ఆకారంలోనేగాదు స్వభావంలో ముఖ్యం) వుండరాదని నా భావన

అందుచేతే మగవాడు ఆడదాని పరిస్థితుల్ని గ్రహించి ప్రవర్తిస్తే బాధలన్నీ ఇట్టే తీరిపోతై. బియ్యం అమ్ముకోవటం, జేబులో చిల్లర కాజెయ్యటంలాంటి పనులు సహజంగా తప్పే కాని, ఆ తప్పువెనుకవున్న కారణాన్ని మగవారు ఆలోచించాలి. బియ్యం అమ్ముకోరాదని శాసించటం సబబే! దాంతోపాటు నాలుగు చిల్లర డబ్బులు 'ఆమె' చేతులోనూ అడపా తడపా పెడ్తుండాలి అప్పుడే ఆమె స్వభావంలోను క్రమేణా మార్పు వస్తుంది. స్త్రీకి ఇంట్లో పూర్తిగా ఆర్థిక స్వాతంత్ర్యం మగవాడు ఇచ్చిననాడు స్త్రీలు డబ్బు కోసం అడ్డదార్లు త్రొక్కే వ్యాపారం దానంతటదే తగ్గిపోతుంది ఇట్లా మగవారు స్త్రీలకు ఆర్థికస్వాతంత్ర్యం ఇచ్చినా, ఆడది ఆ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగంచేసినప్పుడూ, లేక తన అడ్డదార్ల వ్యవహారం ఇంకా సాగించినా ఇతరులు తప్పక జోక్యం కలగజేసుకుని ఆమెన దండించవలసిందే!


స్త్రీని అన్నివిధాల అయిమయ లొధారపడట్లు చెయ్యాలనీ, ఆమెకు ఆర్థికస్వాతంత్ర్యం కూడదు అనే వుద్దేశంతోనే కొందరు మగవారికి ఆడవాళ్ళు వుద్యోగం చెయ్యటం, సంపాదించటంవంటి పద్ధతులు నచ్చకుండా వున్నవి. ఈ భావంతోనే ఇటువంటి మగవారికి ఆడది చదువుకున్నదీ అనగానే, అమ్మో! వుద్యోగం చేస్తుందేమోననే భావన కలిగించి, భయాన్ని కలిగిస్తోంది ఈ కాలంలో ప్రతి అబ్బాయి తన కాబోయే భార్య విదుషీమణి కావాలని కోరుకుంటున్నాడు అయితే పెళ్ళిగాకముందు ఒక షరతుకూడా పెడుతున్నాడు 'నాకు ఆమె ఉద్యోగం చెయ్యటం ఇష్టంలేదు వుద్యోగం చేస్తానంటుందేమో కనుక్కోండి మరి' అంటాడు. కొంచెం నెమ్మదస్తురాలై లోకంతీరు అర్థం చేసుకున్న ఆడపిల్లయితే "ఫరవాలేదు. నాకు ఉద్యోగం మీద అట్టే ఇష్టంలేదు మీ ఇష్టప్రకారమే వుంటాను" అంటుంది అట్లా గాక ఆమె కొంచెం హక్కులకోసం పోరాడే వ్యక్తే అయితే "మీరు పెళ్ళి చేసుకోకపోతే మానుకోండి! నాకు ఉద్యోగం చెయ్యాలనివుంది అందుకిష్టమైతేనే పెళ్ళి చేసుకోండి" అని ఎదురు 'కండిషన్' పెడుతుంది, తనకున్న ఆర్థిక స్వాతంత్ర్యపు హక్కును నిరూపిస్తూ. అయితే ఇక్కడ ఒక నిజాన్నిమాత్రం చెప్పదల్చుకున్నాను పెళ్ళిగాకముందు 'ఆమె జీవితంలో వుద్యోగం చెయ్యరాదు' అని ఆ అబ్బాయి ఆమెనుండి 'బాండ్' కోరరాదు ఆ అమ్మాయి అయినా 'వుద్యోగంచేసి తీరుతాను. నా యిష్టం అందు కిష్టమైతేనే పెళ్ళి చేసుకో లేకపోతే ఫో!' అనే తరహాలోనూ వ్యవహరించరాదు ఆ అబ్బాయి, అమ్మాయి ఇద్దరూ ఇద్దరి ఇష్టాల్నీ అర్థంచేసుకుని కొంతవరకు సర్దుకుని సమంజసమైనవిధంగా ప్రవర్తిస్తే బాగుంటుంది జీవితంలో ఆర్థికస్వాతంత్ర్యం ఒక్కటే ప్రధానమైనదికాదు అయితే ఆర్థిక స్వాతంత్ర్యం లేకుండా ఏ ఒక్కరూ వుండనూలేరు మానవుడికి వాక్ స్వాతంత్ర్యం, వ్యక్తి స్వాతంత్ర్యం, సంఘ స్వాతంత్ర్యం, దేశ స్వాతంత్ర్యం ఎంత ముఖ్యమో


అనగనగా ఓ రోజు బంగారంగారూ వారి మేనల్లుడు సింగారం ఓ సభకి హాజరయ్యేరు
... అందువల్ల విద్య అనాది
తరగని గని- అగ్నివల్ల కాలదు వరదకి కొట్టుకుపోదు - దొంగ లెత్తుకుపోలేరు-రూపాయి నోట్లా చిరిగిపోదు బంగారంలా కరిగిపోదు వెండిలా అరిగిపోదు- నిలవలా తరిగి పోదు - విద్య అమూల్యమైన- శాశ్వతమైన ధనం......
అయ్యబాబోయ్! ఇన్నాళ్లూ నాకివన్నీ తట్టనేలేదోయ్! నేనేం జేస్తున్నో! ఓరిబాబోయ్!!
ఏవిటి మావయ్యా! విద్యగురించి ఇప్పుడింత బెంగెందుకు? అయినా ఇప్పుడు బళ్లో ఏం చెప్తావ్ జీతాలు పెంచేశారు - లోగడ ఫీస్లు ఫారానికి రూపాయి పావలా అయితే ఇప్పుడు ఆరుంబావలా!
జీతాలు తగ్గించాలి
బాబోయ్! ఇన్ని ఉపద్రవాలొస్తే ఎలాగోయ్!
ఉపద్రవాలేవిటి మావయ్యా!
ఆ సభవాడు చెప్పలా! డబ్బు కరిగి పోతుంది- కాలిపోతుంది- దొంగ లెత్తుకు పోవచ్చు-
వరదల్లో కొట్టుకుపోవచ్చు- భూకంపాలు- (ఇది వాడు చెప్పనేలేదూ) దిగమింగెయ్యొచ్చు- అవన్నీ వచ్చిపడితే- వాటిలో ఒక్కటి చాలు! ఒక్కటి జరిగితే నాకోట్లకోట్లు నోట్లూ బంగారం ఏంగానూ!!! నాయనో!!
ఇంతలో అప్పారావు వచ్చేశాడు....
మిస్టర్ బంగారం- డోంట్ వర్రీ- అవన్నీ వచ్చిపోతే నేనున్నాగా బ్రతియంటే...
అన్నట్లు వీడున్నాడుండోయ్! అప్పులప్పులని నా ఆస్తంతా దోచేస్తున్నాడు!
అప్పు కాదు సార్- ఇహ మనిద్దరం పార్ట్నర్లం- గని తవ్వకాలమే తరవాయి
హుఁ! పార్ట్నర్లట- గనిట- తవ్వాడంట- హుఁ!
మీ మావ వెళ్లిపోయాడను కుంటున్నావా సింగారం! కొంకు! హెహె- చూస్తూ వుండు- వస్- తూ....
గని!
1


ఒరేయ్-మావయ్యా ఇప్పుడే మూర్ఛపోయి లేచాడు-అల్లరి పెట్టక అప్పెంత కావాలో చెప్పు తెదంటాండు-ఫో-
త్రీ
గనా? ఎక్కడ? ఏంగని?
ఆఁ? ఆఁ?
ఇందాకళ్లే-మీరిస్తానన్న అప్పు వసూలు చేసుకుందామని బయలుదేరుతూంటే అల్లంత దూరాన ఒహ దుర్మార్గుడు ఎదురయ్యాడు-అర్జంటుగా మళ్లా లోపలకెళ్లి తలుపు గడేసుకుని కాసేపు దేవుడా-అది ఆ దుర్మార్గుడి దగ్గర అప్పు తెచ్చానండి— పెట్టుకుందునుగదా- ఏవో వింత సంకేతాలు వచ్చాయి-ఏవిటని చూశాను కదా-అవి-అంతరిక్షంలోని ఓ చిన్న గోళం వాళ్ళు మరో గోళం వాళ్ళకి పంపుతున్న సైలాగులు!-
చాలు ఆగవోయ్ ఆగు ఆగు
ఏవిటోయ్ ఈ గంధ గోళం-అసలు సంగతి...
ఎగ్జాక్ట్లీ-అదే-దానిపేరు 'గంధ గోళం'-సంకేతాల సారాంశం ఏవిటంటే- ఎక్కడో ఇంకో గోళం మీద కొన్ని కోట్ల రూపాయల నిధి ఉందట-
వాళ్ళూ వీళ్ళూ కలిసి జాయింటుగా ఆ నిధి తవ్వకు పోవాలని ప్లాను వేసుకుంటున్నారు- గంధ గోళం వాళ్ళదగ్గర ఆ నిధి తాలూకు దారీ-తివదాలూ వున్న మాప్ వుందిట- అయ్యా- అందుచేత.....
ఆ అంతరిక్షం వాళ్ళకూడా డబ్బుగావాలనే!!!
పైనేవిటి-కిందేవిటి- అందరికీ డబ్బేకదా అంకులూ-డబ్బు డబ్బు డబ్బు-అహా డబ్బు డబ్బు-
ఇంతకీ అబ్బీ-ఆ నిధి వయినం నీకేమైనా అంతు పట్టిందా?
లేదు సార్-పడితే మీదాకా వస్తానా- ఆ మాప్ గంధ గోళంలో వుంది
వాళ్ళతో చేతులు కలిపి- వాళ్ళ పద్ధతి మీద వెతకాలి- మనం ముందు ఏం చెయ్యాలంటే....

స్వర్ణలత

మధురాంతకం బాలస్వామి



రామయ్యచౌదరి అంటే తనకెంతో గౌరవం. ఆయన మొదట్లో పల్లె ప్రాంతాల్లో ప్రాథమిక పాఠశాలలో పని చేసిన సెకండరీ గ్రేడు పంతులే ఐనా.. కాలక్రమాన ఈ వూరులోని వున్నత పాఠశాలకు బదిలీ ఐనాడు

తిలతండులన్యాయంతో తెల్లతెల్లగా నల్లనల్లగాఉండే ఆ మీసాల సొగసు ... తలపాగా చుట్టుకొని, అంగవస్త్రం పైన వేసుకొని కిర్రు కిర్రు పాదరక్షలతో ఆయన పాఠశాల ప్రాంగణంలో అడుగు పెట్టేటప్పటికే విద్యార్థిలోకం నిశ్శబ్దంగా ఉండేది. ఆయన్ను చూడ్డంతోటే ఒకింత భయమూ, నమ్రతతోడి గౌరవభావం కలిగేది ప్రతి విద్యార్థి హృదయంలో ..... సోషియల్ స్టడీస్, లెక్కలు లోయరు ఫారాల కతడే నేర్పుతూండేవాడు.

పాఠాల్లో వెనుకంజవేసి, ప్రయివేటు రుసుము చెల్లించైనా ప్రత్యేకంగా చదవడానికి వీలులేని విద్యార్థులకు ఎందరికో ఉచితంగా తన యింటివద్ద చదువు చెప్పేవాడు పంతులు

చౌదరిగారంటే మంచి గౌరవం.. ఆ పట్టణంలోనే అలుముకొంది. తాను స్కూలుఫైనల్‌వరకు చదివింది ఆ పాఠశాలలోనేఐనా, పాతకాలంలో చదువుకొన్న ఆ పంతులు, స్కూలు ఫైనలు విద్యార్థులకైనా పాఠాలు బోధింపగల సమర్థుడని పరీక్షరోజుల్లో ఆ పంతులు గృహంలోనే వుంటూ పాఠాలు చదువుకొనేవాడు.

తెల్లవారుజామున నాలుగు గంటలకే అలారం ఒకటేమోతగా మ్రోగుతున్నా బద్ధకంతో తనకు లేవాలనిపించేదిగాదు పంతులుగారు ఎన్నిరోజులో నిద్రలేపి అతడే స్వయాన తన్ను చదివించిన రోజు లనేకం లేకపోలేదు.

పంతులుగారు ఒకవేళ పొలుమారి నిద్రించినా అలారంమోతతో మేల్కాంచి కంఠస్థ పద్యాలు కలకంఠంతో పఠించే స్వర్ణలత కంఠం తనకు మేలుకొలుపులు పాడినట్లై నిద్రాదేవీ బాహులతాపంజరం నుండి ఒక్కుదుటునా దులుపుకొనిలేచి ముఖప్రక్షాళనం కావించి చదువుతో పడేవాడు తను.

చౌదరికి విద్యార్థులందరూ ఒకెత్తు తనంటే ఒకెత్తు. భావిజీవితంలో మంచి అభివృద్ధి సంతరించుకొనగలడని తనపై చౌదరికో గట్టినమ్మకముండేది

పంతులుగారి యింటిలో పంతులు, స్వర్ణలత యిరువురే ఉంటూ ఉండేవారు. బహుశ స్వర్ణలత ఆయన ఏకైక పుత్రిక కాబోలు! స్వర్ణలత కప్పుడు పదుమూడేండ్లు ఫిఫ్తుఫారం చదువుతూండేది నవయౌవన ప్రాంగణంలో అడుగు పెట్టడానికింకా ఆమెకు రెండు మూడు సంవత్సరాలు పట్టవచ్చు. అప్పట్లో లతనుగూర్చి తన కన్యమైన మనస్సు ఉండేది గాదు. ప్రోగ్రెస్‌లో—ఆమె క్లాసులో అందరికంటే ఫస్టు రావడం చాలా హుషారుగా ఉండడం . అమాయకంగాఉండే ఆ ముఖంలో ద్యోతకమయ్యే ఆ కళ్ళలోని మిలమిలలు—తొందరపాటువల్ల కలిగే ఆమె కంకణముల ఝణఝణలు చూస్తున్నా—ఆమె పట్ల తన కెంతో అభిమానం ఉట్టిపడేది అమాయకంగా హృదయం విప్పి ఏవేవో కబుర్లు మాట్లాడుతూండేది లత తనతో

శరవేగంతో దొర్లే కాలం ఒకపట్టాన నిలకడగా ఎలావుంటుంది. తాను యస్. యస్. యల్. సి. పూర్తయ్యే కాలేజిలో చేరాడు. పంతులు అప్పుడప్పుడు అగపడి సలహాలిస్తూ ఉండేవాడు. తాను కాలేజీలో చదవడంచేత పంతులు గృహానికి చదువుకోసం పోవడమనేది సంభవించలేదు. పిదప తాను బి. ఏ. పూర్తిచేసి బి. యిడి లో చేరాడు.

ట్రెయినింగ్ కాలేజీ వదలిన వెంటనే తాను సెకండరీ విద్య అభ్యసించిన పాఠశాలలోనే లెక్కలు మేష్టారుగా తనకు ఉద్యోగం లభించడం తనకో తృప్తినిచ్చింది. యువక రక్తం పొంగి పొరలే వయస్సది. తన శాయశక్తులా విద్యాబోధన గావించుకొంటూ అటు విద్యార్థిలోకంలోను, యిటు ఉపాధ్యాయ లోకంలోను మంచి కీర్తిగడించుకొన్నాడు. అప్పటికింకా రామయ్యచౌదరిపంతులు ఆ పాఠశాల్లోనే పని చేస్తూన్నాడు. కాని అవయవ పటుత్వం సడలింది. కనుచూపు తగ్గింది. కళ్ళజోడు లేందే ఏదీ చదవలేడు. ఇంక రెండు మూడు మాసాల్లో అతడు రిటైరు అవుతాడని ప్రధానోపాధ్యాయుడు అన్న సందర్భాలను పురస్కరించుకొని తన మనస్సులో దీర్ఘాలోచనలను ప్రభవింపజేసిన

రోజు అనేకం లేక పోలేదు.

పింఛన్ వగైరాలు అప్పటికిలేని బడిపంతుల ఉద్యోగంనుండి రిటైరు అయిన రామయ్యచౌదరి లత వివాహాది కార్యాలను ముగించడం తన్ను తాను పోషించుకోడం అనే ప్రయత్నాలకైనా సమర్థుడు కాజాలడనీ, అతని పి యఫ్ అప్పటికి అతనికుండే బాకీలకు సరిపోతుందని ఆలోచించేవాడు

పంతుళ్ళందరికి రామయ్యచౌదరంటే ఎంత గౌరవం అందులో తనకు అతనిపై ప్రత్యేకాభిమానం ఉండేది రిటైరు అయ్యే రోజు రానేవచ్చింది

ఘనంగా వీడ్కోలు ఇవ్వడానికి దీక్షాకంకణం కట్టుకున్న ఉపాధ్యాయుల్లో తాను ఒకడు వీడ్కోలు సభలో ఉపాధ్యాయులు విద్యార్థులు చౌదరి బోధనా పటిమపట్ల విద్యార్థులపై ఆయనకుండే ఆదరాభిమానాలు—అచంచలమైన కార్యదీక్ష—నిస్వార్థ సేవా తత్పరత—గొప్పవని ఉపన్యసించారు

విద్యార్థుల తరఫున—ఉపాధ్యాయుల తరఫున—ఎన్నో బహుమతులు కూడా వచ్చినవి చౌదరికి తాను కొందరి విద్యార్థులతో—చౌదరిగారిని వారి యింటిలో దిగబెట్టి వస్తూన్న సందర్భంలో స్వర్ణలత—పునర్దర్శన మిచ్చింది

లత మునుపటి లతగాదు అమాయకత్వంతో—జంకుకొంకూ లేకుండా మాట్లాడే లతలో యిప్పుడేదో నిండుదనం తొణికిసలాడుతోంది ముగ్ధమోహనవీక్షణాలు యితరులకు కనిపించకుండా భూమాతకేసి చూస్తోంది నిరుద్యోగి అయిన తండ్రితో లత—పాపం—ఎలా గడుపుతుందో? అన్న ఆలోచనలతో కొట్టుమిట్టాడుతూన్న హృదయంతో విద్యార్థులను పంపి తాను పంతులుగారిని అనునయిస్తూ "మేష్టరుగారూ, కొన్ని ట్యూషన్లు ఏర్పాటు చేస్తాను, చెప్పండి ఏదో నిరుద్యోగంతో బాధ పడవలసిన తరుణంలో ఏ కొద్దో వస్తే కొంత సాయంగా ఉంటుంది" అన్నాడు తను

అలాగే నాయనా యిప్పటికే నలుగురు కుర్రాళ్ళు వస్తూన్నారు ఇంకొకనలుగుర్ని చూస్తే నీ మేలు మరచిపోను" అన్నాడు పంతులు "అంత మాట అనకండి మేష్టరుగారూ ఎంత చేసినా మీ ఋణం నేను తీర్చుకోలేను చిన్నతనంలో మీ చలవ లేకుంటే నేనింతవాణ్ణయేవాణ్ణికాదు వస్తాను మేష్టారు" అని వెడుతుంటే "అప్పుడప్పుడు వస్తూండు బాబూ" అన్నాడు పంతులు

తాను పంపిన విద్యార్థులతో కలిసి ఎనిమిది మంది లోయర్‌ఫారం విద్యార్థులకు ట్యూషన్ చెప్పడం పంతులు పని సాయంత్రం—ఉదయం గణితము—ఇంగ్లీషు మొదలగు పాఠాలు చెబుతూంటాడు పంతులు వంటపనులు అవి పూర్తయ్యే విరామంగాఉంటే స్వర్ణలతగూడా విద్యార్థులకు పాఠాలు చెబుతూంటుంది. స్కూలు ఫైనలు పూర్తిచేసి సెకండరీగ్రేడు ట్రెయినింగు కూడా పూర్తి చేసింది లత

వివాహమయ్యేవరకు ఉద్యోగానికి పంపడం అంటే పంతులుకేమో పట్టలేదు అందుకని అదివరకు స్థానికసంస్థల్లో పని చేయవలసినదంటూ ఉత్తర్వు వచ్చినా ఖాతరుచేయలేదు పంతులు

వారాని కోమారో, రెండుమార్లో వస్తూ పంతులు యోగ క్షేమాలు విచారించుకోడం విధిగా

ఆమె వాల్గన్నులు ఎగుపెక్కి కన్నీరుధారలుగా కారుతుంటే పయటతో తుడుచుకుంటూ తనకోసం నిరీక్షిసాగేది. ఒకవేళ తను వస్తే మాత్రం ఆ ముగ్ధ ఏమని తన పెదాలు విప్పి చెబుతుంది. ఇవి రావు ఆలోచనలు. పంతులు చెప్పిన ఆమె కథ...

ర్థ్నయించుకొన్నాడు, తను మునుపటిలాగ ఎక్కువ చనువుగా మాట్లాడదు లత కానీ ఆమె కన్నులు కృతజ్ఞతాపూర్వకమైన దృక్కులతో నిండిపోతూంటాయి ముసలితనంలో తన తండ్రికి, ఇల్లు గడవడానికి కావలసిన సదుపాయాలు—తనకేమీ సంబంధం లేని మనిషి అయినా అనిర్వ్యాజంగా ఉపకారంచేసే తనపట్ల లత కెంతో అభిమానం! ఆ మాటకొస్తే తనలోఉన్న ఇన్ని ఉదార గుణాలకు తోడు తాను లతకు బాల్యమిత్రుడూను ఆ సంగతి ఆమె కాదన్నా ఆమెహృదయం ఒప్పుకోదు ఇంచుకపాటు బద్ధకంతో ఉండినా తాను అధికారం వహించి చదవమని తనను దబాయించేది లత ఏవో కబుర్లాడేవారు పంతులు సమీపంలో లేకుంటే ఆనాడు పంతుల రాక పసిగట్టారు కబుర్లేమౌతాయో చల్లగా మెల్లగా చదువులో పడేవారు తలచుకొంటూంటే బాల్య స్మృతులు ఒకదానివెంబడి ఒకటి మెదడులో దొర్లిపోతూన్నాయి అవకాశం దొరికితే కబుర్లేకాదు, దాగుడుమూతలు మొదలుకొని కేరంబోర్డు వరకు ప్రాధునాతన క్రీడలలో నిమగ్నుల య్యేవారు

చనువుగా 'రావూ' అని పిలిచేది లత అప్పుడు వికసించని మొగ్గ ఇప్పుడు వికసించి పరిమళాలను నానాదిశలకు వ్యాపింపజేసి ఆకర్షణపత్రాలలో కన్నులకు విందుగొలిపే నందనోద్యానంలోని పారిజాతం!

పారిజాతాలు ఇలాతలంలో ఎలా ఉంటాయి? అవి దేవేంద్రుని నందనోద్యానవనంలో ఉంటాయట సత్యాధవుడు దాన్ని తన ప్రేయసికి అర్పించాడని ముక్కుతిమ్మన్న ముద్దుముద్దుగానే చెప్పాడట

ఆ దేవలోక! అతిలోక సౌందర్య పుష్పరాజం—ఇలాతలానికి ప్రభవిస్తే ఆసుమాన్ని ఆఘ్రాణించడానికి ఏ మానిసి యిష్టపడడు? తాను లోలోపల లతా అనే పుష్పరాజాన్ని తన స్వంతం చేసుకొంటే ఈ ఆలోచనంతాలూకుజిజ్ఞాసతోసతమతమవుతూ—పంతులు చిన్ననాటి గురుదేవుడు ఆయనతో ఈ ప్రస్తావన ఎత్తే ధైర్యము తనకులేదు ఆయన ఏమనుకుంటాడో అని దీర్ఘ నిశ్వాసాలు వదలుతూండేవా డతను

పంతులు ఇంటికి వచ్చినప్పుడు పరమానందంతోవుండే తాను, దీర్ఘాలోచనలతో నిండిన హృదయంతో లత తనది కాకుండా పోతుందేమోనన్న ఆలోచనతోఉన్న తన్ను గమనించి లత "ఏమండీ మరీ క్రుంగిపోతూన్నారు. సుస్తీగా ఉందా" అని ఎంతో ఆప్యాయతతో పలకరించేది లత

'బాగానేఉంది లతా మనస్సులో ఏమో వెడతెగని ఆలోచనలు—చింతలూ" అని తానంటే "ఏమిటి ఆ చింతలు ఆలోచనలు—మరి నాతో చెప్పరానివైతే పోనీలెండి" అనేది లత "అలాంటిదేమీలేదు — కాని చెప్పడానికేం మరి యిది సమయం కాదేమో!" తాను సంకోచిస్తే "పోనీలెండి" అని నిస్పృహను కనుపరచింది లత లతా హృదయం నిర్లిప్తతతో నిండిపోయింది పంతులు రాకతో తమ సంభాషణకు ఫుల్‌స్టాప్ పడింది "ఏం నాయనా? రామారావూ అంతా కుశలమేనా" అన్న పలుకులకు "కుశలమే పంతులుగారూ" అంటూంటే లత ఏమో ఏదో చింతలతో ఆయాసంగా ఉన్నట్టున్నారు నాన్నా, కారణం చెప్పడంలేదు ఏదో పాపం " అని వంటగదిలోనికి వెళ్ళి తన పనుల్లో లీనమైయింది లత

"ఏం రామారావు—ఏమిటీ చింతలు వంతలు నాతో చెప్పు నాయనా" అని పంతులంటే "ఏమీలేదు పంతులూ ఏదో అలవుంటే లతా లలా అనుకొన్నది మరేమీలేదు" అసలు విషయం దాచేస్తూ జవాబు చెప్పాడుతను "రా నాయనా నీతో కొంత మాట్లాడాలి అని చేతి కర్ర తీసుకొని అంగవస్త్రం సరిగా సంతరించుకొని తనతో మెల్లగా సమీపంలోవుండే ఏటిలోనికి వెళ్ళి ఇసుక తిన్నెపై ఆసీనుడయ్యాడు పంతులు. తాను సమీపాన్నే కూర్చున్నాడు సూర్యుడు క్రుంకడానికింకా రెండు గంటలు పట్టవచ్చు

"నాయనా రామారావు ఒక్క విషయం నీకు నాకు ఆప్తుడవు బిడ్డలాంటివాడవు ఈ వృద్ధాప్యంలో నాకెంతో సహాయంగా ఉంటున్నావు ఆప్తులమధ్య రహస్యమంటూ ఏమీ ఉండరాదు రహస్యం అంటూ వుంటే అది ఆత్మీయతకు అఘాతంలాంటిది నేను నీకు ఒక వింత కథను చెప్పబోతూన్నాను కథ అంటే అసలు కల్పితంకాదు జీవితం అనే ఒడిదుడుకుల్లో యథార్థంగా భాసించిన పతితమానవ గాథ అది ఆశ్చర్యంతో, నిశ్చల నిర్నిమేషుడై పంతులుగారి మోము అవలోకిస్తూ "చెప్పండి పంతులుగారు" అన్నాడు తను

దాదాపు పదకొండు సంవత్సరాలకు పూర్వం—అదొక పల్లెటూరులో ఏకోపాధ్యాయుడుగా పని చేస్తూండే రోజులు అప్పటికి నాకు నా అనే వాళ్లెవరు లేరు

అప్పటికే నా భార్య అరవింద అంతరించి ఏణ్ణర్థం గడచింది అదేమి ఖర్మమోగాని, దాదాపు పది సంవత్సరాల తన దాంపత్యజీవితంలో—ఒక బిడ్డనైనా ప్రసాదించలేదు భగవానుడు తుదకు ఎన్నో పుణ్యక్షేత్రాలు అన్నీ సేవించి విసుగెత్తింది ఆ నిరాశతోనే అరవింద మంచంపట్టి నిజంగానే జబ్బు తెచ్చుకొన్నది జీవితయానంలో పడవకు చుక్కాని తెగింది జ్వరము తీండ్రించింది డాక్టరుగారు చేయవలసిందంతా చేశారు తుదకు ఒకనాటి అర్ధరాత్రి నా జీవితాని కిక ఒకటే అమావాశ్యగా శాశ్వతంగా కన్ను మూసింది అరవింద! జాయాదుఃఖంతో

కుంగి కృశించిన నేను ఆ ఊళ్లో ఉండడం అనేది పరిపడక క్రొత్తగా ఆ పర్లెటూరు ఏకోపాధ్యాయ పాఠశాలకు మార్పు చేయించుకున్నాను రాత్రుల్లో వయోజనులు దాదాపు యిరవై మంది నావద్ద చదువుకొంటూ ఉండేవారు పగటి పాఠశాలతోపాటు రాత్రి పాఠశాల కూడా జరిపి ఆ గ్రామంలో నాలుగక్షరాలు నలుగురికి నేర్పాలని నా ఆశయం ఆ వయోజనులలో ఓబన్న అనే హరిజనుడు వుండేవాడు నిడుపాటి మనిషి! కొంచెం మెల్లకన్నుగా ఉండడంచేత గుడ్డి ఓబన్న అని ఆ ప్రాంతంవాళ్ళు అంటారు కాని ఆ మాత్రానికి అతనికి గ్రుడ్డి యేమీలేదు అతనికి భార్యా వియోగం కలిగి ఆరు నెలలౌతూంది. అతనికి ఏడు సంవత్సరాల ఆడుబిడ్డ ఒకటి పది సంవత్సరాల ఆడుబిడ్డ మంొకతి ఉండేవారు అతని చిన్న బిడ్డ బాగా ఎర్రగా బొద్దుగా చూడ ముచ్చటేస్తూ ఉండేది ఆ బిడ్డకు ఎర్రబిడ్డ అని పేరెట్టాడు పెద్దబిడ్డకు 'పెద్దబిడ్డ' అని పేరెట్టాడు, ఊరిలోని ఆవులను తోలుకొని మేపుకు రావడం—పెద్ద బిడ్డ పని పెద్ద బిడ్డతోటే ఎర్రబిడ్డా ఒక్కో రోజు వెళుతూండేది నరసింహులు రెడ్డిగారింట పాలేరుగా ఉంటూ జీవనం గడిపేవాడు ఓబన్న

స్వర్ణలత

రాత్రుల్లో యధోచితంగా నేర్పే విద్యతోబాటు అస్పృశ్యతానివారణ — జాతీయభావం మున్నగువాటిని గూర్చి, వార్తలనుగూర్చి వారికి తెలిపి వారి బిడ్డలను పగటిపూట బడికి తప్పక పంపవలెనని-అందులో హరిజనులకు కొన్నివసతులు ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పేవాడిని

ఒకనాడు విద్యార్థులతో రెండు మైళ్ళు దూరములోఉన్న గుట్టకు విహారమునకు పోతిమి బాలురు బాలికలు బారులుబారులుగా కొండ ఎక్కి దృశ్యాలు చూస్తూన్నారు అక్కడక్కడా ఆవులు మేస్తున్నాయి

పెద్దబిడ్డ పశువులను మేపుతూ పావ్వాకు కట్టెలువక్క — ఎండాకు ఒక రాత్తో నలగొట్టి దవడలో ఉంచుకొంటూ ఎర్రబిడ్డ నోటిలోను కొంచం పెట్టింది బాల బాలికలు వారినిచూచి హేళన చేస్తున్నారు ఎవడో కొంటె బాలుడు "పావ్వాక్కట్టే" అని యెర్రబిడ్డను వ్యంగ్యంగా సంబోధిస్తూన్నాడు. అందరిని మందలించి వాళ్ళను రమ్మని మేము తెచ్చుకొన్న అల్పాహారాల్లో కొంత వారి కిప్పించాము విజ్ఞానం లేనిదానివల్ల చిన్నబిడ్డ అప్పుడే ధూమ్రపత్ర కాష్టాన్నాస్వాదించడం జరుగుతూన్నదని మందలించి "ఎర్రబిడ్డా చదువుకోను బడికి వస్తావా?" అని అడిగిన ప్రశ్నకు 'ఊ' అంటూ తలూడించింది "దానివాటలకేం అయ్యగోరూ మా ఓళ్ళు పలకా బలపం తేరు" అన్నది, పెద్దబిడ్డ "అవన్నీ మేమే యిస్తామనుకో అప్పుడు" "ఏమో బాబూ మా అయ్యోణ్ణి అడగండి! అయ్యగోరూ" అనింది పెద్దబిడ్డ

విహారయాత్రనుండి తిరిచి వచ్చిన మరుదినం ఓబన్నను పిలిపించి 'పలకా బలపం నేనే కొనిపెడతాను ఎర్రబిడ్డని బడికి పంపు" అన్నాను

"ఎంత మంచోరు మీరు పంతులూ" అంటూ ఎర్రబిడ్డను తీసుకొని వచ్చేడు


చూడు ఓబన్నా ఎర్రబిడ్డ అనే పేరు యేం బాగా లేదు ఈ బిడ్డ బంగారు తీగలాగా వుంది. కాబట్టి స్వర్ణలత అని పేరుపెడుతూన్నాను ... అలాగే రిజిష్టరులో వ్రాసుకొంటూన్నాను 'ఏమో బాబు ఆలాంటి పేర్లు మాకు తిరగవు" "పోనీ తిరక్కపోతే లత అనన్నా పిలువు" అన్నాను

పాలేరువెధవకు పాఠాలు చెప్పడమేగాక,

(45-వ పేజీ చూడండి)

ఎప్పుడూ ఇంతే — 88

శంకర్





దైవజ్ఞ పోతూరి శ్రీరామమూర్తి

21-6-1961 బుధవారము మొదలు
27-6-1961 మంగళవారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

స్నేహితులతో మాట్లాడేసమయంలో ఆరంభంలోనే నిరుత్సాహకరమైన సమాధానం వస్తుంది గతవారంకన్నా దేహశ్రమ తగ్గుతుంది అధికారుల స్నేహంవల్ల మీ అంతస్తు క్రమంగా పెరుగుతుంది ఆదాయవృద్ధి నిమిత్తం చేసిన ప్రయత్నాలు పూర్తిగా ఫలించక పోవచ్చు. కాని గౌరవము, మామూలుగా రావలసిన ఫలితము వీటికి లోపం రాదు విలువగల వస్తువులు కొనే సందర్భాలలో పొరపాట్లు జరిగే అవకాశా లున్నవి వృత్తిలో మీ ధర్మాన్ని నిర్వర్తించుకుని పైవారి ఆదరాభిమానాలు పొందగలుగుతారు వారం ఆరంభంలో నరములయందు బాధ, ఆహారమునందు అయిష్టత కనుపించి క్రమంగా తగ్గుతుంది వ్యవహారరంగంలో ప్రత్యర్థుల పోటీ అధికంగా ఉంటుంది మొత్తంమీద ఈ సమయంలో పట్టుదలతో మీ మాటను చెల్లించుకో గలుగుతారు. 21, 22 లలో కుటుంబంలో శుభకార్యాలు, అకస్మాద్ధనప్రాప్తి.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీ క్రింద పనిచేసేవారు మీ ఎదురుగా పొరపొట్లు చేస్తున్నా మందలించలేకపోతారు ఆదాయంకొరత ఉండదు. ఇతరుల వద్దనుంచి రావలసిన ధనం సక్రమంగా వస్తుంది మీ నిత్య వ్యవహారాలు నిర్వహించటంలో శ్రద్ధ, చురుకుదనము చూపలేకపోతారు బంధుమిత్రుల మాటలలోని అంతర్యాన్ని గ్రహించకుండా పనులలో ప్రవేశించతగిన సమయం కాదు ఇంతకు ముందు కన్నా దేహ సౌఖ్యం బాగుంటుంది క్రమంగా కలహసూచనలు, భయము తగ్గుతవి. సాటివారివల్ల అనుకూలత, ఆదరణ లభిస్తవి పెద్దమనుష్యులతో చెప్పిన మాటను సకాలంలో జరుపుకొనటం కష్టంగా తోస్తుంది. వారాంతంలో తలవని తలంపుగా ఖర్చులు తగులుతవి. కుటుంబంలో అభిప్రాయ భేదాలు రాగల సమయం. 21, 22 తేదులలో సంఘంలో గౌరవం, వృత్తికి సంబంధించిన ప్రయాణాలు, స్వల్ప ఆదాయం

* * *

మిధునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

డబ్బు ఖర్చు చేసుకొని అనవసరంగా మాట పడవలసిన సమయం మధ్యవారివల్ల కలహాలు రేగుతూ ఉంటవి వ్యవహారరంగంలో దర్పంతో నిలబడ గలుగుతారు. పెద్ద మనుష్యులతో అనుకున్న ప్రకారం సమావేశం జరుగుతుంది ప్రస్తుతం కొంతకాలం , వరకు ధర్మకార్యాలు, పరోపకారము మొదలయినవాటియందు విసుగుదల తోస్తుంది కార్యభారం అధికమైన కొద్దీ పట్టుదల అధిక మవుతుంది అనుకోకుండా వచ్చిన వార్తలు తాత్కాలికంగా మనస్సుకు చికాకును కలిగించినా నిబ్బరంతో మీ కార్యక్రమాలను సాగించ గలుగుతారు ప్రయాణాలలో సుఖము, ఫలితము కూడా పొందగలుగుతారు ఈ సమయంలో అప్పులు ఈయటం మంచిదికాదు 23, 24 లలో మాట చలామణి, గౌరవప్రాప్తి, శుభకార్యాలు

గ్రహస్థితి

మేషంలో శుక్రుడు, మిధునంలో సూర్య బుధులు, సింహంలో అంగారక, రాహువులు, మకరంలో గురు శనులు, కుంభంలో కేతువు, కన్య, తుల వృశ్చికాలలో చంద్రుడు

* * *

కర్కాటకం :

వృత్తి ఉద్యోగాలలో మీ స్థితి బాగుంటుంది. అధికారులవల్ల గౌరవం, ధనలాభం బాగుంటవి. ఈ సమయంలో సాహసకార్యాలవల్ల ధననష్టం కలిగే అవకాశా లున్నవి. ఇతరుల బలవంతముతో ఒప్పుకున్న బాధ్యతలు నెరవేర్చలేక పోతారు. వినోద కార్యక్రమాలతో కొంతవరకు మనశ్శాంతి లభిస్తుంది. కుటుంబంలో అభిప్రాయ భేదాలు వస్తూ ఉంటవి అనుకున్న పనులు చాలావరకు సందిగ్ధంగా నిలచిపోయే అవకాశా లున్నవి దూరమందున్న బంధుమిత్రులవద్దనుంచి లాభ వార్తలు తెలుస్తవి శుభకార్యాల నిమిత్తం ధన వ్యయం అవుతుంది కలహ ప్రసంగాలలో ముందు ఆలోచన, సమయానుకూలత అవసరం ముఖస్తుతి మాటలను నమ్ముకొనవద్దు 26, 27 లలో ఇతరులమీద ఆధారపడిన పనులలో చిక్కులు, అందుకొనబోయే ఫలితానికి ఆటంకాలు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈ వారం గ్రహస్థితి చాలా అనుకూలంగా ఉన్నది మనోధైర్యంతో శత్రువులను ఎదుర్కొన గలుగుతారు. వృత్తిలో అదృష్టం కలసి వస్తుంది. నౌకరులద్వారా అనుకున్న ప్రకారం పనులు జరుపుకో గలుగుతారు రాజకీయాలలో వాతావరణం మీరు అనుకున్నంత సుముఖంగా కనుపించదు. వృధాఖర్చులు పెరుగుతవి విలాస వస్తువులు మొదలయినవి కొనే సందర్భాలలో అవతలివారివల్ల మోసం జరుగకుండా చూచుకొనండి మీ మాటను కాదన్నవారికే తిరిగి మీరు సహాయం చేయవలసి వస్తుంది కుటుంబంలోనివారి ఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండవలసిన సమయం వృత్తి ఉద్యోగాలలో పైవారికి సంతృప్తికరంగా నడుచుకో గలుగుతారు ఈ సమయంలో మీరు వ్రాసే ఉత్తరాలవల్ల ప్రయోజనం తక్కువ 26, 27 లలో బంధు విరోధం అసంతృప్తికరమైన పనులు.

* * *

కన్య :

ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ఒకప్రక్కనుంచి ఆదాయం పెరుగుతూ ఉంటుంది కాని, మరోప్రక్క ఉపయోగంలేని ఖర్చులు చేస్తూ ఉంటారు ఇతరులకార్యభారం మీ పనులకు ఆటంకం అవుతుంది మొత్తంమీద సామర్థ్యంతో మీ మంచితనాన్ని నిలుపుకో గలుగుతారు అప్పులు చేయవలసిన పరిస్థితి ఏర్పడవచ్చు కాని, ముందుజాగ్రత్తవల్ల చల్లగా తప్పించుకో గలుగుతారు కలహాలు మాత్రం తప్పవు వ్యవహారరంగంలో మీ మాటకు విలువ కలుగుతుంది శుభకార్యాలు జయప్రదంగా నిర్వహించగలుగుతారు అవతలివారివల్ల గౌరవం పొందటానికి ముందుగా మీరు ఆడంబరాన్ని ప్రదర్శించుకొనవలసి వస్తుంది వ్యాపార వ్యవహారాలలో

తొందరపడతగిన సమయం కాదు నిబ్బరంతో కార్యం సాధించుకోవలసి ఉంటుంది 21, 22 లలో ధర్మకార్యాలు, వృత్తిలో లాభవార్తలు

* * *

తుల :

(చిత్తి 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ప్రతి చిన్న విషయంలోను ఆలోచనలు అధికం, శ్రమపడతారు కాని, ఆదాయం అందే సమయంలో ఆటంకాలు వస్తూఉండటంవల్ల మన శ్శాంతి లోపిస్తుంది ఇంతకుముందు సహాయం చేస్తామన్నవారు తప్పుకొనటంవల్ల క్రొత్త మనుష్యులతో సంప్రదించవలసి వస్తుంది ప్రయాణాలు చేస్తారు వ్యవహారరంగంలో చిక్కులు తొలగిపోయి నిర్ణయంగా ఒక మార్గాన్ని అనుసరించ గలుగుతారు పిల్లల మూలంగా ఆనందము, సుఖము లభిస్తవి వారం రెండవ భాగంలో మీకు రావలసిన ధనం సక్రమంగా లభిస్తుంది ఉష్ణ ప్రకోపంవల్ల అనారోగ్యం చేస్తుంది సంఘంలో గౌరవం పెరుగుతుంది స్నేహితుల వద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి ఏవని చేదా మనుకున్నా విసుగుదల తోస్తూ ఉంటుంది 26, 27 లలో కుటుంబంలో చికాకులు, తొందరపడి చేసిన పనులలో నష్ట కష్టాలు

* * *

వృశ్చికం :

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

సమయంకోసం ఎదురుచూస్తూ బెట్టుసరిగా ఉండ కొవలసిన సమయం మిమ్మలను అపహాస్యం చేయటానికి ఎదురుచూచేవారు ఉంటారు వృత్తి ఉద్యోగాలలో జాగ్రత్తగా మీ మాటను చెల్లించు కుంటున్నా పోటీని ఎదుర్కొనటం శ్రమగా తోస్తుంది కుటుంబవాతావరణంలో కొంతవరకు ప్రశాంతత లభిస్తుంది అయితే ఖర్చు తగ్గించుకొనటానికి ప్రయత్నించటం అవసరం వ్యవహారరంగంలో ప్రతికూల వాతావరణం తొలగిపోతుంది కీర్తి ప్రతిష్ఠలకు ప్రాకులాడటంవల్ల మీ అంతట మీరే చిక్కులను తెచ్చుకొన్నట్లుగా ఉంటుంది సాధ్యమైనంతవరకు విశ్రాంతిగా ఉండటానికి ప్రయత్నించండి 23, 24 తేదులలో ప్రతిబంధకాలు, దండగ ఖర్చులు

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

ఏ విషయాన్నీ లెక్కచేయకుండా లభించిన అవకాశాలను ఉపయోగించుకుని పైకి రాగలుగుతారు అసూయాపరులు మిమ్మలనుగురించి రకరకాలుగా ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తుంది డబ్బుకు ఇబ్బంది ఉండదు కాని, చాల విశేషంగా వస్తుందని ఎదురు చూడతగిన సమయం మాత్రం కాదు శుభవార్తలు, లాభవార్తలు వస్తూఉంటవి ఇతరుల వ్యవహారాలలో మీ బాధ్యత కొంతవరకు పెరగవచ్చు కుటుంబ విషయాలలో మీ అభిప్రాయాలకు విలువ కనిపిస్తుంది సంగీత సాహిత్యాదులయందు ఉత్సాహము, అందుకు సంబంధించిన కార్యక్రమాలలో పాల్గొనటము జరుగుతవి వారాంతంలో జరిగే ఖర్చులు నిరుపయోగంగా [illegible]

తారు 26, 27 లలో సంచారము, యత్నించిన పనులలో శ్రమ, అనారోగ్య సూచనలు

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

ఇటు కుటుంబంలోను, అటు వృత్తికి సంబంధించిన పనులలో మీ ఆలోచనలకు సరియైన ప్రయోజనం లభిస్తుంది ప్రయాణాలు సాగగల అవకాశా లున్నవి మిమ్మలను తేలికగా చూచే వారికి తగినట్లు, సరియైన సమాధానం చెప్పగలుగుతారు దూరమందున్న స్నేహితులవద్ద నుంచి లాభవార్తలు తెలుస్తవి అకస్మాత్తుగా ఖర్చులు పెరగగల అవకాశా లున్నవి ఇంతకు ముందు మీరు ఎవరి మాటను మన్నిస్తున్నారో వారితోనే నిర్మొహమాటంగా మాట్లాడవలసి వస్తుంది విందులు, వినోదాలు మొదలయిన వాటితో కాలం నెమ్మదిగా జరుగుతుంది కోర్టు కచేరీలలో వివాదం కనుపించినా అనుకూలత ఉంటుంది బంధువుల రాకపోకలవల్ల ఖర్చులు పెరిగినా ఉత్సాహము, ధైర్యము బాగుంటవి వారాంతంలో కష్టవార్తలు తెలుస్తవి అకస్మాత్తుగా కోపము, ఉద్రేకము రాగల సూచన లున్నవి 23, 24 తేదులలో ప్రయాణాలు, వృత్తిలో శ్రమకు తగిన లాభము

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

శ్రమ పూర్తిగా ఉంటుంది కాని, ఆరంభించిన పనులు విరమించటానికి వీలుకాదు కలహ ప్రసంగాలు వస్తూఉంటవి యుక్తితో ముందుకు పోవటానికి ప్రయత్నిస్తారు కాని, శత్రుబాధ అధికంగా ఉంటుంది వృత్తిలో మీవల్ల జరుగవలసిన కార్యక్రమాలు అధిక మవుతవి ఒకరిద్దరు స్నేహితులు మాత్రం మీకు అన్ని విధాలా అండగా నిలుస్తారు మంచివారి సలహా లభిస్తుంది మీవద్దనుంచి ధనసహాయం ఎదురు చూచేవారు అధిక మవుతారు వారం రెండవ భాగంలో విద్యావంతుల సహాయం లభిస్తుంది పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది ఇంతకు ముందు చేసిన పనులవల్ల ప్రస్తుతం కొంత వరకు ఉపయోగం కనుపిస్తుంది. శుభ సంబంధమైన ఖర్చులు పెరుగుతవి. 23, 24 లలో అధికారులతోపరిచయం, ధర్మకార్యబాధ్యతలుఅధికం


మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్రీ, రేవతి)

చీకటిలోనుంచి అప్పుడే వెలుతురులోనికి వచ్చినవారి మనస్సు ఎలా ఉంటుందో ప్రస్తుతం మీ స్థితి కూడా అదేవిధంగా ఉంటుంది వృత్తి వ్యాపారాలలో మిమ్మలను ముందుకు పోకుండా వేధిస్తున్న ప్రతిబంధకాలు పూర్తిగా తొలగిపోతవి పెద్దమనుష్యుల మాట సహాయం లభిస్తుంది నౌకరులు మొదలయిన వారివల్ల మీ ప్రయత్నాలు సకాలంలో ఫలిస్తవి ముందు ముందు మీ అంతస్థు పెరగగల సూచనలు ఈ తరుణంలో బాగా కనుపిస్తవి సందేహాలు తొలగించుకొని ధైర్యంతో నిలబడటం అవసరం ఆదాయం మామూలుగా ఉంటుంది బంధువులు మిమ్మలను గౌరవిస్తారు కోర్టు కచేరీలలో నిదానంగా అనుకూలత లభిస్తుంది ఆహారవిహారాలలో జాగ్రత్త ఉండి ఆరోగ్యం కాపాడుకొనటం అవసరం ప్రయాణాలు చేస్తారు కాని, ప్రయోజనం సాధారణం 21, 22 లలో బంధువుల రాక, దైవకార్యాలు, నూతన కార్యక్రమాలు ★

ఈవారము ధరలు

బంగారు ధర గతవారం కన్నా కొద్దిగా తగ్గి మరల కొంచెం అధికంగా పెరుగుతుంది వెండి ధర కొంచెం పెరుగుతుంది పసుపు ధరలో మందీ సూచన లున్నవి నూలు ధర నికడగా ఉంటుంది వేరుశనగ పప్పుధర తాత్కాలికంగా మందీ వస్తుంది నూనె ధరలో పెద్ద మార్పులు ఏమీ ఉండవు నూవులనూనె ధరలో కొద్ది మందీ కనుపిస్తుంది మిర్చికి కొద్ది గిరాకీ తగులుతుంది కందుల ధరలో పెరుగుదల వచ్చి వారాంతంలో మందీ వస్తుంది మినుముల ధరలో అకస్మాత్తుగా పెరుగుదల రావచ్చు



చిత్రకారిణి. డి. సులోధరాణి (హైదరాబాదు)

"ఎమ్మి రాఘవయ్య బి. ఏ. —సూపరిం టెండెంటు(పోలీస్ అర్డిడి) అని చక్కగా పెయింటు వెయ్యబడ్డ బోర్డు తాలూకు గేటు దగ్గర ఆగిపోయారు మిత్రద్వయం.

—ఇల్లు చూట్టానికి అధునాతనంగావుంది. వరండాలో సోఫాసెట్టు కొట్టొచ్చినట్టుంది గేటులోపల క్రోటన్సు ముచ్చటగా వుంది. సాయంత్రం నాలుగున్నర ప్రాంతాలు. ఆ యింటి రేడియోనుంచి "ఏలి మేఘాలలో......గాలి కెరటాలలో" చక్కటి తెలుగు పాట ప్రసార మవుతోంది.

"వూ......ఇకవెళ్ళు. వాతావరణం బాగుంది" అన్నాడు గుర్నాధం.

"వెళ్ళమంటావా?" పార్వతీశానికి గుండెల్లో భయం లబ్‌డబ్ రొద చేస్తోంది. వేలితో యిస్త్రీ చేసిన కాల్రు రపరపలాడుతోంది.

"ఇంతదూరమూవచ్చి యింకా అడుగుతావేరా! వెళ్ళక" భుజం తట్టుకు తోశాడు గుర్నాధం. ఆ వూపుకు గేటుమీదపడబోయి తమాయించుకొని విల బడ్డాడు పార్వతీశం. మళ్ళీ ఒకసారి గుర్నాధం



ఉషారాణి చూపు తిన్న
విసురుగా పరానకి వచ్చి ఆ
హృదయంలో "ఖస్సు
దిగింది. తియ్యటి బాధ
అతని హృదయం అబ్బా అ
ఆమె వెళ్ళిపోయిన తరువా

"ఆదివిష్ణు"

వైపు బిక్కు బిక్కుమంటూ తప్పదన్నట్టు చూశాడు గుర్నాథం కళ్ళెర్ర చేశాడు. 'వెళ్ళక పోతే కాళ్ళిరిగదంతా' నన్న సందేశం ఎరుపెక్కిన కళ్ళ ద్వారా పంపాడు.

ఎక్కడ్నుంచో తెచ్చుకున్న ధైర్యంతో గుండె పడకు బ్రేకువేసి గేటు తెరిచాడు పార్వతీశం. దేవుళ్ళందర్నీ పేరు పేరునా తలచుకొంటూ మెల్లెక్కుతున్నాడు. చివరి మెట్టెక్కబోయేంతలో లోప లున్న కుక్క 'భౌ' మని పలకరించింది. అంతే—

ఒక్కదూకులో హౌరామెయిల్లా రయ్యిని వెనక్కు పరుగెత్తి గుర్నాధాన్ని గట్టిగా వాటేసు కొన్నాడు పార్వతీశం. అతని స్థితికి జాలి చెందిన గుర్నాధం పార్వతీశం భుజంతట్టి ధైర్యం చెప్పాడు. "వెధవ కుక్కలకే భయపడితే లాభం లేదురా అబ్బీ!" హెచ్చరించాడు.

"కుక్కలంటే నాకు భయంరా" నీరసంగా జవాబిచ్చాడు.

"అయితే పద నీ వెనకాల నేనూ వస్తా" నంటూ పార్వతీశాన్ని అనుసరించాడు గుర్నాధం. ఇద్దరూ గుమ్మం చేరుకున్న తర్వాత

"ఏవండీ!"—అనే మాటని పదిసార్లు లోపల రిహార్సిల్సు వేసుకొని, ఎలా అంటే సరిపోతుందో చూచుకొని—ఆ ముక్క నిమిషం తర్వాత అన్నాడు పార్వతీశం. మళ్ళీ కుక్క 'భౌ' మంది. మాట పూర్తయింది కాబట్టి సరిపోయిందిగాని లేకపోతే యిప్పుడు చలిజ్వరంలాంటి వణుకు మాటకు కూడా పట్టుకుంటె ఏమైవుండేది?

"ఎవరూ" అంటూ, చేతి గాజులు గలగల మంటూండగా బయటకొచ్చారు.



పార్వతీశం గబుక్కున తలవంచుకొని (ఆమెని చూట్టానికి ధైర్యం చాల్లేదు) రాత్రి కంఠతా పట్టిన నాలుగు ముక్కలూ దంచేస్తున్నాడు. "ఇన్నాళ్ళూ మన అభిమానం చూరగొన్న శ్రీ మణి విశ్వనాథంగారు మరోచోట ఉద్యోగం లభించటం వల్ల మనల్నందర్నీ వదలి వెళ్ళిపోతున్నారని మనకంద రికీ తెలుసు. మనకందరికీ తెలుసు....మనందరికీ తెలుసు. (సరిగ్గా యిక్కడె ఆగిపోయాడు. తర్వాత ముక్క గుర్తుకురాక యిబ్బందిపడి, స్వంత మాట లుపయోగించటానికి చేతగాక భయపడి, ఇన్విటే షన్ చేతిలో పెట్టటం లాంటిది చెయ్యాలంటే వణుకుపడి ఇలా చాలా 'పడి'లూ పడుతున్నాడు పార్వ తీశం) వచ్చినావిడ ఫక్కుమని నవ్వేసేసరికి చచ్చి పట్టు ఫీలయ్యాడు. వచ్చినావిడ అన్నారు.

"మీ రొచ్చింది అమ్మాయి కోసమా" మాటా జేది 'అమ్మాయి' కాదేమోనన్న అనుమానంతో తలెత్తిచూశాడు పార్వతీశం. అమ్మాయి 'అమ్మ' గారని తెలియంగానే సిగ్గుతో తలదించాడు.

పార్వతీశం అవస్థ చూచిన గుర్నాధం మాటా డక తప్పిందికాదు. "మా లెక్చరర్‌గార్కి మరొక ఉద్యోగం దొరికిందండి. ఆయనవెళ్ళిపోతున్నారు. మా క్లాసంతా ఆయనకు 'సెండాఫ్ పార్టీ యివ్వాలని నిశ్చయించుకొన్నాం. ఉషారాణిగారికి యిన్విటేషను యివ్వటానికి వచ్చాం"

"అలాగా నాయనా! అమ్మాయ్ వాళ్ళ చిన్నాన్న గారింటికి వెళ్ళింది. రేపో ఎల్లుండో వస్తుంది"

"పోనీలెండి. వచ్చింతర్వాత యీ కార్డు యివ్వం డి" అంటూ పార్వతీశం తాలూకు శిలాప్రతిమ మంచి కార్డుతీసి ఆమెకిచ్చాడు గుర్నాధం. ఇచ్చిం తర్వాతవస్తామని సెలవుతీసుకొని బయటుపడ్డారు మిత్రులు.

కొంతదూరం నడిచారు. మాటల్లేళ్ళు యిద్దరి మధ్య.

"ఛీ. ఛీ. నువ్వు అబ్బాయివికావురా" ఉన్న ట్టుండి గుర్నాధం యీసడింపుగా అన్నాడు. పార్వ తీశం మారుమాటాడకుండా నడుస్తున్నాడు.

"వెధవ సిగ్గూ నువ్వూను. ఆవిడేమన్నా కొరుక్కుతింటుందా! సరిగ్గా మాట్లాడితే నీనోటి ముత్యాలు రాలిపోతాయా! ఎంత అవమానం! ఎంత అవమానం!" గుర్నాధానికి ఎంత అవమానం జరక్కపోతే యింతగా ఫీలవుతాడు. "పైగా ఉషా రాణిని ప్రేమిస్తున్నానని దీర్ఘాలు తీస్తావ్. ఇలా

గైతే నీ ప్రేమ నడిగంగలో కలిసినట్టే" గుర్నాధం తీసుక్కున్నాడు.

"మరి నన్నేం చెయ్యమంటావురా! ఆ వెధవ కుక్క మొదటగానే హడలుగొట్టేసిందాయె" పార్వతీశం తగ్గుస్థాయిలో సంజాయిషీ చెప్పకొన్నాడు.

"ఏడ్వలేకపోయావ్—"

"ఆ......అంతపనీ జరిగేదే. నువ్వు గనక సమయానికి మాటందుకోకపోతే బావురుమని యేడ్చే వాణ్ణి" గుర్నాధాన్ని 'కూల్' చెయ్యటం మొదలెట్టాడు. "అలాపోయి కాఫీ తాగొద్దాంరా!" ఇప్పుడొద్దన్నా రెక్కపట్టుకు లాక్కుపోయాడు గుర్నాధాన్ని.

కాఫీ తాగి పార్కులో కూర్చున్నారు మిత్రులిద్దరూ. చర్చ ప్రారంభమయ్యింది.

"వరేయ్ పారూ! నువ్వు ప్రేమిస్తున్నానని చెప్పుకోవేముందు నీకు దమ్ములంటూ వుండాలి. అమ్మాయిని చూడంగానే కాళ్ళు దడ ప్రారంభమయ్యే నీలాటి చచ్చు సన్యాసికి యీ ప్రేమాగీమాలతో పనేవిటోయ్" సిగరెట్టు పొగ రింగులుగా వదుల్తూ అన్నాడు గుర్నాధం.

"గురూ! అమ్మాయిని చూడంగానే భయమంటే నేనొప్పుకోను. ఇంతకుముందు నే నెంత మందమ్మాయిల్ని చూచానో నీకేం తెలుసు. అయితే ఉషారాణిని ప్రేమిస్తున్నాగనక, ఆమంటే మొదట్నుంచీ కొంత భయమూ కొంత గౌరవమూ వున్నది గనకా—ఆమెతో మాటాడ్డమంటే జంకు వుడుతుంది—" పార్వతీశానికి గుర్నాధం కామెంటుకి చెడ్డకోపం పుట్టుకొచ్చింది.

"ఉషారాణితో మాట్టాడ్డమంటే భయమన్నావ్, కొంత బాగుంది. వాళ్ళమ్మగారితో నీ కేం మాటాడటానికి దొబ్బుడాయా?"

వెలక్కాయ కొనుక్కొని కొరుకుతూంటే గొంతుకడ్డుపడినట్లు ఫీలయ్యాడు పార్వతీశం.

"ఆవిడకే జవాబివ్వలేనివాడవ్, వాళ్ళ నాన్నగారిని చూస్తేవ్ ? అసలే పోలీసాఫీసరు. ఆ—అంటే పదమూడని పేగుల్లెక్కెట్టేస్తాడు. ఆ పిల్ల కావాలంటే—ముందుగా నీకు కొంత ధైర్యం కావాలి. కాబట్టి యికనుంచైనా ధైర్యంగా ఉండు. లేదూ వాళ్ళంతా నిన్ను పట్టి వాజమ్మకింద జమ కట్టి పారేస్తారు జాగ్రత్త!" గుర్నాధానిక్కూడా సూపర్నెంటు రాఘవయ్యగారంటే తగని భయం.

"అల్లాగే—" నన్నాడు పార్వతీశం.

"అంటే సరిపోదు. ప్రయత్నం కావాలి—కుర్రాడివి. అందగాడివి. నీ కేరాఁ 'కో' అనాలేగాని కోటిమంది అమ్మాయిలు నీముందు క్యూలో నిలబడి నన్ను వరించు నన్ను వరించుమని వేపుకు తింటారు. యన్టీ రామారావు స్మార్టుబాగుండి సినీ ఫీల్డ్‌లో నీకు ఛాన్సు లేకపోయిందిగాని లేకపోతేనా—"

"అబ్బ వూరుకోరా గురూ!" పార్వతీశం మొహమాటం [illegible].

"ఇదంతా యెందుకు చెపుతున్నానంటే ఉషారాణికి నువ్వు తగిన వరుడవని మీనాన్న రిటైర్డు డిప్టీ కలెక్టరు. ఆస్తి పాస్తులు చూస్తే తినే వాళ్ళండాలేగాని పదితరాలవరకూ యిబ్బందుండదు. ఇన్ని క్వాలిఫికేషన్లుండి గూడా భయపడుతున్నావంటే నాకు నచ్చలా!"

గుర్నాధం చెప్పేదంతా నిజమని నమ్మిన పార్వతీశం వుప్పుపళంగా ఉబ్బి తబ్బిబ్బైపోయాడు. 5½ అడుగుల మనిషి ఆరడుగులైపోయాడు. 32"—34" ల ఛాతి 38"—40" లైపోయింది. కండరాలన్నీ ఉక్కుమేడ్డైపోయాయి. ఆ పరిస్థితిలో ధారాసింగు గనక అలా షైరు వెడుతూ పార్వతీశాన్ని చూచాడంటే—కాళ్ళకు బుద్ధి చెప్పక మానడు.

గుర్నాధం పార్వతీశాన్ని—అతని అవతారాన్ని గమనించినవాడై తిరిగి చెప్పటం మొదలెట్టాడు

"మనిషన్నవాడు సాధించనిదేముంది? టెన్సింగు ఎవరెస్టెక్కాడు. గగారిన్ రోదసీయానం చేశాడు. అలాంటిది ఆఫ్టరాల్ ఒకమ్మాయి మనస్సు గెలవటానికి మనిషైన నువ్వు ప్రయత్నం చేస్తే యెంత? నేనన్నదాంట్లో తప్పేమన్నావుంటే చెప్పు" గుర్నాధం ఆగాడు.

"పదహారణాల పచ్చి నిజం"

"బలేవిట్టు. (చచ్చువిట్టని గుర్నాధం లోపలనుకొన్నాడు) ఇలాటి విట్టులు కాసిని జోబిలో వేసుకొని ఉషారాణి వెడుతూండగా నాలుగైదు రాళ్ళిసిరినట్టు విసురు. చాలు.....కిసుక్కున నవ్వి నువ్వే నచ్చావంటుంది"

"గురూ! నిజంగా నువ్వు నాకు సారధివిరా!"

"ఏంలాభం. నే చెప్పిందొక్కటైనా చేస్తేగా" చప్పరించాడు గుర్నాధం.

"అదేమిట్రా అలా అంటావ్! ఉషారాణి తమ్ముడికింతవరకూ నాలుగుంబావలా చాకులేట్లు ఖర్చెట్టాను సూపర్నెంటుగారికి నలభైతొమ్మిది 'విష్'లు చేశాను. అయినా ఫలితం దక్కలేదు" పార్వతీశం తాలూకు అవస్థ చెప్పుకొన్నాడు.

"చూడు పారూ!" సిగరెట్టు దమ్ము పీలుస్తూ అన్నాడు గుర్నాధం.

కొత్తగా రిటైరయిన ఒక ప్రభుత్వ గుమాస్తాతో ఒకడు:

"మీ ముప్ఫై సంవత్సరాల సర్వీసులోను ఏం మిగుల్చుకో గలిగారు?"

గుమాస్తా:- మధ్యాహ్నం ఒంటిగంటా అయ్యేసరికి టిఫిను, కాఫీ అలవాటు !

వై. యస్. యమ్. (హైదరాబాదు)

"ఏవిటి గురూ!" ఆత్రుతగా అడిగాడు పార్వతీశం.

"వెయిటండ్‌సీ అన్నారు పెద్దాళ్ళు. కాబట్టి వేచి వుండటం నీ వంతు. బాణం వేశావ్ తగుల్తుందా సరేసరి—లేదా—మరోటి. దేనికైనా సహనం కావాలోయ్"

"ఈ కాకాలతో పనయ్యేది కాదేమోరా గురూ! ఆ ముసలాడు ఘటికుడిలా వున్నాడు. నువ్వన్నట్టు పోలీసాడాయె. నే నిన్నిసార్లు 'విష్' చేశానా 'ఎవరు నువ్వు—ఏం కావాలి' అని మచ్చుకైనా అనలేదు అతని వంతు యిచ్చింది పుచ్చుకోటంలావేవుంది. రోజూ చేతులెత్తి దించటం నాచేతగాదుగాని మరోటేదైనా చెప్పరా!"

"చెప్పటానికి నేను తీరుబడిగా వున్నానా? నాకెన్ని పనులూ. ముందొక 'హల్లో' (ముళ్ళపూడి వారి వాడుక ప్రకారం 'రెండు' రూ. అని అర్ధాంతరం) పడేయ్ తర్వాత తీరుబడిగా చెప్తా!" గుర్నాధం ముళ్ళపూడి వెంకటరమణగారి "ఋణానందలహరి" అభిమానుల్లో ముఖ్యుడనిపించుకొన్నాడు.

"నా దగ్గరరూపాయిన్నరే వుంది. అంతకీ అర్ధంటైతే మరో అర్ధ రూపాయి రూంలో యిస్తా"

"సరే—ఏం చేస్తాం పారెయ్" గుర్నాధం చెయ్యిజాపాడు. పార్వతీశం రొక్కం రూపాయిన్నరా అతని చేతిలో పోశాడు.

గుర్నాధం కొత్త సిగరెట్టు ముట్టించాడు. ఆలోచనలతో అయిదు నిమిషాలు కుస్తీ పట్టాడు. ఈలోగా పార్వతీశం భగవంతుడ్ని ప్రార్థించడం మొదలెట్టాడు. "భగవంతుడా వాడి బుర్రలో యింత అయిడియాపోసి నన్ను రక్షించమని" ప్రార్థించటం పూర్తయిందో లేదో "పారూ! గుడయిడియారా!"

"త్వరగా చెప్పు లేకపోతే ఎవాపరేటవుద్ది"

"ఏలు చూచుకొని సూపర్నెంటుగారి కారు కిందపడిపో!—" "ఆకాశంవైపు చూస్తూ అన్నాడు గుర్నాధం. పార్వతీశం ఆశ గప్పుమని ఆరిపోయి అణగారిపోయింది. గుర్నాధం చెప్పిన డేంజరయిడియా అతని కళ్ళను తడిపింది—రెండు వేడి వేడికన్నీటి బొట్లు కిందపడ్డాయి.

"ప్రేమించకపోతే మానె! ఈమెకాకపోతే మరొకళ్ళు. అంతేగాని నిక్షేపంలాటి నన్ను అర్ధంటుగా వాళ్ళ కారుకింద పడిపొమ్మనడం, ప్రాణం పోగొట్టుకోమనడం నీకేమైనా సబబుగావుందా ? నీ 'హల్లో' సంభావనకి తగిన ప్రతిఫలమిదా ?" గట్టిగా ఏడ్వబోయి వూరుకొన్న వాడిలాగా తయారయ్యాడు పార్వతీశం.

హారినీ ! అప్పుడే ఏడుపుమొగం పెట్టావ్ ఛ....ఛ...కారుకింద పడమంటే చచ్చిపొమ్మనా అర్థం.—అబ్బే ! అది కాదురా అబ్బి ! ఎలా పడితే కొద్ది దెబ్బలు - అంటే ఏ కాలో రాచుకు పోడాల్లాంటి దెబ్బలు—తగుల్తాయో చూచుకొని, సూపర్నెంటుగారు కారు తోలుతున్నప్పుడు సరిగ్గా అదే పొజిషన్లోపడమని నా ఉద్దేశ్యం. గుర్నాధం పార్వతీశానికి నచ్చచెప్పాడు.

"ఒకవేళ ఖర్మంజాలక, మనిషి మొత్తం నాలుగ

క్రైర్ల మధ్య పడితే—" పార్వతీశం బిక్కు బిక్కుమంటూ అడిగాడు.

"నలిగిపోతాడు. వెధవాయ్—చూచుకొని మరీ పడరాంటే, కళ్ళు మూసుకుపడ్తానంటే నేనేంజేసేది."

"ఏమోరా—యీ అయిడియా బొత్తిగా ప్రమాదం! అంత తెగించలేను. కాస్త సులువు మార్గం చెప్పు."

నువ్వు గనక నే చెప్పినట్టు కారుకిందపడితే ఎంత లాభమో నీకేం తెలుసు ?"

"ఈ బాల్డ్ విడో సలహా నా కొద్దురా బాబూ!" వెంటనే పార్వతీశం తలకాయ లాంటి వస్తువులో మెరుపులాటి దేదో మెరిసింది కాబోలు—ఇప్పటి వరకూ నీరసంతో వప్పారుతూన్న అతని ముఖం విప్పారింది పద్మంలాగా ?

"వరేయ్—సూపర్నెంటుగారి కసలు కారు లేదురా—" కనీసం చావులాంటి ప్రమాదం తప్పినందుకు సంతోషంగా కేకవేశాడు పార్వతీశం.

"అయితే పోనీ ! మరోటి చెప్తా. ఓపిక పట్టు" సిగరెట్టు దమ్ము లాగుతూ మళ్ళీ ఆలోచనల్లో పడ్డాడు గుర్నాధం.

"ఈ దఫా కాస్త మంచిది చెప్పు. రైలు కిందో, కారుకిందో పడటాల్లాంటివి చెపితే నా 'హల్లో' నా కిచ్చాల్సొంటుంది గురూ !" ఖండీషన్ని ఖండించినట్టు చెప్పాడు.

రెండు నిమిషాల తర్వాత గుర్నాధం అన్నాడు. ఇట్నుంచి వీలుకాకపోతే అట్నుంచి నరుక్కు రమ్మన్నారు. నువ్వు కారుకింద పడకపోతే సూపర్నెంటు పడొచ్చుగా !"

"అలా పడమని ముందుగా నే చెప్పనా !"

"ఛస్ ! నీ అదృష్టవశాత్తూ ఆయన నడుస్తూ నడుస్తూ ఏ కారుకిందో పడబోయే సమయంలో నువ్వాయన్ను రక్షిస్తా వనుకో ! అప్పుడు నీమీద ఆయన ఎంత 'యిది' పెంచుకొంటారో తెలుసా? కావలిస్తే నీలాంటి ప్రాణదాతకు ఆస్తితోబాటు అమ్మాయిని కూడా రాసిచ్చేస్తారు గూడాను. ఏవిటనుకుంటున్నావ్ ?" గుర్నాధం అయిడియా చెప్పి రెస్పాన్సుగురించి ఎదురు చూచాడు.

"నువ్వు చెప్పింది బాగుంది కాని—ఆయన కారుకింద పడొద్దూ—అదీ నే నుండగా పడాలనాయె. ఆయన కారుకిందపడ్డం మన మనుకొన్నంత త్వరగా జరుగుతుందా. ఆయన పడే దాకా కాచుక్కూచుంటే అవతల ఉషారాణి పెళ్ళి కాస్తా జరిగిపోతుంది. ఆ తర్వాత నేనే ఏ రైలు కిందో తల పెట్టాల్సొస్తుంది. నా కిదేం నచ్చలేదోయ్." పార్వతీశం విసుక్కొన్నాడు.

"ఆయన ఒక్క కారుకిందే పడాలని యెక్కడుందోయ్ ? దేనికిందైనా పడొచ్చు. దొంగలు కొట్టొచ్చు. ఇల్లు కాలిపోవచ్చు—యిలాంటి ప్రమాదాలు గట్రా యేవైనా జరుగుతూంటే, నువ్వు ఆదుకొన్నావంటే ఉషారాణి నీకు దక్కిందన్నమాటేగా."

"నువ్వు చెప్పేది బొత్తిగా బాగోలేదోయ్." గుర్నాధం దెబ్బతిన్నాడు.

"వరేయ్—పారూగా. నువ్విచ్చిన అర్ధరూపాయి తక్కువ 'హల్లో' మళ్ళీ తీసుకోవాలని అనుకుంటున్నావేమో ! అందుకే నేనేది చెప్పినా 'నచ్చలేదు, బాగాలేదు, కుదర్దు' అవటాని మొదలెడ్తున్నావ్. మంచేతిలో పడ్డది తిరిగెళ్ళదు. తెలుసుగా నీకు — ప్రస్తుతానికి యీ సలహా పాటించు. ఇది పనిచెయ్యకపోతే మరెప్పుడైనా మరోటి చెప్తా. సరే—కిశోర్‌లో ఫస్టైనయిన సినిమా ఉంది. వస్తా. రూం తలుపు తెరిచుంచు. మళ్ళీ తలుపు తట్టడంనువ్వులేవడం—యిదంతా శ్రమ. ఉదయం కాఫీకి మిగిలిన అర్ధరూపాయీ వాడు" పార్వతీశం మాట వినకుండానే గుర్నాధం సినిమాకు వెళ్ళిపోయాడు.

పార్వతీశం లేచాడు. రూంవైపు నడక సాగించాడు. గుర్నాధం ఉన్నకొద్దీ తొక్కుడైపోతున్నాడు. అప్పుతేయడం, తీర్చడం లాంటి విద్యలో ప్రవీణుడు. ముళ్ళపూడివారు చెప్పింది తూ. చ. తప్పకుండా ఆచరించగల దిట్ట.

రూమ్మేటు, ప్రాణమిత్రుడు గదా ! తన ప్రేమకోసం యీ చిన్న సలహాల్లాటివి చెప్పక పోతాడానిఅడిగితే 'హల్లో' దక్షిణతోపాటు 'చావడాలు, లాటి సలహాలు చెపుతాడూ—కాసేపు గుర్నాధంమీద కోప్పడ్డాడు.

ఉషారాణిని పార్వతీశం మా గొప్పగా ప్రేమించేశాడు. తన ప్రేమను వెల్లడి చెయ్యటానికి శత విధాలా ప్రయత్నించాడు. అయినా ఒక్కటి గూడా నెరవేరకపోవడం కేవలం తన దురదృష్టమే ! ఇవ్వాళ మటుకు ఇవ్వేళ ఉషారాణికి స్వయంగా ఇన్విటేషన్ యిద్దామని వెళ్ళాడు. క్రితం రెండు రోజుల్నుంచీ ఉష కాలేజీకి రాకపోవడమే పెద్ద అవకాశ మయ్యింది. కాని తీరా ఇంటి కొచ్చింతర్వాత ఉషారాణి లేకపోయె !—

ఏవైనా సరే; ఎలాగైనా సరే ఉషారాణి మనస్సు గెల్చుకోవాలి. అప్పటిగ్గాని తన మనస్సు శాంతించదు.

హోటల్లో భోజనంచేసి, గణపతి కొట్లో కిళ్ళీ వేసుకొని, సిగరెట్టు ముట్టించి రూం కొచ్చాడు పార్వతీశం.

రూంలో లైట్లు వెలిగించి, బట్టలు మార్చుకొని ఫిజిక్సు తెరిచాడు చదువుకోటానికి. పుస్తకంలో పేజీలైతే విసురుగా వెళ్ళిపోతున్నాయి గాని మెదడు మాత్రం బొత్తిగా పనిచెయ్యటం మానుకొంది. అలాగే పది గంటల వరకూ చదివాడు. నిద్ర వచ్చేట్టుంది. నడుం వాల్చాడు. కాని నిద్ర స్ట్రయికు చేసింది కాబోలు రావటం మానుకొంది.

ఆరోజు యింకా గుర్తుంది. ఉషారాణి నవ్విన రోజు ఒక అందమైన రోజు. జీవితంలో మరుపురాని రోజు ......

రెండు జడలూ వయ్యారంగా కదుల్తూండగా కుడి జడలో ఎర్ర గులాబి మిడిసిపడి, వళ్ళు తెలియక నవ్వుతుండగా—చేతిలో పుస్తకాలు పొందికగా వుచ్చుకొని రాజహంసలా కదిలి వెడుతుంది ఉష !—సరిగ్గా ఆమె వెనగ్గా పదిహే నడుగుల దూరంలో నడుస్తున్నాడు పార్వతీశం. ఉషారాణిని మొదటిసారిగా చూడడ మదే !



"రేపుఒకటో తేదీన నా రెండో భార్య మూడో కొడుక్కు సాల్గొఏడు వస్తుందండి. మీరు తప్పక సెలవిప్పించాలి బాబుగోరూ!"

ఉషారాణి విసురుగా వెడుతుంది. పార్వతీశం గూడా వేగం పెంచాడు. కొంతదూరం వెళ్ళిం తర్వాత ఉషారాణి వెనక అలా నడవటం వెంబడించినట్లవుతుందేమోనని ఎవరైనా చూస్తే గేలి చెయ్యగలరని జంకాడు పార్వతీశం. అందు చేతనే అమ్మాయిని దాటిపోవాలని మరీ విసురుగా నడవటం ప్రారంభించాడు. ఉన్నట్టుండి తన కాలి కేదో తగిలినట్లయింది మెత్తగా. వంగి తీశాడు. జేబురుమాలు. సెంటు కంపు గుమాయించింది. కర్చీఫ్‌కు ఒకమూల 'ఉషారాణి' అని అందంగా దారంతో కుట్టివుంది. కర్చీఫిద్దామా, వద్దాని కొంతసేపు తర్జనభర్జన చేసి చివరి కివ్వాలని నిశ్చయించుకొన్నాడు.

"ఏవండీ" పిలిచాడు.

ఆమె వినిపించుకోలేదు.

"ఉషారాణిగారూ!" మళ్ళీ పిలిచాడు.

ఆమె బ్రేకు వేసినట్లు ఆగిపోయింది. వెనక్కు తిరిగి ఏమి టన్నట్లు చూచింది. ఆమె ముఖం స్పష్టంగా చూడ్డం జరిగింది. చాలా అందంగా ఉంటుంది ఉష ! ఇంకా చూడ్డంలోనే ఉన్నాడు.

"మీరేగా పిలిచింది ?" — తొంభైమూడు వీణలూ, ఏభైఆరు కోకిలమ్మలూ, ఒన్, టూ, త్రీ అనుకొని కలిసి కూడ పలికినట్టు—వినిపించిం దతనికి ఆమె మాట.

" ...... " మరోశసారి మాటాడకూడదూ అంది అతని మనసు.

"మిమ్మల్నే—నన్నెందుకు పిలిచారూ !" అతని కోరిక నెరవేరింది.

"మీ...కర్చీఫ్...కింద పడిపోయింది...తీసుకోండి" అతనిచ్చాడు. ఆమె తీసుకొంది.

"థేంక్సు .... " చిన్నగా నవ్వి, అతనివైపు చూసింది.

ఆ చూపు తూపు తిన్నగా, విసురుగా సరాసరి

వచ్చి అతని హృదయంలో 'ఖస్సు'న దిగింది. తియ్యటి బాధతో అతని హృదయం 'అబ్బా'— అంది. అంతే—ఆమె కదలి వెళ్ళిపోవటం గూడా గమనించలేదు పార్వతీశం.

అప్పట్నుంచే అతను ఉషను ప్రేమించాడు. మాటిమాటికి ఆమె చూపుల తూపు తాలూకు బాధ కలుక్కుమంటుంది.

—ఇప్పుడూ అలాగే అనిపించింది. తనముందు మంచొని ఉష కమ్మగా నవ్వినట్టనిపించింది. పార్వతీశం గూడా లీలగా పెదాల మీదుగా నవ్వుకున్నాడు. గట్టిగా నవ్వాలనుకొన్నాడు గాని ఉష తనముందు లేదని తెలుసుకొని ఘొల్లున ఏడిచాడు. తల దిండు తడిచేంతవరకూ, గుండె భారం తీరేంతవరకూ ఏడుస్తున్నాడు. అప్పుడే సినిమా నుంచి తిరిగొచ్చిన గుర్నాధాన్ని సైతం గమనించకుండా ఏడుస్తూనే ఉన్నాడు.

"ఏం జరిగిందిరా!" గుర్నాధం అడిగాడు.

అతన్ని చూచి శ్రుతి పెంచాడు. ఆ కాసేపు పిచ్చివాడై పోయాడు.

"వరేయ్ పారూ! ఎందుకురా ఏడుస్తావు?" వోదార్చబోయిన గుర్నాధానిక్కూడా ఏడుపొచ్చినంత పనయింది.

"ఉష రా...ఉష" ఏడుస్తూనే అన్నాడు.

"ఏవయ్యింది. కులాసాయేనా. చెప్పరా బాబూ!" అదుర్దాగా అడిగాడు.

"గుర్తుకొచ్చింది... రా" గావురుమని ఏడ్చేశాడు.

అసలు సంగతి తెలుసుకొన్న గుర్నాధం ఏం చెయ్యాలో తోచక—పారూకు పిచ్చెక్కిందేమోనని భ్రమించి, పారూకంటె మిన్నగా, ఇంటికప్పు లేచిపోయేలా ఏడ్వడం మొదలెట్టాడు.

ఇంటాయన లోపలికి గాబరాగా వచ్చాడు. ఏం జరిగిందని అడిగాడు. గుర్నాధం పరిస్థితి విషమించిందని తెలుసుకొన్నాడు. ఇంటాయన్ను చూడంగానే పార్వతీశం తక్కున ఏడు పాపాడు.

"ఎందుకోయ్ — ఏడుస్తారూ" ఇంటాయన అడిగిందానికి

"మా పారూగాడికి చచ్చిపోయిన వాళ్ల బామ్మ గుర్తుకొచ్చిందటండి" అని సర్ది చెప్పాడు. గుర్నాధం సమయస్ఫూర్తికి సంతోషించి పార్వతీశం మళ్లీ యేడవడం ప్రారంభించాడు.

"ఊరుకో నాయనా .... వూరుకో — పోయిన వాళ్ళు తిరుగొస్తారా? గుండె దిట్టపరచుకోవాలి మరి" అంటూ సముదాయించి బయటకొచ్చి పార్వతీశం అమాయకత్వానికి నవ్వుకొంటూ యింట్లోకి వెళ్ళాడు

"వెధవాయ్—ఏడ్వడం ఎందుకోయ్?" పెద్దమనిషి గూడా వచ్చినందుకు గుర్నాధం కోపగించాడు.

"నువ్వెందు కేడ్చావ్?"

"నిన్ను చూచి. విశాఖపట్నం వెళ్లబోతావని, ప్రాణమిత్రుడు అలా వెళ్లిపోవడం యిష్టంలేక ఏడిచా గాని యిక పడుకో. ఎవరైనా చూచారంటే నవ్వగలరు". గుర్నానాధం నడుం వాల్చాడు.

ఆ మర్నాడు సాయంత్రం మిత్రు లిద్దరూ షికారెళ్ళారు. గుర్నాధానికి తెలిసిన అప్పారావు ఒకాయన కనుపిస్తే ఆయనతోపాటు వెళ్ళిపోయాడు గుర్నాధం.

పార్వతీశం ఒంటరిగా నడక సాగించాడు. కొంత దూరం వెళ్లాడో లేదో—అల్లంత దూరంలో సూపర్నెంటుగారూ, ఉషారాణి కలిసి రావటం చూచాడు. సూపర్నెంటుగారు వయ్యారంగా వాకింగ్‌స్టిక్‌ను వూపుకొంటూ, సిగార్ కాల్చుకొంటూ ఉషారాణికి ఏవో విషయాలు చెప్పి నవ్విస్తున్నాడు.

పార్వతీశం గుండెల్లో దడ ప్రారంభమయింది. గుర్నాధం చెప్పినట్టుగా వీళ్లిద్దరూ ఏ కారు కిందనో పడరుకదా!—పడితే ఉషారాణి పడుతుంది. ఎంచేతనంటే సూపరింటెంటుగారు బాగా రోడ్ మార్జిన వతల నడుస్తున్నాడు.

అమ్మ బాబో!—వెనకాల కారు కూడా వస్తోంది. ఇంకేముంది. గుర్నాధం వాక్కుర్దంటూ ఉషారాణి కారుకింద పడితే? అదేమిటి కారువాడు హారనైనా మోగించటంలా!—ఎలా?—పోనీ సూపర్నెంటుగారే యువత లుండగూడదూ!

కారొస్తుంది. వచ్చేసింది. వచ్చింది. ఒక్క గజం దూరమే వాసి. అమ్మో—పార్వతీశం గట్టిగా కళ్ళు మూసుకొన్నాడు. తన నేదో తోసినట్టయింది కిందపడ్డాడు.

లేచి, కళ్లు తెరచి చూస్తే రిక్షావాడెవడో గొణుక్కుంటూ పోతున్నాడు. "ఏంటి బాబూ ఆలోసిత్తా నడుత్తే—మాకెలాగా—"

ఉషారాణి, సూపర్నెంటూ క్షేమంగానే ఉన్నారు. అయితే వాళ్ళిద్దరూ నవ్వుతున్నారు (తనను చూచే కాబోలు). ఉషారాణి మరీ పట్టపగ్గాల్లేకుండా నవ్వేస్తుంది. పార్వతీశానికి మండుకొచ్చింది. అయినా ఏం చెయ్యలేకపోయాడు. ఏమైనా అంటే పర్వతం లాంటి సూపర్నెంటు వూరుకొంటాడా? పైగా పోలీసువాడాయె — వాకింగ్‌స్టిక్కుతో యిలా అన్నాడంటే అలా వెళ్లి మంగినిపూడి సముద్రంలో స్నానం చేసేయగలడు. అందుకనే ఏమీ అనలేకపోయాడు.

తండ్రీ కూతు ళ్లిద్దరూ యింకా నవ్వుకొంటూనే వెళ్ళిపోయారు. పార్వతీశం సోడా తాగి తిరుగుముఖం పట్టాడు.

రూం కెడితే గుర్నాధం లేడు. బహుశా యిందాక కలిసిన అప్పారావుతో ఏదో సినిమా కెళ్ళుంటాడు. పార్వతీశం మనస్సు గూడా బాగా లేదు. వద్దన్నకొద్దీ ఉషారాణి నవ్వు గుర్తుకొస్తుంది. ఛి .... ఛి .... ఎంత అవమానం!

సినిమా కెళ్లాలనుకొన్నాడు, బయల్దేరాడు. దార్లో గుర్నాధం కనుపిస్తాడేమోనని చూచాడు గాని ఎక్కడా కనుపించలేదు. టిక్కట్టు తీసుకొని థియేటర్లోకి వెళ్లాడు.

పిక్చరయింతర్వాత అజంతాహోటల్లో భోంచేసి కిళ్లీ వేసుకొని నడక సాగించాడు. మధ్య దార్లో ఉన్నట్టుండి కరెంటాపయింది. వీధిదీపాలన్నీ ఒక్కమారుగా ఆగిపోయాయి. పార్వతీశానికి భయం వేసింది.

చీకటంటే అతనికి అపరిమితమైన భయం. ఇటువంటి చీకటిలో అరమైలుదూరం అతనికి వందమైళ్లనిపించింది. భయం ఉన్నకొద్దీ, వద్దన్నకొద్దీ—ఎక్కువవుతుంది. భయం మరిచిపోవ్వానికి గాను పాటపాడటం మొదలెట్టాడు. జీవన్మే ఏక్ బార్ ఆనా సింగాపూర్ .... నేనోని నేనో .... నానినానా—చరణం పూర్తిగా గుర్తుకు రాకపోవటంచేత పట్టే ట్యూన్ మాత్రమే నోటితోఅంటూ నడుస్తున్నాడు.

సరిగ్గా సూపర్నెంటుగారింటి దగ్గర కెళ్లేసరికి ఆ యింటిముందు ఏదో నీడ కదుల్తున్నట్టనిపించింది. హఠాత్తుగా అతని నోటినుంచి నేనోని నేనో—ఆగిపోయింది. భయం విపరీతంగా ముంచుకొచ్చింది.

దయ్యమా? దొంగా?

దయ్యమంటే సైన్సు చదువుకొంటున్న పార్వతీశానికి నమ్మకంలేదు. దొంగైతే ఎలా? తనను ఆపేసి కత్తి చూపిస్తే? బాబో!..,తనదగ్గరేముంది. రెండొందలుపైచిలుకు వాచీ, ఎనభైరూపాయలచిల్లర ఉంగరం వెరశి దాదాపు మూడొందలు ఆ దొంగకు చేదా?—పోనీ తిన్నగా అడిగి తీసుకొంటే పర్వాలేదు. దొంగాడు తిన్నగా అడిగి తీసుకొంటాడని నమ్మకమేవిటి?

దొంగ కదిలాడు.

సూపర్నెంటుగారింటివైపు వెడుతున్నాడు.

లైట్లయినా లేవు సరిగ్గా చూద్దామంటే— వాడు సరాసరి సూపర్నెంటుగారింటో కెళ్లి—ఉషారాణిని లేపి నెక్లెసివ్వమంటాడు. ఆమె యివ్వనని కేకవెయ్యబోతుంది. ఆమె నున్నటిమెడ యీ కిరాతకుడి చేతుల్లో నలిగిపోతుం—! ఇంక తను ఆలోచించకూడదు. వెంటనే కలగజేసుకోబోతే వృధాగా ఒక అందమైన అమ్మాయి, తన ప్రాణసమానురాలు చచ్చిపోతుంది. గుర్నాధంకూడా అన్నాడు—సూపర్నెంటుని దొంగాళ్ళు కొట్టేటప్పుడు అడ్డుపడితే—అబ్బో రెండువిధాలా

లాయరు ముద్దాయిని పరీక్షిస్తూ "నువ్వు మొన్న సోమవారంనాడు కల్లుపాక దగ్గర ఉన్నావుకదూ." అని అడిగేడు.

ముద్దాయి:- "అవునండీ మీరు వెళ్ళిపోతుంటే నేనక్కడికి వచ్చేను కదండీ."

రత్నామహీధర్ (హైదరాబాదు)

లాభం. ఆలశించకూడదు.

గబగబా వెళ్లాడు. గట్టిగా ఆ వ్యక్తిని వాటేసుకొన్నాడు. అరవబోయాడు గట్టిగా. కాని—ఆ వ్యక్తి చాచి చేత్తో ఒక్కపెట్టు పెట్టాడు. కళ్ళు కట్టు గ్రమ్మాయి (అసలే చీకటి). తల గిర్రున తిరిగింది. నిలబడలేక నిలువునా కూలిపోయాడు పార్వతీశం.

మైమెంతయిందో తెలియదుగాని ఆ యింట్లో లైట్లు వెలుగుతున్నాయి. బెడ్‌మీద పార్వతీశం పడుకొన్నాడు. అతని కిప్పుడిప్పుడే స్పృహ కలుగుతోంది. కదలబోయాడు. నొప్పిపుట్టింది. మెడంతా వాచినట్టయింది. చుట్టూ చూడబోయాడు. తన కెదురుగా గుర్నాధం కనుపించే సరికి పోతున్న ప్రాణం లేచి వచ్చినట్టయింది. "చంపేశావ్రా గురూ!" కళ్లల్లో నీళ్లు తిరుగుతూండగా కేకలాటిది పెట్టాడు. గుర్నాధం సూపర్నెంటుగారికి చెప్పటం మొదలెట్టాడు.

"ఆ రోజునుంచీ వీ డిలాగైపోయాడు సార్. పెళ్ళాం బొమ్మంటే తగని ప్రాణం. ఉన్న ఆ ఆస్తికంతటికీ వాడే వారసుడు. పాపం—కన్ను మూసింది. వీడేమో నాకు ఆస్తి వద్దూ పాడు వద్దూ, బొమ్మ గావాలని ఒకటే గోల. ఎలాగైతేనేం మంచి మాటల్తో వప్పించి నాతోపాటు చదువుకోటానికి యీవూరు పంపారు. పెద్దదిక్కు లేక పోవడంనుంచి నేనే అన్నీ చూస్తున్నా. ఒక్కడివీ ఎక్కడికూ వెళ్లొద్దురాంటే వినడు. వాడి బొమ్మలాటివాళ్లెవళ్లయినా కనుపిస్తే—గుండె పగిలేంత వరకూ ఏడుస్తాడు. బహుశా ఆ చీకటిలో మిమ్మల్ని బొమ్మగా భావించిఉంటాడు. మీరూ ఆవిడంత లావుగానే ఉంటారులేండి." చివర్ని నవ్వాడు గుర్నాధం.

ఏవిటి వీడు కథ చెపుతున్నాడా? అసలిది ఎవరిల్లు? ఆ దొంగాడేమైపోయాడు.

"సాయంత్రంకూడా యితన్ని చూచాను. కాస్తలో రిక్షాకింద పడిపోయేవాడే. పాపం .... అయినా పోయిన బొమ్మకోసం మరీ ఇంత చిన్నపిల్లాడిలా మనను పాడుచేసుకోకూడదు."

సూపర్నెంటుగారి మాట గుర్తుపట్టగానే దిగ్గున లేచాడు. గుర్నాధం కూర్చోమంటూ పడుకోబెట్టాడు.

"అసలు నా చేతివాటం కాస్త గట్టిదండి. చిన్నప్పట్నుంచి కసరత్తూ అదీ చేసున్నవాళ్ల మాయె మరీ.—"

"ఆయ!" సూపర్నెంటు దగ్గర ఋణానుబంధం కలగజేసుకోటమెలాగని పథకంతయారు చేసుకొంటున్నాడు గుర్నాధం. "మీ రాకపోతే అనవసరంగా ప్రాణం పోగొట్టుకొనేవాడు."

'అమ్మ బాబో!' పార్వతీశం లోన అనుకొన్నాడు. ఇంతకీ దొంగ అని భ్రమించింది సూపర్నెంటుని చూచా — ఒక్కొక్కటి గుర్తుచేసుకొంటున్నాడు పార్వతీశం. ఇప్పుడంతా అర్థమయ్యింది. గుర్నాధం (తన గురించి) సూపర్నెంటుగారికి 'కోస్తున్నా' దన్నమాట. గుడ్...

"ఎలా ఉందిరా?" పార్వతీశం ఆలోచనల మధ్య గుర్నాధం ఆర్తొక్తిగా అడిగాడు.

"ఫర్వాలేదు" నవ్వాడు. లేచి కూర్చున్నాడు. "దెబ్బ మాత్రం..." చెప్పటానికి సిగ్గుపడ్డాడు పార్వతీశం.

"ఎక్స్యూజ్మీ మిస్టర్ పార్వతీశం. అనవసరంగా చెయ్యిజేసుకున్నాను." సూపర్నెంటు సంజాయిషీ లాంటిది చెప్పుకొన్నాడు.

"ఫర్వాలేదండి—మీకు శ్రమనిచ్చాను. శలవు మరి." పార్వతీశం వెళ్లబోయాడు.

"ఇఫ్ యూ డోంట్ మైండ్—యీ రాత్రికి యిక్కడే ఉండిపోవచ్చు."

"ఓయమ్మో! ఇదంతా మన మంచికే నన్నమాట" అని లోపలనుకుని ప్రకాశంగా 'పర్వాలేదండి రూం కెడతా' నన్నాడు.

క్షణం గడిచిం తర్వాత—

"మీ రూం ప్రక్కస్ట్రీటే నట. సాయంత్రాలు తీరుబడిగా వుంటే యిక్కడకు రండి—నాకూ కాలక్షేపం జరిగినట్టుంటుంది."

"అలాగేనండి తప్పకుండా వస్తాను."

"చూడండి గుర్నాధం. సర్వీసు పూర్తయిన వాళ్లం. మరీ మోనాటనస్ ఫీలవుతూంటాం. కాస్త రిలాక్సవ్వటానికి ఏదో బాతాఖానీలాటిది కావాలాయె. ఏవంటారు?" సూపర్నెంటన్నారు.

"ఆయ—అంతేనండి" తలూపాడు గుర్నాధం.

ఇద్దరు మిత్రులూ గుడ్‌నైట్ చెప్పి యింటి కొచ్చారు.

* * *

రోజులు గడిచాయి. సూపర్నెంటుగారికీ యిద్దరు మిత్రులకీ మధ్య బాగా పరిచయ మేర్పడ్డది. గుర్నాధం సూపర్నెంటుగారి దగ్గర్నుంచి అప్పుడప్పుడూ అప్పులుగూడా పుచ్చుకొంటూన్నాడు.

పార్వతీశం యీ గడిచిన రోజుల్లో ఉషారాణితో పరిచయం చక్రవడ్డీలా పెంచుకొన్నాడు. రెండు మూడు సార్లు సూపర్నెంటుగారి ఫామిలీతో పాటు సినిమా కెళ్లాడు. నాలుగైదు సార్లు పిక్నిక్‌కు వెళ్లాడు.

సూపర్నెంటుగారి ఫామిలీ అంతటికీ పార్వతీశం మీద అభిమానం దినదినాభివృద్ధి చెందింది.

—ఆరోజు పార్వతీశం సూపర్నెంటుగారింటి కెళ్లాడు. ఆయన స్నానంచేస్తున్నారని ఉష చెప్పింది. ఇద్దరూ కేరమ్స్ ముందేసుకున్నారు. ఆడుకోవాలని ఉన్నా మాటాడుకోటం మొదలెట్టారు. మాటలమధ్యలో ఉష అంది—

"మీరు పెళ్లెప్పుడు చేసుకొంటారు?"

ఉలిక్కిపడ్డాడు పార్వతీశం. ఆమెవైపు చూశాడు. నీటిలోంచి బయటపడ్డ చిన్నసైజు చేపల్లాగా మిలమిలమన్నాయి ఆమెకళ్లు. అతను జవాబు చెప్పాడు.

"నా కిష్టమైన అమ్మాయి దొరికినప్పుడు."

"ఎలా ఉండాలి మీ కాబోయే శ్రీమతి?"

"నా సంగతి వదిలిపెట్టి ముందు మీ విషయం చెపుదురూ."

ఆమె చూపును కిందికి దించి, సిగ్గుతో తలను కూడా దించింది

"ఉషా!"—పార్వతీశం లాలనగా అన్నాడు.

"ఇష్—నాన్న వస్తున్నారు—" ఉష లేడిపిల్లలా లేచి పారిపోయింది.

"గేము నీదా? అమ్మాయిదా?" వస్తూనే అడిగార్రు సూపర్నెంటు.

"ఇంకా మొదలెట్టలేదండి."

"మరింతసేపట్నుంచి హస్కులో పడ్డారన్న మాట. బావుంది ... బావుంది" ఉత్తపుణ్యానికి ఘొల్లున నవ్వారు సూపర్నెంటు.

"అవునోయ్—అడగటం మరచాను. ఎలా చదువుతున్నారు? పరీక్షలు దగ్గరడ్డాయి కదూ!"

"బాగానే చదువుతున్నామండి."

"గుడ్. చదవండి. చదవండి. క్లాసు రావాలి. లేకపోతే మీ యిద్దరి చెవులూ మెలి పెట్టేస్తా జాగ్రత్త" మళ్లీ నవ్వారు.

ఏమి టీయ నుద్దేశ్యం?

"ఆ...నిన్నెంతవరకు చెప్పాను—" ఉష తెచ్చిన కాఫీ ఇద్దరూ తీసుకొంటూండగా అడిగారు సూపర్నెంటు.

"అతను. అరె .... నెంబరు సెవంటీఫోర్ కేడీ బరంపురంలో ఉన్నట్టు తెలిసింది."

"కరెక్ట్. మంచి జ్ఞాపకశక్తి నీది. సరే. ముందు కాఫీతాగు. తర్వాత జరిగింది చెప్తాను. అరె ..అలా నుంచున్నావే ఉషా! నువ్వు కూడా కూర్చో. ఏవిటో యీ ముసలాళ్లన్నా, వాళ్ల మాట లన్నా కుర్రకారుకు గిట్టవుగదా!"

"నా కిష్టమేనండి" మంచి ఒబీడియంటులా చెప్పాడు పార్వతీశం.

"నువ్వు కాదోయ్ — అమ్మాయిలాటివాళ్ల విషయం. ఆ...అతను బరంపురంలో ఉన్నట్టు తెలిసిం తర్వాత" ఆయన అనుభవం చెప్పటం ప్రారంభించాడు.

* * *

పరీక్షలైం తర్వాత పార్వతీశం గుర్నాధంతో యింటి కెళ్లాడు. చెల్లాయి పెళ్లికోసం నరంజామా చేరదీయటంలో మునిగిపోయారు మిత్రద్వయం పెళ్లింకా వారం రోజు లుందనగా ఇంట్లో హడావిడి ఎక్కువయింది బాబాయి, పెదనాన్న, అత్తయ్య, పెద్దన్నయ్య—అంతా వచ్చారు. పిల్లలతో కాలక్షేపం బాగా జరుగుతోంది.

పెళ్లిరోజుకు ముందు రోజు!— మిత్రద్వయం అలా కాలువ గట్టువైపు షికారెళ్లారు. బాగా చీకటిపడేంతవరకూ లోకాభిరామాయణం మాటాడుకొని తిరుగుముఖం పట్టారు.

ఇంటికొచ్చి చూచేసరికి మిత్రు లిద్దరూ ముక్కులమీద వేలేసుకుని ఖంగారు కాస్త ఎక్కువగా తిన్నారు.

ఉషారాణి సుశీల చెల్లాయితో ఏదో నవ్వుతూ చెబుతూంది అలా చెపుతూన్న ఉష యిల్లా ఒకసారి

(43-వ పేజీ చూడండి)



జూల్స్ వెర్న్ నవల

౮౦ రోజులలో భూప్రదక్షిణం

ఫిలియాస్ ఫాగ్ ప్రయాణంలో 20 గంటలు వెనకబడ్డాడు. ఇదంతా తనవల్లనే జరిగిందని పాస్పార్టు విలవిల తన్నుకున్నాడు. యజమాని ఉద్యమాన్ని అప్రయత్నంగా తను ధ్వంసంచేసేశాడు. ఇప్పుడు ఎలాగైనా దానిని ఒక దారికి తేవాలి. ఎలాగ ?

డిటెక్టివ్ ఫిక్స్ మెల్లిగా ఫాగ్‌దగ్గరకు వచ్చాడు. ముఖంలో ముఖం పెట్టి, "నిజంగా చెప్పండి—మీరు నిజంగా త్వరగా వెళ్లాలా ?" అన్నాడు.

"అక్కరాలా."

"11 వ తేదీ రాత్రి తొమ్మిదింటికి న్యూయార్కునుండి లివర్‌పూల్ స్టీమరు కదులుతుంది. మీరు ఆవేళకి అక్కడకు చేరి దాన్ని అందుకోవడం అవసరం. ఔనా ?"

"అందుకుతీరాలి. చాలా అవసరం."

"మనకి మధ్యలో ఈ ఇండియన్‌ల దండయాత్ర తగిలిఉండకపోతే మీరు 11 వ తేదీ ఉదయం న్యూయార్కు చేరేవారన్నమాట."

"అవును. స్టీమరు కదలడానికి 12 గంటలు ముందుగా చేరేవాడిని."

"ఇప్పుడు మీరు 20 గంటలు వెనకబడి ఉన్నారు. అంటే మిగులు కాలం 12 గంటలకీ, మిగిలిన కాలం 20 గంటలకీ తేడా ఎనిమిది గంటలు. ఈ ఎనిమిదిగంటల ఆలస్యాన్ని ఇప్పుడు కమ్మకుపోవాలన్నమాట. అంతేనా ? ఉపాయం చేస్తే ప్రయత్నిస్తారా ?"

"నడవమంటారా ?" అన్నాడు ఫాగ్.

"కాదు. స్లెడ్జిమీద. స్లెడ్జిబండికి తెరచాపలు కట్టి వదలుతామన్నమాట. ఓ పెద్దమనిషి నాకీ ఉపాయం చెప్పాడు." అన్నాడు ఫిక్స్.

క్రితం రాత్రి, ఫిక్స్ ప్లాట్‌ఫారంమీద కూర్చుని ఉండగా అతనిదగ్గరకు వచ్చి అక్కరలేదని పించుకుపోయిన ఆసామి చెప్పవచ్చిన ఉపాయమే ఇది.

ఫిలియాస్‌ఫాగ్ మాట్లాడలేదు. ఫిక్స్, ఆ ఆసామిని చూపించాడు. అతను దగ్గరలోనే తారట్లాడుతున్నాడు. ఫాగ్ అతనిదగ్గరకు వెళ్లి మాట్లాడాడు. ఇంకో నిముషం తరవాత, ఫోర్ట్ కియర్నీ మొగలో ఉన్న ఒక పాకలో ప్రవేశించారు ఇద్దరూ. ఆ ఆసామి అమెరికన్. పేరు, మడ్జ్.

అక్కడ ఒక విచిత్రమైన వాహనం ఉంది. రెండు దూలాలమీద ఒక చట్రం బిగించిఉంది. స్లెడ్జిబళ్లకు లాగానే ముందుభాగం కొంచెం పైకి వంపుతిరిగి ఉంది. ఆ చట్రంమీద ఐదారు

ఎస్. పార్థసారథి

గురు మనుషులు కూర్చుందికి వసతి ఉంది. ముందువేపున ఎత్తయిన స్తంభం ఉంది. దానికి పెద్ద తెరచాప కట్టిఉంది. స్తంభం ఒరిగి పడకుండా దిగువన ఇనుపబద్దీలు, కమ్మీలు వేసి పకడ్బందీగా కట్టారు. వెనుకన, చుక్కానిలాటిది ఏర్పాటుఅయిఉంది.

శీతాకాలంలో మంచు కురిసి గడ్డకట్టి, రైలు పట్టాలు కప్పడిపోయినప్పుడు ఈ స్లెడ్జిబళ్ళే ఈ స్టేషనునుండి ఆ స్టేషనుకు చురుకుగా ప్రయాణికులను తీసుకుపోతూ ఉంటాయి. హిమతలంమీద తెరచాపలనిండా గాలిపోసుకు పరుగెత్తే ఈ బళ్ళు చాలా వేగంతో పోతాయి. వాటి జవసత్వాలు, సముద్రంమీద పోయే కట్టర్‌పడవలను మించి ఉంటాయి. ఒకొక్క ప్రయరీబండి, గాలివాలు బాగుంటే ఎక్స్‌ప్రెస్‌రైలు మించకపోయినా, ఇంచుమించు అంత వేగంగానూ పోతుంది.

నిముషాలమీద బేరం కుదిరిపోయింది స్లెడ్జిబండికి. గాలి చాలా అనుకూలంగా ఉంది. పడమటినుండి జోరుగా వీస్తోంది. మంచుకూడా బాగా పేరుకుని దృఢంగా ఉంది. కొద్ది గంటలలో ఒమాహా తీసుకుపోగలనని ధీమాగా చెప్పాడు మడ్జ్. ఒమాహా వెళ్తే అక్కడ రైళ్లకి కొదవ ఉండదు. షికాగో, న్యూయార్కులకు పోయే బళ్లలో ఏదో ఒకటి దొరుకుతుంది. ఆలస్యాన్ని కమ్మకోవడం అసాధ్యంకాదు.

ఈ బండిమీద అయూదాను తీసుకువెళ్లడం ఫాగ్‌కు ఇష్టంలేకపోయింది. అసలే గాలి చల్లగా ఉంది. బండివేగాన్నిబట్టి మరింత చురుగ్గా కరుగ్గా తగులుతుంది. అందువల్ల ఫాగ్, ఆమెను పాస్పార్టును అక్కడే ఉండి నెమ్మదిగా రైలు వచ్చాక సదుపాయంచూసి బయలుదేరమన్నాడు.

ఫాగ్‌ను వదలి ఉండడానికి అయూదా సుతరామూ ఒప్పుకోలేదు. ఈమాట వినగానే పాస్పార్టూ ఉప్పొంగిపోయాడు. యజమానిని వదలడం—ఫిక్స్ కూడా ఉండగా, అతనికి అంతకన్న ఇష్టంలేదు.

డిటెక్టివ్ ఫిక్స్ ఆలోచనలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వాటిని ఇదమిత్థంగా ఊహించడంకూడా కష్టమే. పారిపోతాడనుకున్న ఫాగ్, అన్నమాట ప్రకారం పాస్పార్టును విడిపించి తిరిగి రావడంతో అతని అపోహాసౌధం కూలిపోయిందా ? ఫాగ్‌నురించి ఉన్న ఖచ్చితమైన అభిప్రాయాలు అయోమయం అయిపోయాయా ? లేకపోతే వీడెవడో నిజంగా దేవాంతకుడు అని అనుకున్నాడా ? ఇంగ్లాండులో దొంగతనంచేసి పారిపోయి భూప్రదక్షిణంచేసి చల్లగా తిరిగి ఇంగ్లాండే చేరితే నిశ్చింతగా ఉండవచ్చునని పథకంకాబోలు అనుకున్నాడా ? .... ఖచ్చితంగా తెలియదుగాని, మొత్తంమీద ఫిక్స్ కొంత మెత్తబడ్డాడు. తన ఊహాలు అపోహలేమోనన్న శంక కొంచెం కలి

గింది. అయినా తన విధ్యుక్తధర్మం నెరవేర్చాలి. ఫాగ్‌ను అరెస్టు చెయ్యాలి. అందువల్ల ఇంగ్లాండు చేరే విషయంలో ఫాగ్‌కన్న ఆతుర్దాగా ఉన్నాడు ఫిక్స్.

ఎనిమిది గంటలకు స్లెడ్జి ఆయత్తం అయింది. ప్రయాణికులు ఎక్కి కూర్చున్నారు. చలిగాలి తగలకుండా ఒంటినిండా దట్టంగా ఓవర్‌కోట్లు, పైబట్టలు కప్పుకున్నారు. విశాలమైన తెర చాపలు రెండూ రెక్కలు విప్పాయి. బలమైన గాలి వచ్చి నెట్టింది. స్లెడ్జి ముందుకు జరిగి, పుంజుకొని గంటకు నలభై మైళ్ల వేగంతో ప్రయరీబయళ్ళ మంచునేలమీద సాగిపోయింది.

ముక్కుకు సూటిగా పోయేపక్షంలో ఫోర్ట్ కియర్నీనుంచి 200 మైళ్ళు తిన్నగా పోతే ఒమాహా తగులుతుంది. గాలి నీరసించకుండా ఇంత జోరుగానూ సాయంచేస్తే ఐదు గంటలలో ఈ నేల పడవ అడంగి చేరిపోగలదు. దారిలో ప్రమాదాలూ, ఆటంకాలూ లేకపోతే మధ్యాహ్నం ఒంటిగంట కల్లా అక్కడ వాలితీరుతుంది.

ప్రయాణికులు ముడుచుకొని, పైబట్టలు గట్టిగా బిగలాగి కప్పుకుని కూర్చున్నారు. స్లెడ్జి వెళ్ళినంత వేగంగానూ చల్లటిగాలి చీలి రంపపు కోత పెడుతోంది. నిశ్చలంగా ఉన్న చెరువు నీటి మీద పిల్లలు ఒడుపుగా విసిరిన చిల్లపెంకులా రివ్వున పోతోంది పడవ. గాలి జోరు కాస్త హెచ్చి నపుడల్లా నేలవిడిచి సాముచేయబోతోంది. తెర చాపలన్నీ విప్పుకుపోతున్న ఆ స్లెడ్జి, రెక్కలు విప్పారిన విహంగంలా ఉంది. అలాగే ఎగిరి పోతోంది. "నావికుడు" మడ్జ్, పడవ మలుపులు తిరిగిపోకుండా, ఒడుపుగా చుక్కాని పడుతూ తిన్నగా నడిపాడు—వేగం అంచనాకట్టడం కష్టం గాని, కడితే ఖచ్చితంగా గంటకి 40 మైళ్ళు కనబడేది.

'జోరుకి ఏదీ విరిగిపడకుండా ఉంటే అన్న వేళకి వెళ్లిపోతాం" అన్నాడు మడ్జ్.

అన్నవేళకి వెళ్లిపడాలని ఫాగ్‌కన్న ఇతనికే ఎక్కువ సరదాగా ఉంది. అలా చేరితే పెద్ద బహుమతి యిస్తానని ఆశచూపాడు ఫాగ్.

ప్రయరీబయలు సముద్రంలా అనంతంగా, గడ్డకటిన చెరువులా చదునుగా నున్నగా ఉంది. ఈ ప్రాంతంలో రైలుబండి ప్లాట్‌నది పక్కగా అంతపొడుగునా వంపుతిరిగి పోతుంది. మడ్జి తోసే స్లెడ్జి బండి డొంకతిరుగుడు మాని అడ్డ దారి పట్టింది. దారిలో నది అడ్డుఉన్నా ఫరవాలేదు——గడ్డకట్టిపోయి ఉంటుందిగాబట్టి. దారిలో మిట్టపల్లాలు, చెట్లుడొంకలూ ఏవీ లేవు. ప్రమాదానికి రెండే విధాల అవకాశం ఉంది— ఈ పడవ విరిగిపోవడం, తప్పితే గాలి నీరసించి పోవడం.

కాని గాలికి ఓపికతగ్గే సూచనలు కనబడ లేదు. పోను పోను మరింత ఉత్సాహంతో, పుంజు కుని బండిని తొయ్యసాగింది. ఆ ఊపుకి, ఆ జోరుకి తెరచాపకొయ్య వంగిపోయింది. ఇనప బద్దీల మధ్యనించి రివ్వున గాలి కోసుకు పోతూ వుంటే, 'ఝాం' అని నాదం బయలుదేరింది.

"పంచమస్వరం" అన్నాడు ఫాగ్ ముక్త సరిగా దానిని సమీక్షిస్తూ.

ప్రయాణం మొత్తంమీద అతని సంభాషణ పూర్తిపాఠం అంతా ఇంతే. అతని ముఖ్యో ద్యోగం, కాలక్షేపం యావత్తూ అయూదాకు చలి గాలిదెబ్బ తగలకుండా కాపాడడమే.

పాస్పార్టూ ఎదర కూర్చున్నాడు. ముఖం ఎర్ర బడింది. మంచుతెరవెనక కనిపించు అస్తమయ సమయ సూర్యబింబంలా ఉంది.

బండి పోతున్నంత జోరుగానూ అతని ఆలో చనలు పరిగెడుతున్నాయి. స్లెడ్జి తెరచాపల్లా అతని ఆశలూ రెక్కలు విప్పుకున్నాయి. కోరికల గాలి వాటిని జోరుగా ముందుకు తోస్తోంది. న్యూయార్కు చేరేసరికి సాయంకాలం అయినా లివర్‌పూల్ స్టీమరు అందడానికి ఏ కాస్త అయినా వ్యవధి మిగలకపోతుందా అని ఆశపడ్డాడు. మిగులు తుందని ధైర్యం చెప్పుకున్నాడు. ఈ మాత్రంగా నైనా న్యూయార్కు చేరడానికి కారణభూతు డైన ఫిక్స్‌కేసి చూసేసరికి ప్రేమ పెల్లుబికింది. అతని చెయ్యి పట్టుకుని అపేక్షతో గాఢంగా అదివి

జ రి గి న క థ

80 రోజులలో భూప్రదక్షిణం సాధ్యమని 20 వేల పౌన్లు పందెంవేసి, సేవకుడు పాస్పార్టుతో బయలుదేరుతాడు ఫిలియాస్ ఫాగ్. బ్యాంకు దొంగ దొరికాడని, బొంబాయికి అరెస్టు వారంటు పంపమని లండన్‌కు టెలిగ్రావ్ పంపి, ఫాగ్‌వెంట బొంబాయి వస్తాడు డిటెక్టివ్ ఫిక్స్. కాని వారంటు చేరదు. ఫాగ్ బొంబాయినుంచి కలకత్తా వెడుతూ దారిలో అయుదాను రక్షిస్తాడు. అక్కడ వారిని ఆపటానికి ఫిక్స్ ప్రయత్నం వ్యర్థమవుతుంది. ఫాగ్ ప్రభృతులు "రంగూన్" ఓడలోఎక్కి హాంకాంగ్ వెడతారు. ఫిక్స్ కూడా ఆ ఓడలోనే ఉంటాడు.

హాంకాంగ్‌నుంచి యోకహామాకు వెళ్ళదలచిన ఫాగ్‌కు ఓడ తప్పిపోతుంది. ఒక పడవమీద షాంగ్ హై చేరి అక్కడనుంచి యోకహామా వెడతారు. పాస్పార్టు అంతకుమునుపే అక్కడకు చేరు తాడు. ముగ్గురూ శాన్‌ఫ్రాన్సిస్కోవచ్చి, న్యూ యార్క్ వెడుతూ ఆగ్నేన్ దర్శిస్తారు. రెడ్ ఇండియన్లు రైలును ముట్టడిస్తారు. ఫాగ్ పాస్పార్టూను రక్షిస్తాడు.

కృతజ్ఞత ప్రకటించాలనిపించింది. కాని మళ్లీ ఏమనిపించిందో ఏమో, తమాయించుకుని ఆ ఉద్యమం విరమించుకొన్నాడు.

యజమానివిషయంలో పాస్పార్టూ జన్మ జన్మాలకూ మరువలేనిది ఆయన త్యాగం. తన కోసం తనను కాపాడడానికి ఫాగ్ తన సర్వస్వం, చివరికి ప్రాణంకూడా అర్పించడానికి సిద్ధ పడ్డాడు. ఆ ప్రేమను, కరుణను పాస్పార్టూ ఎన్నటికీ మరచిపోడు. మరువలేడు.

స్లెడ్జిలో ప్రయాణికులు అందరూ తలో విధంగా ఆలోచించుకుంటూ కూర్చున్నారు. స్లెడ్జి ముందూ వెనుకా లేదన్నట్టు జోరుగా నదులు, కాలువలు, ఏళ్ళు దాటుకుంటూ పోసాగింది. కాని వాటిని పోల్చుకోవడం అసాధ్యం. అన్నీ గడ్డకట్టి కలిసిపోయాయి. అంతా కలిసి అఖండహిమ భూఖండం. అంతా నిర్జనంగా ఉంది. కాళీచేసి పోయిన కొంపి గోడూ కూడా ఎక్కడా కనబడ లేదు. గాలిబలానికి మెలితిరిగి కొయ్యబారిన చెట్లు అస్థిపంజరాల్లా ఉండుండి కనిపిస్తున్నాయి. మెరుపుతీగల్లా ఇట్టే మాయమై పోతు న్నాయి. అప్పుడప్పుడు ఎక్కడినించో పిట్టలబారు లేస్తుంది. చూస్తూఉండగా దిగంతంలో కలిసి పోతుంది. కొన్నిచోట్ల ప్రయరీతోడేళ్ళు కని పించాయి. మందలుమందలుగా తటస్థపడి, స్లెడ్జిని, అందుమీది "ఆహార పదార్థాలనూ" చూడ గానే కూతబెట్టి వెంటబడి మైళ్లకొద్దీ తరి మేవి. ఆవురావురుమంటూ ఆకలితో వస్తున్న ఆ తోడేళ్లు బండిని అందుకుంటే కథ ఆగిపోవడం ఖరారు. అలాటి ఉపద్రవం దగ్గరపడితే ఎదు ర్కొందికి సిద్ధంగా పిస్తోలు పట్టుకు కూర్చు న్నాడు పాస్పార్టూ. తోడేళ్లు స్లెడ్జిని అందుకో లేక, పరుగు సాగించలేక క్రమంగా వెనకపడి ఆగి పోయాయి.

మధ్యాహ్నం పన్నెండుగంటలకి, స్లెడ్జి ప్లాట్ నది దాటుతోందని గ్రహించాడు మడ్జి. కొన్ని కొండగుర్తులు అతనికి బాగా తెలుసు. ఒమాహా ఇంకో ఇరవైమైళ్లదూరం ఉందని తేలింది. కాని అతను ఏమీ చెప్పలేదు.

అనుకున్నప్రకారం, ఇంకోగంట తరువాత మడ్జి చుక్కాని వదిలిపెట్టి ముందుకువచ్చి తెర చాపలు దింపేసి ముడిచేశాడు చకచక. అవన్నీ ముడిచినా స్లెడ్జి, నడుస్తున్న జోరుతో ఇంకో అరమైలు దూరంపోయి నెమ్మదిగాఆగింది. మంచుతో కప్పుపడిన ఇళ్ళ పైకప్పులు నాలుగు చూపించి, "వచ్చేశాము" అన్నాడు మడ్జి.

ప్రయాణీకులకు ప్రాణం లేచివచ్చింది. అమ్మ య్య! మళ్ళీ నాగరికప్రపంచంలో రైళ్ళు తిరిగే చోటుకు వచ్చిపడ్డామా అనుకుంటూ అంతా బండి దిగారు. ఇక ఫరవాలేదు. తూర్పుకోస్తాకి కావలసి నన్ని రైళ్ళు.

ఫిలియాస్‌ఫాగ్ బండి దిగి, మడ్జికి ఉదారంగా రుసుమూ, బహుమతి ఇచ్చాడు. పాస్పార్టు ప్రేమతో కృతజ్ఞతతో మడ్జిచేతులు పట్టుకు పదేపదే ఊపివేశాడు. తరవాత నలుగురూ కలిసి రైలు స్టేషనుకు వెళ్ళారు.

స్టేషనులో న్యూయార్కుబండి కదలడానికి సిద్ధంగా ఉంది. ఫాగ్‌బృందం పరుగునవెళ్ళి బండిలో పడగానే కదిలింది. ఇది విలాప విహారయాత్ర కాదుకాబట్టి ఒమాహా సందర్శనభాగ్యం కలగ నందుకు ఎవరూ విచారసాగరంలో మునిగి పోలేదు.

రైలు మహావేగంతో సాగింది. అయోవా రాష్ట్రం గుండాపోయి, ఆ రాత్రి డావెన్‌పోర్ట్‌వద్ద మిసిసిపీ నది దాటి, రాక్ ఐలెండ్‌వద్ద ఇలినాయ్ రాష్ట్రం ప్రవేశించింది. మర్నాడు 10 వతేదీ సాయంకాలం 4 గంటలకు షికాగో చేరుకుంది. ఇక్కడనుండి న్యూయార్కుకు 900 మైళ్ళు. ఇక్కడ రైళ్ళకేం తక్కువలేదు. రైలు ఆగగానే బండి మారాడు ఫాగ్. అతను ఎక్కగానే ఆ బండి బయలుదేరి చాలా తొందరగా పరుగెత్తసాగింది—ఫాగ్ అవసరం తెలును కున్న దానిలా. ఇండియానా ఓహియో రాష్ట్రాల

(43-వ పేజీ చూడండి)

అవకాశ దుర్వినియోగం



అనేక సంవత్సరములకు పూర్వం అరేబియా దేశంలో మక్కా పురమునందు "రహిమాన్" అనే గొప్ప ధనికుడూ, ఉమర్ అనే పరమ గర్భదరిద్రుడు నివసిస్తూ ఉండే వారు. రహిమాన్ దేవునియందు భక్తి కలవాడు. ఉమర్ దేవుని యందు భక్తిలేనివాడూను.

ఒకరోజు రహిమాన్ తన ఖర్జూరపు తోటలో చల్లని నీడయందు విశ్రమించి అల్లాని ధ్యానిస్తూఉండగా "ఓ అల్లా నేనేం చేశానని ఇంత దరిద్రుడి నయ్యాను? రహిమాన్ ఏ ఘనకార్యం చేశాడని ధనికుడయ్యాడు; అతనికి సర్వసౌఖ్యాలూ, నాకు దరిద్రమూ ఎందుకు కలిగించావు; ప్రపంచంలోని ప్రజలందరికీ ధనికులవడానికి సమాన అవకాశాలు కల్పించలేదు; ఛీ! నీవు దుర్మార్గుడివి; పక్షపాతబుద్ధి కలవాడవు" అన్న మాటలు వినిపించాయి.

రహిమాన్ కోపంతో "దేవుణ్ణి దూషించే దెవరు? అని బిగ్గరగా అరిచాడు.

"నేను 'ఉమర్'ని. గర్భదరిద్రుణ్ణి. దేవుడి పక్షపాతానికి గురి అయిన దౌర్భాగ్యుణ్ణి" అని ముందుకు వచ్చాడు, పొదల వెనుక నుంచి. అతడు చిరిగిపోయిన దుస్తులు ధరించి చాలా దీనస్థితిలో ఉన్నాడు. అతన్ని చూసి రహిమాన్‌కు జాలీ, దేవుణ్ణి నిందించుచున్నందుకు విపరీతమైన కోపమూ కలిగాయి.

"నీచుడా! దైవాన్ని నిందించడం ఘోరపాపం కాదా! ఒకరి ధనికత్వం, దారిద్ర్యం, వారివారి ప్రవర్తనలను బట్టికలుగుతూఉంటాయి. కాని దేవుడు మాత్రం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఇచ్చాడు. వాటిని సద్వినియోగించుకొనువాడు ధనికుడూ, సౌఖ్యవంతుడూ అవుతాడు. వాటిని దుర్వినియోగించుకొనేవాడు దరిద్రుడై కష్టాల పాలవుతాడు" అని పలికాడు.

ఉమర్ దుఃఖంతో వణుకుతూ, బొంగురుపోయిన గొంతుకతో "మీరు పలికేదంతా సర్వ అబద్ధం. నా తల్లిదండ్రులు బీదవాళ్ళు కనుక నేను బీదవాణ్ణయ్యాను. మీ పెద్దలు బాగా గడించినడబ్బు మీకు వదలడం చేత మీరు ధనికులయ్యారు" అని అరిచాడు.

రహిమాన్ శాంతంతో "నీవాదం, అసత్యమూ నిరాధారమూ అయింది. నేను నామాటలను నిరూపించి నీచేతనే ఒప్పిస్తాను. చూద్దువుకాని" అని శపథం చేసి, ఉమర్‌ను తన భవనానికి ఒంటెపై నెక్కించి తీసుకొని పోయాడు. ఉమర్ దుస్తులు మార్పించి, మంచి ఖరీదయిన పట్టు వస్త్రములను ధరింపజేసేడు. తన యావదాస్తీ అతని పేర వ్రాసి యిచ్చి, నౌకర్లనుపిలిచి "ఉమర్ నేటినుండి మీరు యజమాని, ఇతనిఆజ్ఞలను మీరు శిరసావహించండి" అని చెప్పాడు. రహిమాన్, ఉమర్ విడచిన చినిగిన దుస్తులు ధరించి ఊరవతల ఉండే చిన్న సెలయేటిప్రక్కనున్న పూరిగుడిసెలో జీవించసాగాడు.

అతడు ఆ పాకచుట్టూ ఖర్జూరపుముండ్ల ఆకులతో కంచెకూర్పు చేశాడు. పాడుపడిన పాకను కష్టపడి బాగుచేసాడు. పాకచుట్టూ ఆవరణలో కూరగాయల మొక్కలను నాటి దగ్గరనున్న సెలయేటి నీటిని ప్రతిదినమూ చల్లుచు పెంచసాగాడు. కూరగాయలు పండగా వాటిని దగ్గరనున్న పట్టణములో మంచి ధరకు అమ్ముచూ ధనము ఆర్జించసాగాడు. విశ్రామ సమయములలో గుడ్డతో నేర్పుగా టోపీలు తయారుచేసి వాటినికూడా అమ్మసాగాడు. కొన్నాళ్ళతరువాత తన వద్ద పోగైన డబ్బుతో రెండు ఒంటెలను కొని, సరుకులమోయుటకు వాటిని వ్యాపారులకు కిరాయికి ఇచ్చుచుండెడివాడు. అతడు నేర్పుగా తన ఖర్చులన్నింటినీ తగ్గించుకొని, భోజనార్థము మాత్రము డబ్బుఖర్చు చేయసాగాడు మిగిలినడబ్బు కూడబెట్టి దానిని పెట్టుబడిగాపెట్టి వ్యాపారములో దిగాడు. కొన్నాళ్ళలో అతడు ఆదరిదాపు ప్రాంతములలోని వారికంటె ఎంతో ధనికుడయ్యాడు.

* * *

దరిద్రుడయిన ఉమర్‌కు ఒక్కసారి కలిగిన సిరిసంపదలకు గర్వము హెచ్చింది. ధనమును ఇష్టానుసారము ఖర్చుచేయసాగాడు. అతని లోపములు తెలిసికొని, బెల్లమునకు పట్టే చీమలవలె, లెక్కలేని స్నేహితులు అతన్ని చేరారు. వారితో త్రాగి తందనాలాడుచు నౌకర్లను అదుపులో పెట్టక వారి యిష్టానుసారముగా ప్రవర్తించుటకు వీలు కలిగించాడు. వారు ఆ అదను చూసుకొని చేతికందిన విలువైన వస్తువులు కాజేయసాగేరు. ఉమర్ స్నేహితులు ప్రోత్సాహముతో జూదము నేర్చు

ఆమని హేలలు

ఆచార్య శ్రీవత్స

పరువులు తీసె వసంత విలాసము
పరువము దప్పని భవ్య వికాసము
బుసబుస పొంగెడి పుష్పాడిలంకల
ఉసురుసురను తీవల జొంపములో
పసిపత్రుల గొంతుల మొత్తమ్ముల
కసిరికొట్టు నూతన రక్తిమలో — పరువులు॥

కొసరు కోయిలల కుత్తుకరవళిని
విసరెడి మందానిల వీచికలో
ముసురు తేంట్ల ఝుంకార నినాదపు
ముసుగులలో — మసలెడి పరవడిలో — పరువులు॥

చిగురాకుల శాఖల తళతళలో
పువుబాళల తేనెల సోనలలో
కవగూడిన చిలుకల పలుకులలో
నవయువతీ యువకుల మనములలో — పరువులు॥

కలికి ఫాల్గునుల తెలిచూపులలో
పాలతుక మొదగందపు పూతలలో
అలివేణి కచకుంచ కుసుమముల
పలుకరముల గమగమ వలపులతో — పరువులు॥

అంచల కలరవ వీథుల రొదలో
మించు బర్హిణుల క్రేంకారములో
పొంచి చూచు గువ్వల గువగువలో
గాంచు శారికల పల్కు పల్కులో — పరువులు॥

కలగల చిలుతరగల కదలికలో
మిలమిల మెరసెడి చంద్రకళలలో
వలిగొని మొగసెడి మీనుల బారుల
తెల్లతెలల సునుతెలుపు వెలుగులో — పరువులు॥

పరువులు తీసె వసంతవిలాసము
పరువము దప్పని భవ్య వికాసము.

అవకాశదుర్వినియోగం

కొన్నాడు. జూదములో ధనము సంతనూ ఓడిపోసాగాడు. త్రాగుటకు డబ్బులేక తన స్థిరాస్తిపై అప్పులు చేయసాగాడు. ఒక సంవత్సరము తిరగకముందే అప్పులిచ్చిన వాళ్ళు అతన్ని ఆ భవనము నుండి వెడలగొట్టి అప్పు క్రింద అతని యావదాస్తిని స్వాధీనము చేసుకొన్నారు. ఉమర్ తిరిగి బికారియై పూర్వమువలె బాటలపై భిక్షమెత్తుకొనవలసి వచ్చింది.

ఒకరోజు రహిమాన్ భవనమునకు తెలియక "భిక్షాందేహి" అంటూ ఉమర్ అడుక్కుంటూ ఉండగా రహిమాన్ ఏదో పనిపై బయటకు వచ్చి అతన్ని గుర్తుపట్టి కౌగలించుకొన్నాడు. ఇప్పుడు అర్థమయిందా? ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ ఉన్నత స్థాయిలోకి రావడానికీ, సుఖంగా ఉండటానికీ సమాన అవకాశాలు ఉన్నాయి. కాని కొందరు మాత్రమే ఆ అవకాశాలను సద్వినియోగపర్చి సర్వ సౌభాగ్యాలు అనుభవిస్తారు. ఆ అవకాశాలను గుర్తించక, వినియోగించనివారు దరిద్రులై, పరులనూ, సృష్టికర్త అయిన భగవంతుని నిందిస్తూ బాధలను అనుభవిస్తూ ఉంటారు. "నీవు నాకు ఇచ్చిన అంతటి తరహాకు చెందినవాడవు." భగవంతుడు కావడానికి నేను కల్పించిన మహా అవకాశాన్ని దుర్వినియోగపర్చావు. దరిద్రంతో నేను ధనికుడను కాలేను." అని ఉపన్యసించాను.

"బాబూ! నా కళ్ళు తెరిచారు. ఇకెప్పుడూ దేవుణ్ణి నిందించను" అంటూ రహిమాన్ కాళ్ళపై పడ్డాడు, భోరుమని

80 రోజులలో భూప్రదక్షిణం

(89-వ పేజీ తరువాయి)

గుండా పోయి, బయల్దేరిన 16 గంటలలో ఓహియో నగరం చేరుకుంది 11 వ తేదీ రాత్రి తొమ్మిది గంటల ముప్పైఐదు నిముషాలకు జెర్సీ నగరం చేరింది హడ్సన్ నదీతీరానఉన్న ఈ తూర్పు కోస్తా రైల్వే కేంద్రంనుండి ప్రతిరోజూ 51 ప్రయాణీకుల రైళ్ళు, 81 సామాను బళ్ళు బయల్దేరుతూ ఉంటాయి అన్ని బళ్ళు వచ్చి దిగుతూ ఉంటాయి పక్కనే నదిపొడుగునా మైళ్ళకొద్దీ రేవులు వున్నాయి స్టీమర్లు, పడవలు వగైరాలతో కిటకిటలాడుతూ సందడిగా ఉంటాయి న్యూయార్కులో వ్యాపారం అంతా ఈ రేవుల మీదుగానే సాగుతుంది అహోరాత్రాలూ ఎక్కి దిగే ప్రయాణికులతో, ఎత్తే దించే సరుకులతో చైతన్యవంతంగా ఉంటుంది.

ఆ రాత్రి 9—35 గంటలకు ఫిలియాస్‌ఫాగ్ ప్రయాణంచేస్తున్న రైలు రేవులో క్యునార్డ్ నౌకాసంస్థవారి రేవుపక్కగా వచ్చి ఆగింది దీనినే బ్రిటిష్ అండ్ నార్త్ అమెరికన్ రాయల్ మెయిల్ స్టీమ్ పాకెట్ కంపెనీ అంటారు

ఈ రేవునుంచి లివర్‌పూల్ వెళ్లే స్టీమరు "చైనా," ముప్పై అయిదు నిముషాల క్రితమే బయల్దేరివెళ్ళిపోయింది!

అది పోవడంతోపాటు ఫిలియాస్‌ఫాగ్ చిట్ట చివరి ఆశను, ఆశల కొనఊపిరిని కూడా పట్టుకు పోయింది ఓడల కంపెనీలు చాలా ఉన్నాయి ఫ్రెంచి ట్రాన్సట్లాంటిక్, వైట్‌స్టార్‌లైన్, ఇన్మన్, హాంబర్గ్ వగైరాలు ఉన్నాయికాని, ఫాగ్ అవసరానికి ఆదుకుని ఇంగ్లాండు పరుగెత్తే ఓడ ఒక్కటికూడా లేదు ఫ్రెంచి కంపెనీ నౌక పెరియర్ 14 న బయర్దేరుతుంది అదీ సరాసరి లివర్‌పూల్ వెళ్ళదుట హావర్, సౌతాంప్టన్‌ల మీదుగా చుట్టూ తిరిగి మజిలీలుచేసి మరీ వెళ్తుంది ఈ వైనాలన్నీ ఫిలియాస్‌ఫాగ్‌కు క్షుణ్ణంగా తెలుసు బ్రాడ్‌షా (మార్గదర్శిని)లో అన్నీ ఇంతకుముందే చూసుకున్నాడు

ఓడ తప్పిపోయిందనగానే పాస్పార్టు ఉసూరు మని కుప్పకూలిపోయాడు 35 నిముషాల తేడాలో తప్పిపోవడం అతనికి గొడ్డలిపెట్టులా తగిలి మరీ బాధించింది దారిపొడుగునా పడ్డ యాతనలు, పెట్టిన ఖర్చులు—తనకోసం ఎంత అయిందనీ!—ఆపైన ఇపుడు ఓడిపోతున్న పందెం మొత్తం అన్నీ కలిసి ఫిలియాస్‌ఫాగ్‌ను సర్వనాశనం చేసే శాయి అంతటికీ కారణం తను

ఫాగ్, పాస్పార్టును పల్లెత్తుమాట అనలేదు "రేవు చూసుకుందాం పదండి" అని మాత్రం అన్నాడు తిన్నగా ఊళ్లోకివచ్చి బ్రాడ్వేలోని సెంట్ నికోలస్ హోటల్‌లో బసదిగారు నిశ్చింతగా, హాయిగా నిద్రపోయిన ఫాగ్‌కు ఇట్టే తెల్లవారింది కాని, అయుదా పాస్పార్టులకు క్షణమొక యుగంగా యాతనగా గడచింది

డిసెంబరు 12 వ తేదీ ఉదయించింది లండన్ రిఫారం క్లబ్బులో ఫాగ్ నిలబడవలసిన వేళ డిసెంబరు 21 రాత్రి ఎనిమిది గంటల నలభై అయిదవ నిముషం అంటే ఉన్న వ్యవధి 9 రోజుల 13 గంటల 45 నిముషాలు 'చైనా' స్టీమరు అందివుంటే ఫాగ్ సునాయాసంగా నిర్ణీత సమయానికి చేరేవాడే.

అయుదానుక్షణం వ్యవధిలో బయల్దేరడానికిసిద్ధంగా ఉండవలసిందిగా చెప్పమనిపురమాయించాడు

రేవులో వందలకొద్దీ ఓడలు పడవలు వున్నాయి అక్కడినించి రోజుకు ఒక వంద అయినా బయల్దేరుతూనే ఉంటాయి ఫాగ్ చూసినవాటిలో చాలవరకు తెరచాప పడవలు అవి పనికిరావు ఆఖరు ప్రయత్నంకూడా కలిసిరాలేదని తేల్చుకుని కదలిపోబోతున్న ఫాగ్‌కు కొద్ది దూరంలో ఒక సరుకులపడవ కనబడింది అది స్టీమరే పొగ వదుల్తోంది బయల్దేరేలా ఉంది వెంటనే ఒక పడవచేసుకుని ఫాగ్ ఆ స్టీమరు దగ్గరకు వెళ్ళాడు దాని పేరు 'హెన్రియెట్టా' ఇనప రేకులతో దిట్టంగా కట్టుదిట్టంగా ఉంది. పై భాగాన చెక్కవేశారు

ఫాగ్‌స్టీమరుపైకెక్కి కెప్టెనును చూడాలన్నాడు.

కెప్టెన్ నడివయసు మనిషి సముద్రంమీద తిరిగి పెరిగినట్టుంది అతని వాలకం. కోపిష్టిలా కనిపించాడు అందుకు తగ్గట్టే మనిషి ఎర్రగా ఉన్నాడు జుట్టు మరీ ఎర్రగా ఉంది భారీ విగ్రహం. విశాలమైన ఛాతీ సున్నితం అనతగ్గ లక్షణాలు ఏవీ కొట్టొచ్చినట్టు కనబడవు మనిషి మాత్రం కొట్టొచ్చేలాగే ఉన్నాడు

"మీరేనా కెప్టెన్?"

"నేను"

"నా పేరు ఫిలియాస్‌ఫాగ్ మాది లండన్"

"నన్ను ఆండ్రూస్పీడీ అంటారు. కార్డిఫ్ స్వస్థలం"

"మీరు ఓడ వదలబోతున్నారా?"

"ఇంకో గంటలో"

"ఎందాకా?"

"బోర్డో"

"సరుకేమిటి?"

"తోపల కంకరపోశాం. అంతే సరుకేంలేదు. మామూలు బరువు తప్ప

"ప్రయాణికులు ఎవరైనా ఉన్నారా?"

"లేరు ఎక్కించుకోను"

"స్టీమరు వేగంగా పోతుందా?"

"పది, పదకొండు నాట్‌లు. హెన్రియెట్టా గురించి ఎవరినడిగినా చెబుతారు"

"నన్ను లివర్‌పూల్ తీసుకెళ్తారా? నాతోపాటు మా వాళ్ళు ముగ్గురున్నారు"

"లివర్‌పూలా? ఇంకా నయం చైనా రమ్మన్నారు కాదు"

"లివర్‌పూల్‌కు రమ్మన్నాను. అంతే"

"రాను"

"రారా?"

"ఉహు" నేను బోర్డో వెళ్ళాలనుకున్నాను అక్కడికే వెళ్తాను"

"ఎంత డబ్బిచ్చినా అంతేనా?"

"ఆహా ఎంతిచ్చినా అంతే"

కెప్టెన్ సరస గాాసే [illegible]

"ఈ స్టీమరు స్వంతదారు నేనే ఇది నాదే అన్నాడు కెప్టెన్

"అయితేదీనికిసరుకెత్తిస్తాను కిరాయికిస్తారా?"

"ఇవ్వను"

"ఇవ్వరా?"

"కావలిస్తే అది నేనే కొనేస్తాను"

ఫాగ్‌కేమీ పాలుపోలేదు. హాంకాంగ్‌లో బేరమాడినట్టు ఇక్కడ చెల్లదు టాంకడియర్ కెప్టెనును ఆశపెట్టినట్టు ఇతన్ని లొంగదియ్యడం కష్టం. ఇంతవరకూ డబ్బు ఎంతలేసి గండాలను తప్పించింది ఇప్పుడు అది చెల్లలేదు, బెలూనుమీద దాటాలను కుంటేతప్ప ఇపుడు అద్దరి చేరాలంటే ఓడ కుదుర్చుకోకతప్పదు బెలూనును నమ్ముకు తిరగడంవల్ల ప్రమాదంమాట అలా వుంచి, సాధ్యపడుతుందని నమ్మకంకూడా లేదు

ఫాగ్‌కి ఇంకో ఉపాయం తోచింది.

"పోనీ బోర్డో తీసుకువెళ్తారా?"

"కుదరదు. రెండు వందల డాలర్లు గుమ్మరించినా సరే" అన్నాడు కెప్టెన్ మొండిగా.

"రెండువేల డాలర్లయితే?"

"ఏది? ఒక్కక్కొరికీనా?"

"అవును. మనిషికి రెండు వేలిస్తాను"

"మీరు నలుగురున్నారన్నారుకదూ?"

"అవును నలుగురం"

కెప్టెన్ స్పీడీ ఆలోచనలో పడిపోయి బుర్ర గోక్కోడం మొదలుపెట్టాడు అది అలా సాగితే తోలు లేచిపోతుందనిపించేలా సాగింది. దారి మార్చకుండానే ఎనిమిదివేల డాలర్లు వచ్చి వడిలో పడతాయి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్న నియమం ఒక్కసారి పక్కకి నెడితే వచ్చే ముప్పేమంది గనక? రెండేసి వేలు పోసి ఎక్కే జనం జనం ఎలా అవుతారు విలవైన సరుకుకిందే జమ

"నేను తొమ్మిదింటికి బయల్దేరుతాను మీరూ మీ వాళ్ళు వేళకి వస్తారా?" అన్నాడు కెప్టెన్ స్పీడీ తెగించి

"తొమ్మిదింటికి "ఓడమీదఉంటాం"అన్నాడుఫాగ్.

అప్పటికి ఎనిమిదిన్నర అయింది, అరగంటలో ఓడ దిగి బండి ఎక్కి హోటలుకు వెళ్ళి అయుదా, పాస్పార్టులను, క్షణంకూడా ఫాగ్‌ను విడచి ఉండలేని ఫిక్స్‌ను వెంటబెట్టుకుని రావాలి ఆ 30 నిముషాలలోనూ కూడా ఫాగ్ కంగారుపడలేదు యథాప్రకారం స్థిమితంగా నిశ్చింతగా పనులు చక్కబెట్టుకున్నాడు ఓడ కదిలేవేళకి నలుగురూ అందుమీద ఉన్నారు

ప్రయాణానికి అవుతున్న రుసుము సంగతి వినగానే పాస్పార్టు నాభిలోంచి 'ఓ' అని బాధాపూరితమైన కేక వెలువడి స్వరావరోహణ శాస్త్రోక్తంగా సాగించి క్రమంగా సముద్ర వాయువులో లీనమైంది

డిటెక్టివ్ ఫిక్స్ ప్రాణం ఉసూరుమంది ఇతగాడిని అరెస్టుచేశాక, బాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు దొరకబోయే మొత్తం ఏమంత ఘనంగా ఉండదనిపించింది ఇప్పటికే చిత్తంవచ్చినట్టు ఖర్చు పెట్టాడు ఇపుడు ఈ ప్రయాణంలో సరదాకి కాసిని నోట్లు సముద్రంలో విసరకుండా ఉండే పక్షంలో ఇంగ్లాండ్ చేరేసరికి అతని సంచిలోవి [illegible]

స్వర్ణలత

(29-వ పేజీ తరువాయి)

వాని కూతురికి గూడా పాఠాలు చెబుతూ అస్పృశ్యతానివారణను గూర్చి ఉపన్యసిస్తూ సంఘంలో ఘనమైన మార్పు తెస్తున్నాడీ పంతులు పాలేరు వెధవలకు చదువు చెప్పితే సరేసరి! అని హుంకరించాడు నరసింహులురెడ్డి 'నా పొలం దున్నకు' అని నిరసించాడు రెడ్డి ఓబన్నను పొలం పని లేక కూలి నాలితో జీవనం చేస్తుండే ఓబన్నకు టైఫాయిడ్ జ్వరం వచ్చింది దిక్కులేని ఆ హరిజనునకు నేనే మందిప్పించానుగాని జబ్బు నయం కాలేదు. నా సమక్షంలో కళ్ళల్లో నీళ్ళు వదలుతు, అదివరకే నోటిమాట పడిపోవడంచేత ఎర్రబిడ్డ చేతిని అప్రయత్నంగా ఆతని చేతిలోనికి తీసుకొని నా చేతిలోపెట్టి ఆశాజనకంగా నా వంక చూచి నమస్కారంచేసే ప్రయత్నంలోనే అతని ప్రాణవాయువులు అనంతవాయువుల్లో లీనమయింది.

ఇంతలో ఈ బస్తీలోని ఉన్నత పాఠశాలలోనికి ప్రమోషన్ కావడము నాతోపాటే స్వర్ణలతను తీసుకొనిరావడం జరిగింది. పెద్దబిడ్డ అవులను మేపుకొంటూంటుంది. ఆ బిడ్డ జీవితం ఎలావుందో మరి జాడలే తెలియవు

ఇది స్వర్ణలత కథ—

"చూడు బాబు—నీకన్నా మాకు ఆప్తులెవ్వరూ లేరు లత జన్మరహస్యం ఈ ఊళ్లో ఇప్పటికి నీకు తప్ప మరెవ్వరికి తెలియదు నా మటుకు నాకు రెండే కులాలనిపిస్తూంటుంది అవ్వైనా మానవులు కృత్రిమంగా ఏర్పరిచినవిగాక ప్రకృతి సిద్ధంగా యేర్పడ్డ జాతులు—అన్ని ఒకటి పురుషజాతి, రెండు స్త్రీ జాతి. బ్రాహ్మణపుట్టక పుట్టినా నాకీ అభిప్రాయం చిన్ననాటినుండే పంటబట్టింది అందుకే మెరపుతీగలాంటి ఈ స్వర్ణలతను నేను పెంచుకొన్నాను. ఈవిడ వివాహం ఒక విషమసమస్య. ఒకవేళ వివాహం జరిగిన వెనుక జన్మ రహస్యం తెలిస్తే! నన్ను మోసగాడని లోకం దూషిస్తుంది ముందు తెలియనిస్తే వివాహం అయేట్టులేదు. ఎట్లో హేమలతను ఒకింటిదాన్ని చేసే భారం నీది జరాభారంతో కృసించిపోయాను ఎదో నీలాగ బుద్ధిమంతుడు చదువుకొన్నవాడుగా చూడాలి" అన్నాడు పంతులు.

ఒక్క వేడి నిట్టూర్పు వదలి పంతులుగారూ ఇంతకూ జాతిలో ఏమీ లేదనింది మనకు తెలిసినదే స్వర్ణలతకేం—అందంలో—చదువులో ఎందునా లోటులేదు. ఎవ్వడైనా కన్నుల కద్దుకొని చేసుకుంటాడు. ఆ విషయంలో ఆలోచిస్తాను పంతులు" అన్నాడు తను.

రవి పడమటికొండలో గ్రుంకుతూండడం గమనించి పంతులు, తాను గృహోన్ముఖు లయ్యారు.

ఓ పదహైదు సంవత్సరా లుంటాయి ఒక నడితరం స్త్రీ పూలు పట్టుకొని చౌదరి గృహంలో అడుగుబెట్టి చౌదరిగారి యిల్లు యిదేనామ్మా అని అడిగింది. స్వర్ణలత మామిడికాయ తురుముతూ 'ఔనండి' అన్నది.

పంతులు 'ఎవరమ్మా' అంటూ వరండాలోనికి వచ్చాడు. ఆ స్త్రీ ఫలానా గ్రామంలో ఫలానా వారి ఇల్లు ...

వులోని మేడ అని, తన కుమారుడు 'రాములు'కు స్వర్ణలతను యిచ్చేవట్ల వివాహం చేసుకుంటామని చెప్పింది.

ఎవరో ముక్కూ మొఖం ఎరుగని ఈవిడ తెచ్చిన పెత్తనం — చౌదరికి నచ్చలేదు "ఆలోచించి వారం రోజులలో చెప్తామని" చెప్పి పంపాడు.

ప్రస్తుతం తాను చౌదరింటికి పోవడం బాగా మానుకొన్నాడు. ఈమధ్యలో వచ్చిన పెత్తనం విషయం తనకు చెప్పాలని ఎంతో ఉత్కంఠత పంతులికి; ఆ సంగతి పిదప తెలిపింది.

లత తన్ను లోలోపలే ప్రేమిస్తోంది. అయినా పంతులతో తానేమని చెబుతుందిగనుక — తాను రాక పోవడం తనకు పెత్తనాలు జరగడం లతకు సుతరామూ ఇష్టంలేదు. వాల్గన్నులు ఎరుపెక్కి కన్నీరు ధారలుధారలుగా కారుతూంటే పయ్యెదతో తుడుచుకొంటూ తన కోసం నిరీక్షింప సాగేది ఒకవేళ తనే వస్తే మాత్రం—ఈ ముగ్ధ ఏమని తన పెదాలువిప్పి చెబుతుంది మగరాయుడైన తనతో. అనంతమైన ఆలోచనలతో ఉంటూంది లత.

పంతు లొకనాడు బజారుకు వెళుతూంటే తాను ఎదురుపడి తన యింటికి తీసుకొని వెళ్ళాడు ఇంటిలో అడుగు పెడుతూనే తన చత్వారపు సులోచనాలలోనుండి బాగా పరకాయించి చూచాడు తన ఎదుటనే ఆనాడు తనింటికి పెత్తనానికి వచ్చిన వనిత

'మా అమ్మగారు పంతులూ" అని పంతులకు పరిచయం చేశాడతను మాంచి విందులతో సుష్టుగా భుజించి తాంబూలధారణ చేసుకొంటూ "ఇంతటి త్యాగివని తెలియలేదు రావూ—నీవు నిజం తెలిసి మా స్వర్ణలతనే కట్టుకోడానికి సిద్ధపడ్డావు వేయేండ్లు చల్లగా వర్ధిల్లు బాబూ" అన్నాడు

ఎరుపెక్కిన కన్నులను అందులోనుండి కారే కన్నీటికణాలను పయటతో తుడుచుకొంటూ లత గుమ్మంలోనికి తొంగి చూచింది. పంతులు వస్తున్నాడు పంతులు 'అమ్మా రావు తల్లే ఆనాడు పెత్తనానికి వచ్చింది'

"మా రాములు" అని ఆమెఅంటే ఎవరో అనుకున్నాము నీ భాగ్యం పండిందమ్మా — రావుతో నీ దాంపత్యం పసిడికి తావి అబ్బినట్లుఅంటూ గదిలోనికి వెళ్ళాడట. నిలువు టద్దంముందు నిలబడి తన అందచందాలు తీర్చి దిద్దుకొనే లతకు గుమ్మంలోనుండి తాను లోనికి రావడం అద్దంలో అగుపించింది ఆమె వెంటనే దరహాసంతో తిరిగి తనవైపు తిరిగి చూచి, లజ్జతో అవనతముఖియైనది పిదప తన అర్ధాంగిగానే గాక తనతోపాటు తాను పని చేయు పాఠశాలలో ఉపాధ్యాయినిగా నియమింపబడింది లత

*　　　*　　　*

బల్లపైన గ్లాసు పెట్టిన శబ్దానికి ఉలిక్కిపడ్డ రామారావు అనంతమైన ఆలోచనలకు స్వస్తి చెప్పాడు ఎట్టఎదటనే అమృతంలాంటి కాఫీ వున్నా! దా న్నాస్వాదించాల్సిన తలంపు ఒకవైపు వున్నా తన జీవితనిదాఘంలో పారిజాత సుమాల సౌరభాన్ని మోసుకొని పరతెంచు మలయమారుతంలాంటి అమృతమయిని తన స్వర్ణలతను

ప్రేమాయణం

(37-వ పేజీ తరువాయి)

చూడాలనుకోకుండా మిత్రద్వయం వైపు హఠాత్తుగా చూచింది. చూచి వాళ్ల కిక్కడ పనేమిటాని సందిగ్ధంలో పడింది

పార్వతీశం, ఉషారాణి చూపు లేకమయ్యాయి. ఇద్దరూ ఒక్క ముక్కయినా మాటాడుకోకుండా ఒకళ్ల కళ్ళు మరొకళ్ళు అప్పు లిచ్చేసుకొన్నారు

వాళ్లిద్దరి 'యిది' అర్థంకాని సుశీల మధ్యన కలగజేసుకొంది.

"వీడు మా అన్నయ్య !" పార్వతీశాన్ని పరిచయం చేసింది

"వీడు భవదీయుడి మిత్రుడు గుర్నాథం" సుశీలమాట అతన్ని యీ లోకంలోకి దించింది.

ఇంతలో సూపర్నెంటుగారిమాట విన్న పార్వతీశం అల్లకల్లోలంలో నిండుగా మునిగిపోయి వూపిరాడక సతమతమైపోయాడు

"మనం కలుసుకొని చాన్నాళ్లయిందిరా సాంబం! అయిదేళ్లక్రితం కాకినాడలో ననుకొంటా మా పెద్దమ్మాయి పెళ్లికి కల్సుకొన్నాం" పార్వతీశం నాన్నని 'ర' కారాంతంతో పిలిచాడు సూపర్నెంటు.

"ఆఁ . ఏవిటో జీవితం డల్‌గా గడుస్తోందిరా రాఘవా." నాన్నకూ, ఈయనకూ ఇంత పాటి స్నేహమున్నదానుకొన్న పార్వతీశం గబగబా గుండె బాదేసుకుని ఎగిరి గంతేయాలనుకున్నాడు కాని—అంతలోనె గుర్నాథం తన గురించి సూపర్నెంటుకు చెప్పిన ప్రతి మాటా గుర్తుకొచ్చేసరికి లబోమని నీళ్ల నమిలాడు

"వాడేరా మావాడు బియస్సీ ఫైనలియరు చదువుతున్నాడు" నాన్న తనను పరిచయం చేశాడు

"శ్మోవిటీ ఇతనా మీవాడు అల్లా చెప్పు. మీవాడు నా కెప్పుడో తెలుసూ. మా యింటి దగ్గరే రూము మా అమ్మాయి క్లాసుమేటూ, బుద్ధివంతుడూను. నాకు నచ్చాడు గూడా. గుడ్ .. ఆ అన్నట్టు మీ అమ్మగా రెప్పుడు పోయార్రా ?" సూపర్నెంటు అడిగాడు

"ఇప్పటిసంగతా పాతికేళ్లనాటి దైపోయింది ! ఏఁ—అలా అడిగావ్"

"ఏంలేదు. ఏంలేదు" అంటూ పార్వతీశం వైపు చూడబోయాడు అప్పటికే ఆయన అవతారం చూచి (చేతిలో వాకింగ్ స్టిక్కున్నదని గమనించ ప్రార్థన) గుర్నాధాన్ని ఆయనవైపు తోసి పరుగెత్తాడు, పార్వతీశం.

"వరేయ్ — సర్ది చెప్పి నీ పెళ్లిచేయిస్తా గాని ఫీజు ఏభై ఎనిమిది. 'హల్లో' అవుతుంది. ఆఁ ... ఖాయమేగా" — అంటూ సూపర్నెంటువైపు నడిచాడు గుర్నాథం.

పరుగెత్తుతున్న పార్వతీశాన్ని, సర్ది చెప్పపోతున్న గుర్నాధాన్ని చుస్తూ సూపర్నెంటూ, సూపర్నెంటు గారమ్మాయీ, యిద్దరూ నవ్వుకొన్నారు. సంగతేవిటో తెలియని సాంబశివంగారు తెల్లమొగం వేశారు. ★

వనితా వాణి

మగువల మనసులు

"మగువల మనసులు" చాలా మన్నితంగా, ఆడవాళ్ళకు బుద్ధి చెప్పేలా ఉండటంలో విచిత్రమేమీలేదు. ముఖ్యంగా భర్త ఇంటికొచ్చినప్పుడు (ఆఫీసునుండి) వారిని సంతోషంగా ఆహ్వానించటమే శ్రీమతుల ముఖ్య కర్తవ్యము.

వి. సరస్వతి (అనంతపురము)

* * *

వి. పి. రమాదేవిగారు వ్రాసిన "మగువల మనసులు" అనే వ్యాసం చాలా బాగుంది. చక్కని ఉదాహరణలతో వ్యాసాన్ని రూపొందించారు. మగువలు భర్త మనస్తత్వాన్ని గ్రహించి, అతని కిష్టమగు రీతిని నడుచుకుంటేనే సంసారం స్వర్గం అవుతుంది.

ఎ. కె. శ్వరి (అమలాపురం)

* * *

కుమారి వి. పి. రమాదేవిగారు వ్రాసిన 'మగువల మనసులు' వ్యాసం చాల బాగుంది. "తల్లి దండ్రుల విరుద్ధభావాలు, పోట్లాటలు పిల్లలలో పాటంతటా అవే నాటుకుపోతాయి. పిల్లవాడు పెరిగి పెద్దవుతున్నప్పుడు అట్టి అనేవి విషం కంటే చురుగ్గా పని చేస్తాయి. ఈ వాక్యాలు అక్షరాల నిజం.

కుమారి కె బాలసుందరి (వెలిచేరు)

* * *

వేసేది యక్షప్రశ్నలు

"వచ్చేది పెండ్లి చూపులకు" అనే వ్యాసం చాలా బాగుంది. కుమారి "పద్మలక్ష్మి" గారికి మా అభినందనలు. ఆ వచ్చేవారువేసే ప్రశ్నలు చాలా తమాషాగా వుంటాయి. మేమే మగపెళ్ళివారంగదా అని ధీమాతో ప్రశ్నలు వేస్తారు అందరూ అట్లాంటివారు అనికాదు నా ఉద్దేశం ఈ వ్యాసము అక్షరాల జరిగింది జరిగినట్టు వ్రాశారు.

టి. పద్మకుమారి, టి. కామేశ్వరి (రామచంద్రపురం)

* *

సోదరి పద్మలక్ష్మిగారు వ్రాసిన ఈ వ్యాసము బాగున్నది. రచయిత్రి చెప్పినట్లు, పెండ్లి చూపులకు వచ్చేవారి ప్రశ్నలకు అంతు ఉండదు. ప్రత్యేకముగా పెండ్లి చూపులకు ఆడపిల్లయుగలవారికి చాల డబ్బు ఖర్చు అవుతుంది. టిఫిన్ కాఫీలేగాక వెంటవుండి వచ్చే వారందరకు రైలు ఖర్చులు ఇవ్వాలి. దగ్గర కు అయితే ఇబ్బంది లేదు. ధనవంతులకు బాధలేదుకాని మధ్య తరగతివారు ఈ ఖర్చులు భరించుట చాల కష్టము. ఇది అనుభవముమీద వ్రాస్తున్నాను. మా అక్క పెండ్లి చూపులకు మాకు రైలు ఖర్చులకు డబ్బు ఖర్చు అయినది. డబ్బు పోయినా ఫలితం దక్కలేదు.

గొట్టుముక్కల సత్యవాణి (శ్రీ[illegible]పురం)

* * *

పద్మలక్ష్మిగారూ! మీరు వ్రాసిన సంఘటనల వంటివే, నేనూ చూశాను. వచ్చినవారు (కొందరు) అమ్మాయి వయస్సు ఊహించి మొహంమీదే చెప్పేస్తారు. ఒకసారి నేనూ మా పెద్దమ్మగారు మా అన్నయ్య కోసం అమ్మాయిని చూడ్డానికి వెళ్ళాము. మా పెద్దమ్మ చాదస్తం మనిషిలెండి. అమ్మాయి నోట్లో పళ్ళు [illegible] ఈ విధంగానే ఉంటాయి, పెళ్ళిచూపులు. కొంతమంది అమ్మాయి ముఖంమీదే అన్ని విషయాలు అడిగేస్తారు. అలాంటివాళ్ళ దగ్గరుంటే ఎప్పుడు పోదామా అనిపిస్తుంది.

పి. సత్యవతి (విశాఖపట్నము)

* * *

మగవారికెందుకు అందం?

"మగవారికి అందం" వ్యాసం నన్ను బాగా ఆకర్షించింది. నిజంగానే మగవారికి అందం అక్కరలేదు. నన్నడిగితే స్త్రీ పురుషులెవరికీ కూడా అందమే ప్రధానంకాదు. కనీసం అందవిహీనులు అంగవిహీనులు కాకపోతే చాలు. ఎవరికైనా గుణమే ముఖ్యం. చిత్రాలు బాగా వేసిన 'రేఖ'కు ధన్యవాదాలు.

బాల ([illegible])

* * *

"మగవారికి అందం" అనే వ్యాసం చాలా బాగుంది. సాధారణంగా భార్యా భర్తలలో ఒకరు బాగుంటే ఒకరు బాగుండరు. ఈడు జోడు సరిపోవుట చాలా అరుదు. అందంతోనేకాదు గుణములతోనయినా సరే!

వి. కుసుమకుమారి (నెల్లూరు)

* * *

విశాలగారు వ్రాసిన మగవారికి అందం అక్కర్లేదంటారు నిజమేనా?" అన్న వ్యాసం అంగీకారయోగ్యంగాలేదు. రచయిత్రి పూర్తిగా అందం అక్కర్లేదని వ్రాసినట్లుగా ఉంది. స్త్రీ కి తనభర్త అందంగా ఉండాలని ఉండదా? తనకు తానుగా ఏ స్త్రీ కురూపి అయిన వ్యక్తిని వివాహమాడటం అరుదు. ఎక్కడో నూటికి, కోటికి ఒకరుంటే ఉండవచ్చు అలాంటివారు. విశాలగారు చెప్పినట్లుగా పురుషులు కాస్త ఒడ్డూ, పొడుగూ ఉంటే సరిపోదు కాని మరీ తనకంటే పొట్టిగావుండి (దానికి తనతో సమానంగా వుండి) పీలగావుంటే ఎలా ఒప్పుకుంటుంది చెప్పండి? పురుషులు నడవడిలోను, తెలివి తేటలోను, స్త్రీలు అందం, పని పాటలలోను శ్రేష్ఠులుగా వుండవలసిన మాట నిజమే కాని పురుషులకు ఎంత అందం అక్కర్లేకపోయినా వారి గాంభీర్యానికి తగిన ఒడ్డూ పొడుగూ వుండాలి.

కుమారి కె. ఆశాలత (వైజాగు)

* * *

విశాలగారు మగవాళ్ళకి అందాల పోటీలు లేవని వ్రాశారు. ప్రపంచంలో అనేక పోటీలు జోరుగా జరుగుతూనే ఉన్నాయి. మిస్టర్ యూనివర్స్, మిస్టర్ వరల్డ్, మిస్టర్ బ్రిటన్ మిస్టర్ అమెరికా, మిస్టర్ ఇండియా అని ఇంకా రాష్ట్ర స్థాయిల వరకే పెద్ద పట్టణాల్లో కూడా ఏటా ఒకరికి శరీర సౌష్ఠవ బిరుదులు యిస్తున్నారు. ఇవన్నీ విశాలగారికి తెలియవనుకుంటా!

అసలు మగవారికి (పై సుదహరించిన) ఉన్న అందం ఆడవాళ్ళ కెక్కడదండి?

అసలికి జంతువుల్లో కూడా మగ జంతువులకున్న గాంభీర్యం, అందం ఆడ జంతువుల కెక్కడిది?

కె. వి. యస్. (మద్రాసు)

★



హిందీతార హెలెన్



శ్రీ గాయిత్రీ ఫిలిమ్స్‌వారి 'శ్రీకృష్ణకుచేల'లో ఒక దృశ్యం.

చిత్ర సమీక్ష :

కరుణా సముద్రుని లీల "కృష్ణకుచేల"

"మహాత్ముల పాదధూళినా శిరమున దాల్తు మీర టకు జేరకుడంచుయముండు కింకరోత్కముల శావబెట్టునట" అని కరుణాపయోనిధియైన దాశరథిని ఒక మహా భక్తుడు వర్ణించాడు. సాక్షాత్తు శ్రీ మన్నారాయణుడే, కృష్ణుడుగా, ఒక మహా భక్తుని కాళ్ళు కడిగి ఆ జలం తనశిరస్సుపైన చల్లుకున్నాడు ఆ మహాభక్తుడే కుచేలుడు. కుచేలుని ఉదాత్త, పవిత్ర గాధను, చేతనైనన్ని చేర్పులతో గాయత్రీ ఫిలింస్‌వారు 'కృష్ణ కుచేల' అనే పేరుతో చిత్రంగా నిర్మించారు.

శ్రీ కృష్ణుడు, బలరాముడు, కుచేలుడు సాందీప మహర్షివద్ద విద్య నభ్యసిస్తారు శ్రీ కృష్ణుడు, కుచేలుడు అతి సన్నిహితులవుతారు

అత్రిమహామునిచేసే యాగానికి, సాందీపులు వెళ్తారు సమిధలు, తదితర సామగ్రి తీసుకు రావటానికి వెళ్ళిన కృష్ణుడు కుచేలుడు అడవికి వెళ్ళి, వర్షంవచ్చినందువల్ల గుహలో తలదాచుకుంటారు సాందీపమహర్షి ఇంటికివచ్చి కృష్ణ కుచేలులు కన్పడకపోవటంతో వెదకటానికి అడవికివెళ్ళి వారిని ఇంటికి తీసుకు వస్తాడు తమకొక కుమారుడు ఉండేవాడని, జలగండంలో మరణించాడని సాందీపపత్ని బలరామ కృష్ణులకు తెల్పుతుంది. బలరామకృష్ణులు నాగలోకంవెళ్ళి, అక్కడ నాగరాజువల్ల తమ గురుపుత్రుని మరణానికి కారణం పంచజనుడనే రాక్షసుడని తెలుసుకొని వాణ్ణి వధించి, యమధర్మరాజు దగ్గరనుండి గురుపుత్రుడు ప్రదీపుణ్ణి బ్రతికించి తీసుకొని వస్తారు

కుచేలుడు, శ్రీ కృష్ణుడు విద్యాభ్యాసం తర్వాత విడిపోతారు కుచేలుడు చేది దేశంలో నివాసం ఏర్పరుచుకొని, వామాక్షి (కన్నాంబ) అనే ఆవిడను వివాహమాడి, బహుకుటుంబీకుడై ఆర్జిత విజ్ఞాన సద్వినియోగమేపరమావధిగా, నందగోపాలుని లీలా విలాసచింతనమే అనుష్ఠేయంగా జీవనం చేస్తుంటాడు బావకుక్కుటశాస్త్రి (రామన్నపంతులు) చేదిపతి శిశుపాల మహారాజు (ముక్కామల) దగ్గర రాజగురువు గౌరవం పొందుతుంటాడు కుక్కుటశాస్త్రి కుమారుడు సునందుడు (పద్మనాభం) మామగారి వద్దనే విద్య నభ్యసిస్తూ, ఆయన కుమార్తె (రాజశ్రీ)ని ప్రేమిస్తాడు మామగారికి చేదోడు వాదోడుగా వుంటుంటాడు

చేదిపతి శిశుపాలుడు (ముక్కామల), రుక్మిణిని (మోహన) వివాహ మాడాలని సంకల్పిస్తాడు ఆమె కృష్ణుని ప్రేమించి సందేశం పంపిస్తుంది స్వయంవర సన్నాహాల్లో వున్నప్పుడు, ఆర్యాదేవి ఆలయంనుంచి వస్తున్న రుక్మిణిని శ్రీ కృష్ణుడు (రఘురామయ్య) రథంమీద ద్వారకకు తీసుకు పోతాడు అవమానంతో తపించిపోతున్న శిశుపాలుడు తన రాజ్యంలో కృష్ణ నామస్మరణాన్ని నిషేధిస్తాడు రాజగురువు కుక్కుటశాస్త్రి, శిశుపాలునిపక్షం తిరగనందుకుగాను తనబావ కుచేలునితో స్పర్థ పెంచుకుంటాడు తన కుమారుడు సునందుడు కూడా తనకు ఎదురు తిరగటంలో రెచ్చిపోయి కుక్కుటశాస్త్రి, కుచేలుడు, కృష్ణుని ధ్యానిస్తున్నాడని చెప్పి రెచ్చగొడ్తాడు ఆ పేరు వింటేనే మండిపడే శిశుపాలుడు తన రాజ్యంలో తన విరోధిని పూజించేవాడు కూడా ఒకడున్నాడని వినటంతో, వెంటనే కుచేలుని, అతని సమర్థించిన సునందుణ్ణి [illegible] వేయిస్తాడు

ఇక్కడ కుచేలుని కుటుంబం కుచేలాలు కూడా లేనిస్థితిలో బాధ పడుతుంది అన్నగారింటికివెళ్తే అవమానించి పంపుతారు కుచేలుని భార్య వామాక్షి తీరని మనోవ్యాధితో మంచం పడుతుంది

తన భక్తుడు, బాల్యమిత్రుడు మిత్రుడు దీనాతి దీనావస్థలోవున్నా, శ్రీ కృష్ణుడు తన మేనత్త కిచ్చిన మాట ప్రకారం నూరు తప్పులదాకా శిశుపాలుని మన్నించాల్సివస్తుంది

ధర్మరాజు రాజసూయం చేస్తాడు. కౌరవులతోపాటు, పాండవుల బంధుగైనందువల్ల శిశుపాలుడు కూడా రాజసూయానికి రావటం జరుగుతుంది. ప్రప్రథమంగా పూజార్హుడెవ్వరని ధర్మరాజు కురువృద్ధుని అడుగుతాడు భీష్ముడు కృష్ణునిపేరు సూచించగానే శిశుపాలుడు కృష్ణుని యోగ్యతను విమర్శిస్తాడు దీంతో శిశుపాలుడి శతాపరాధాలు పూర్తయిపోతాయి కృష్ణుడు సుదర్శనంతో శిశుపాలుని సంహరిస్తాడు.



శ్రీ గాయిత్రీ ఫిలిమ్స్‌వారి 'శ్రీకృష్ణకుచేల'లో కన్నాంబ.

శిశుపాలుని మరణంతో కుచేల, సునందులకు స్వేచ్ఛ లభిస్తుంది ఇంటికి తిరిగి వచ్చిన కుచేలుడు ఇంటి పరిస్థితికి విచారపడ్తాడు వామాక్షి, ద్వారకావాసుని సందర్శించమని, భర్తను మళ్ళీ ప్రార్థిస్తుంది కాదనలేక కుచేలుడు ద్వారకకు బయల్దేరుతాడు పెద్దవారి దగ్గరకు రిక్త హస్తాలతో పోరాదని ఇంట్లోవున్న అటుకులు మూట గట్టుకుపోతాడు.

ద్వారకలో ద్వారపాలకులు కృష్ణసందర్శనం లభించదు పొమ్మని కుచేలుని అవమానిస్తారు అంతః పురంలోవున్న ఆర్తత్రాణ పరాయణుడేవచ్చి కుచేలుని మందిరంలోకి తీసుకుపోయి, సన్మానిస్తాడు దేవాధిదేవుని సరస సల్లాపాలలో మైమరచిన కుచేలుడు, అడగాలనుకున్న కోర్కెను అడగలేక ఆయన తీసుకున్నప్పి అటుకులు మాత్రం అర్పించి తిరిగి వస్తాడు

ఈలోగా శిశుపాలుని గురువు కుక్కుటశాస్త్రి, ఆయన భార్య (రమాదేవి) కుచేలుని ఇంటికిచేరి, పూరిగుడిసె స్థానంలోవున్న మహాభవనాన్నిచూచి ఆశ్చర్యపోతారు. వామాక్షి వార్ని ఆదరించి లోపలికి తీసుకుపోతుంది వారు అక్కడే పీఠం వేస్తారు

కుచేలుడు పూరి గుడిసె బదులుగావున్న మహాభవనాన్ని చూచి, దిగ్భ్రమ పొందుతాడు! భార్య వచ్చి సత్కరించి లోపలికి తీసుకుపోతుంది తన వారందరు సకల సౌభాగ్యాలతో వర్ధిల్లటం, గోపాల బాలుని లీలా విలాసమేనని గ్రహించి, తను యథాప్రకారంగా గోవిందనామ సంస్మరణతోనే జీవితం గడుపుతుంటాడు

గంభీర హృదయుడుగా, నిశ్చల భక్తుడుగా, ఆదర్శ గృహస్థు కుచేలుడుగా సి యస్ ఆర్ అసమాన ప్రజ్ఞతో నటించాడు ఇటీవల ఆయన ధరిస్తున్న పాత్రలవల్ల "సి యస్ ఆర్" అంటే "నోసర్" అనుకున్న ప్రేక్షకుడికి ఈ చిత్రంతో తిరిగి ఆయన నటనాసామర్థ్యంమీద గౌరవభావం గలుగుతుంది వామాక్షిగా కన్నాంబ చక్కగా నటించింది కుచేలుని కుమార్తెగా నటించిన రాజశ్రీ, రుక్మిణిగా నటించిన మోహన పైకి రాగల సూచనలున్నాయి.

శిశుపాలుడుగా ముక్కామల, కృష్ణుడుగా రఘురామయ్య, అద్దంకి, ఆకెళ్ళ అప్పారావు, వేమురి రామయ్య ప్రభృతులు యథోచితంగా నటించారు. రంగస్థల నటులను వలువుర్ని చిత్ర రంగానికి పరిచయం చేసినందుకు శ్రీ చిత్రపు నారాయణమూర్తి నిజంగా ప్రశంసనీయులు

ఈ కథకు మూలం ఏదన్నావుందేమో తెలియదు గాని, కథనం మాత్రం కొంత వింతగా వుంది ఆంధ్రులకు పరిచయమైన కుచేలోపాఖ్యానానికి, రుక్మిణీ పరిణయం, శిశుపాలవధలాంటి వాటితో ఏమాత్రం సంబంధంలేదు ఏదైనా, ఇలా కథలను పొసగించటం కూడా ఒక నేర్పే రాజసూయ యాగంలాంటి సన్నివేశం కల్పించినపుడు నిర్మాత మహాభారతంలోని శిశుపాలుని ఉపాలంభన పద్యాలు వాడుకుంటే బాగుండేది సన్నివేశ కల్పనలలో అనౌచిత్యం కొంత వుంది కుచేలుని, ద్వారపాలకులు అవమానించడం, బాల్యమిత్రునకు ద్వారపాలకులచే సం జరిగినా, ఆ భక్తుని ఆర్తనాదం సంత బజారు భజనలాగా మారేదాకా కృష్ణుడు వూరుకోటం (తాపీగా నడుస్తూనే వున్నాడనుకోండి) కొంత బాధ కల్గిస్తుంది పోనీ, భక్తికి పరీక్షనుకున్నా, పైపైపోయేటప్పటికి భజన బృందంగా తయారు చేయకుండావుంటే చాలా బాగుండేది

ఘంటసాలవారి సంగీతం చాలా బాగుంది మాధవపెద్ది, మల్లిక్ ప్రభృతులు పాడిన పద్యాలు చాలా బాగున్నాయి స్వాగతమిదే పావనతులసీమాలా, కొలువైయుండేవా అన్న పాటలు, నిలుపంజాలను నెమ్మనంబు అన్న పద్యం మనోరంజకంగా వున్నాయి

మాటలు పాటలు చిత్రానికి తగ్గట్టుగా ఉన్నత స్థాయిలోనే నడిచాయి

చిత్రపువారి దర్శకత్వం కొన్ని క్రొత్త మార్గాలు త్రొక్కింది విద్యాభ్యాస సకాలంలో శ్రీ కృష్ణుడు "ఎప్పుడో ఒక రోజుననీ చేతి అటుకులు తింటా చూడు" అనటం, తరువాత ఆ అటుకులతోటే సకల సౌభాగ్యాలు కుచేలునికి రావటం ఇందుకు నిదర్శనం స్వగతాలు పాడించటంలో కూడా కొత్త మార్గం అవలంబించారు దర్శకులు ఘనుడా భూసురుడేగెనో అన్న పద్యానికి వీరుపయోగించిన 'టెక్నిక్' బాగుంది. దర్శకత్వపు తీరు చూస్తే ఉత్తరోత్తరా శ్రీ నారాయణమూర్తి ఇంకా మంచి చిత్రాలు తీయగలరనే ఆశాభావం కల్గిస్తుంది. కాని దర్శకత్వంలో ఇంకా కొంత జాగ్రత్త తీసుకుని వుండాల్సింది కొన్ని కొన్ని చిన్న విషయాలు దర్శకులు విస్మరించారేమో అనిపిస్తుంది భోజనం ముందర ఎలాంటి అమంగళవాక్యాలు, అశ్లీలాలు, ఆందోళన కలిగించే ప్రసంగాలు కూడదని పెద్దలంటారు. కాని సాందీపని పత్ని బల రామకృష్ణులు ఫలహార సేవనంలో వున్నపుడుతన పుత్రశోకాన్ని వెల్లడిస్తుంది. ఈ వార్త చెప్పించాలనుకుంటే దర్శకుడు ఇంకో సన్నివేశం ఏదైనా కల్పించి వుండాల్సింది

ఇలాంటి లోపాలు ఏవో ఉన్నా చిత్రాన్నిచూసి ఆనందించటానికి వేమీ అడ్డురావు సున్నితమైన హాస్యం, లలితమైన శృంగారము (రాజశ్రీ—పద్మనాభం) సొంపైన సంగీతం, అసభ్యతకుతావులేని మాటలు, పాటలు, అన్నిటికన్న కరుణ రసాలవాలమైన ఉత్తమ భక్తుని కథ, ప్రేక్షకులను రంజింపజేస్తాయనటంలో సందేహంలేదు కాలక్షేపంలేదే అనుకునేవారు, మహా భక్తుని కథగానైనా నిక్షేపంగా చూడదగ్గ చిత్రం "కృష్ణ కుచేల" ★

"నాగరాజ్."

వార్తాభరణం

జగపతివారి కొత్త చిత్రం

'అన్నపూర్ణ' చిత్రాన్ని నిర్మించి విశాలాంధ్రలో దిగ్విజయం సాధించిన నవ సంస్థ "జగపతి పిక్చర్సు" మరొక చిత్ర నిర్మాణాన్ని ప్రారంభించారు బెంగాలి చిత్రం సాగరిక ఆధారంగా ఈ చిత్ర నిర్మాణం జరుగుతుంది త్వరలో వీరు సెట్సుకు వెళ్ళనున్నారని తెలుస్తోంది

ఈ చిత్రానికి దర్శకుడు వి మధుసూధనరావు సావిత్రి, నాగేశ్వరరావు నాయకీ నాయక పాత్రలు ధరిస్తారట గిరిజ, రేలంగి, రమణారెడ్డి ప్రభృతులు పాల్గొనగలరని తెలుస్తోంది

శ్రీ శ్రీ రచించిన మూడు పాటలను శ్రీ రాజేశ్వరరావు సంగీత దర్శకత్వంలో అప్పుడే రికార్డు చేశారట కూడా ఈ చిత్రానికి కళ జి. వి. కృష్ణారావు, ఛాయ . సి. నాగేశ్వరరావు

ఇద్దరు కొత్త నిర్మాతలు

ఇన్నాళ్ళు సారధీ స్టూడియోలోను, చిత్ర నిర్మాణంలోను చేదోడు వాదోడుగా వుంటున్న సి. వి. ఆర్ ప్రసాద్, తమ్మారెడ్డి కృష్ణమూర్తి ఇకనుంచి విడివిడిగా చిత్రాలు నిర్మించాలని సంకల్పించారు వీ రిద్దరు చిత్ర నిర్మాణంలో నూత్న మార్గాల ప్రవేశించి, తెలుగు తెరకు కొత్త వారిని పరిచయం చేస్తారట

*　　*　　*

మట్టినుంచి మాణిక్యాలు తీయగల దర్శకుడు కె వి రెడ్డి దర్శకత్వంలో విజయా ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న భారీ జానపద చిత్రం జగదేకవీరుడు చిత్ర నిర్మాణం దాదాపు పూర్తయింది ఈ చిత్రంలో యన్ టి రామారావు, బి. సరోజాదేవి, రేలంగి, గిరిజ, ముక్కామల, కమలకుమారి (కొత్త నటి) పాల్గొంటున్నారు. కథ, పాటలు, మాటలు : పింగళి నాగేంద్రరావు సంగీతం పెండ్యాల నాగేశ్వరరావు ఛాయ మార్కస్ బార్ట్లే.

ఈ చిత్రాన్ని ఆగస్టులో విడుదల చేస్తారట

పట్టిందంతా బంగారం

సుచిత్రా ఆర్ట్సు ప్రొడక్షన్స్ అనే సంస్థ పట్టిందలా బంగారం అన్న చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేసుకుంటోంది

ఈ చిత్రానికి మాటలు, పాటలు, కథ : సదాశివబ్రహ్మం, సంగీతం ఘంటసాల. కళ ఈరంకి, ఛాయ రహమాన్, దర్శకత్వం : యోగానంద్.

జమున, హరనాథ్, రేలంగి, గిరిజ, సూర్యకాంతం మొదలగువారు పాల్గొంటున్న ఈ చిత్రా నిర్మాత టి నారాయణరావు వీరు త్వరలో సెట్సుకు వెళ్ళనున్నారు.

జానపద చిత్రం జగదేకసుందరి

రూపక్ మూవీస్‌వారి "సింహళద్వీప్‌కా సుందరి" అనే చిత్రం తెలుగులో "జగదేకసుందరి"గా అన్ని



"క తిప్పటివ గ్రాగు"లో పద్మిని



భరణీ వారి "బాటసారి"లో మోహన, రమణమూర్తి

హంగులు సింగారించుకొని రాబోతూంది హుషారైన కత్తి యుద్ధాలు, వీనుల విందైన సంగీతం, మనోజ్ఞమైన నృత్యాలుగల ఈ జానపద చిత్రాన్ని సరసంగా తెలుగులోకి దింపాలని నిర్మాతలు కృషి చేస్తున్నారు. తర్జుమా కార్యక్రమమంతా జయంతీ స్టూడియోలో జరుగుతోంది

వార్తాభరణం

ఈ చిత్రానికి నిర్మాతలు · పి వి సుబ్బారాయుడు, (ఫ్లడ్‌లైట్స్ సంస్థ అధినేత), యం వి కె పాణి, యన్ విశ్వేశ్వరరావు మాటలు, "మహారథి", పాటలు "పిటూరి, వరప్రసాదరావు సంగీతం టి వి. రాజా.

ఈ చిత్రంలో నిర్మాతలు రామచంద్రరావు అనే గాయకుని (ప్లేబాక్) పరిచయం చేయబోతున్నారు. ఈ రామచంద్రరావు ప్రఖ్యాతగాయనిమణి సుశీలకు సోదరులు

ఈనెలాఖరులోగా చిత్రం విడుదల కాగలదని తెలుస్తోంది. ★



పా ఫిలిమ్స్‌వారి "వీం ధీ వీరుడు"లో శివాజిగణేశన్, సావిత్రి.

హరివంశము

సాందీపనిపర్వం - 19

ఢుంఠి తిరిగి రాలేదు తనకు మనస్సు ఓపలేదు ఢుంఠి మరి సామాన్యుడా! తనకు వానియందు విశ్వాసమున్నది. అతడు తప్పక ఏదియే నొకటి చేయును అయినను కాశియందు తన విరహము, అహరహరము గరగరికలుగా నున్నది. అంబిక అన్నది: స్వామి! కాశికయందు విరహముచేత మీరు మరియు సురియుచున్నారు మరి ఇంకొకరిని కాశికి పంపరాదా?

"శివే! ఢుంఠినిపంపినాముగద! వాడు తప్పక కార్యమును సాధించును. ఆ నమ్మకము నాకున్నది" అన్నాడు తాను.

అంతలో తన దివ్యశ్రోత్రయుగళికి ఢుంఠి ప్రతిజ్ఞ వినవచ్చినది పదు నెనిమిది దినములలోగా ఒక బ్రాహ్మణుడు కాశికి రాగలడని అతడు దివోదాసునకు మాట యిచ్చెను. ఆ బ్రాహ్మణుడెవ్వరు? ఆదివోదాసును ధర్మమువలన కికురించు శక్తిగల సమర్థుడెవ్వడు? "శివే! ఢుంఠి దివోదాసునిముందు ప్రతిజ్ఞ చేసెను. ఇప్పుడు దివోదాసునకు విపరీతధర్మమును బోధించుటకు సమర్థుడెవ్వరు" అని తాను అంబికను ప్రశ్నించినాడు.

తల్లి మందహాసము చేసినది మందరముమీద చిరుతేత ఎండలు ముసరినట్లు, తరిపి వెన్నెలలు విసిరినట్లు వున్నది ఆ మందహాసము. ఆమె అన్నది. "త్ర్యంబక! విష్ణువు నీకు బహు కార్యములయందు సహాయము చేసెను ప్రభువులు త్రిపురాసురులను ఘాతమొనర్చిననాడు ఆయన చేసిన సహాయము అల్పమా? మరి ఇప్పుడును ప్రభువు ఆయన సహాయము నర్థింపవచ్చును."

"సాధు! శివే! సాధు" అని అంబికను మెచ్చుకొని, విష్ణువును తలంచగా ఆయన తనముందు ఆవిష్కృతుడైనాడు ఆయనతో కమలయు, గరుడియు గూడ నున్నారు తాను ఆయనతో వేరు మాట మాటలాడలేదు. 'కమలనాథ! త్రిపురదహనవేళ నీవు నాకు చేసిన సాహాయ్యము ఇట్టిదనరానిది నిన్ను ఆదినారాయణుని, పురాణ పురుషుని, పురుషోత్తముని, అనాదినిధనుని, అస్త్రముగా చేసుకొనికదా నేను త్రిపురాంతకుడైనాను. అప్పుడుకన్న ఇప్పుడు మరియు పెద్ద బెడదవచ్చి నాపై పడినది దీనిని నీవు తీర్పవలయును. ఇప్పుడు ఢుంఠి కాశిలో వున్నాడు. నీవును, వాడును ఏకకార్యపరులై, కార్యమును సాధించి పెట్టవలయును. [illegible] అనినాడు.

మందరమునువీడి కాశికలో ప్రవేశించునరికి విష్ణువు విష్ణువుగాలేడు త్రిపురకాంతల శీలములను ఆయన బుద్ధ వేషమును ధరించిహరించినాడు. దివోదాసుని ధర్మమును గూడ నటులనే పగటి వేషములతో హరింపదలచినాడు. ఆ తలపు కలిగినంతలో ఆయన రూపము మారిపోయినది. సుగతవేషము అంగీకరింపబడినది. తాను, విష్ణువు, పుణ్యకీర్తి నామధేయుడైనాడు. ఆయన మూలభృత్యుడు, గరుడి, వినయకీర్తియైనాడు. లక్ష్మి విజ్ఞానకౌముది యైనది కాశిలో వీరి తీరును మందరముమీదనుండి దివ్యనేత్రములతో కనుగొనిన తనకు ఆశ్చర్యమైపోయినది "శివే! విష్ణువు ఎంతకైనను సమర్థుడు" అనినాడు అంబికతో తాను. ఆమె మందహాసము చేసినది "ప్రభు! ధర్మ సంరక్షణార్థము యుగము, యుగమున పుట్టుట నేర్చిన ప్రోడ ఆయన ఎన్ని చేయలేడు" అన్నది అంబిక. కాశిలో ఇక తన పతాకము తిరిగి ఎగురునన్న ధైర్యము కల్గినది తనకు

కాశిలో విష్ణువు, కమలతో అన్నాడు: లక్ష్మీ! కాశిలో దివోదాసుని ధర్మలక్ష్మిని హరించి, శివధర్మలక్ష్మిని ప్రకాశింపజేయవలసియున్నది. నీవు ఇప్పుడు విజ్ఞాన కౌముదివి తత్త్వము దీమహత్త్వముతో కాశికాపురంధ్రులను ప్రలోభపెట్టవలెను. సుమా! మరినేను పురుషులను ప్రమోషించెదను గరుడి నాకు తోడు. వాడు ఇప్పుడు వినయకీర్తి"

లక్ష్మి "మహాప్రసాదము" అన్నది ఆమె దారిని ఆమె పోయినది తాను గరుడితో, వినయకీర్తితో తన దారిని పోయినాడు వాడు తన జట్టు వానికి తాను సద్గురువు వాని చేతిలో ఒక పటము దానిపై వర మషీతూలికా రేఖతో నాగరలిపిలో ప్రస్ఫుటముగ వ్రాసిన అర్హతాగమ గ్రంథము జట్టు చదువుట తాను వ్యాఖ్యానము చేయుట ఆ వ్యాఖ్యానములో ఆదితత్త్వములన్నియు మారిపోవుచున్నవి "తత్త్వ దృష్టితో చూచినచో భవము ఏమిటి? అనాది ఆభవము భవమును పుట్టించెడి ప్రభువు గిట్టించెడి ప్రభువు ఎవ్వడు? ఎవ్వడూలేడు. భవము వని ఇది అది తనకు తాన ఉద్భవం చెందుతుంది. తనకు తాన విలయమును పొందుతుంది. మరి బ్రహ్మయు, విష్ణువును, శివుడును వున్నారనికదా అందురు! ఉన్నారేపో! వారి బ్రదుకు మాత్రమేమిటి? మన బ్రతుకులు ఏమిటివో, వారి బ్రతుకులు అట్టి [illegible] మన దివాములను కాలము తినివేయుచున్నదా? అటులనే వారి దేహములను కాలము తినుచున్నది. అందువల్ల మనము ఎట్టివారలము, వారు అట్టివారలే. ఓరివినయకీర్తి! ఆహార నిద్రాభయమైథునములు నిఖిలమగు తనూభృద్రాజికి సాధారణ ముద్రలురా! శిష్యా! మరి ఇందులో తారతమ్యము లేలనురా?" విష్ణువు అన్న ఈ మాటలు మందరము మీద నున్న తన చెవులకుసోకి మనస్సు తనకు చివుక్కుమన్నది. మరి విరోధిని జయించుట తన యంతవాడు, తనతో సముడు, తానే అయినవాడు, విష్ణువు ఈ పథకమును ఎత్తెను ఇంతకన్న మార్గాంతరము లేదో! తన మూడు కన్నులను విప్పి తాను మందరగిరి మణికందర సుందర దేశమున నుండి కాశిని అవలోకించగా శివ నవ్వినది. "త్ర్యంబక! విష్ణువువలన నీకు విజయము లభించును. మరల వృషభధ్వజము కాశిలో ముక్తి మండపముపై వెగురును" అన్నది.

కాశిలో పుణ్యకీర్తి నామధేయ కుహనా సౌగత ధర్మ,ధర్మ వ్యాఖ్యానములను ప్రజలు తండోప తండములుగా చేరి వినుచున్నారు విని అహో, అద్భుతావములు చేయుచున్నారు పుణ్యకీర్తి వాగ్ధారా ధోరణి అసికివలె. వరణకువలె, గంగకువలె ప్రవహించుచున్నది. ఒకొక్కసారి ఆయన జనుల వినగా తన శిష్యుడు, వినయ కీర్తితో ఇటు లనును. ఓరి! వినయకీర్తి! ఓరిశిష్య! హంసతూలికాపీన్సు నందునను, రాతి నేలమీదను శయనించు వారికి సరియె నిద్ర! మెరుగుతీగలబోలు మెలత లెందరో కల్గినప్పుడు ఒక్కతొయ్యలియురతికి నెడప్పికినీరు, వంటకమాకలికి, అశేష జంతు సంతతికి ఆత్మ శక్తి కొలది. ఆ కీటమాకైటభాసురాంతకము ఎల్ల ప్రాణికోటికి ప్రాణభయము సమము కాబట్టి తమ యట్ల ఎదిరిని కాన్పు కాన్పు జీవులకు తారతమ్యములు చెప్పుట తగదురా! సర్వ భూతములయందును సమత మేలైనది. కరుణను చేపట్టి హింసను త్యజించినగాని ఇది సాధ్యము కాదురా! పుణ్యకీర్తి ఇంతదనుక ఉపన్యసించి శిష్యునిచూచి హసించి, జనముల దిక్కు "చెదలు, నీర్పేను, మశకంబు, చీమ, నల్లి, అల్పమనుబుద్ధితో హింసను పెట్టబోకుడీ! జనులార! వాని హృదయములలో జీవుడున్నవాడురా! ఇతడు జీవాత్మకంటె వాడు మరి అల్పుడా! మరి స్వర్గము, నరకము అంటే ఎక్కడనోవుండి ఊరేగుచున్నవా? అవి ఇక్కడనే వున్నవి మోక్షము గూడ ఇక్కడనే వున్నది" అని, తిరిగి శిష్యుని తిలకించి "ఓరి

హరిత శివశరణ

వినయకీర్తి! పుణ్యకీర్తి మతమును వినుమురా! ఓరి శిష్యా! స్వర్గం అంటే ఏమిటి? సుఖము. నరకమంటే ఏమిటి దుఃఖము మోక్షము అంటే ఏమిటి ? శరీర త్యాగము శరీర త్యాగమురా ! శిష్యా! మరియు వేదము ఏమి చెబుతున్నది'' అంటూ ఉపన్యసించి

అహహా! వేదము తాన చెప్పును
అహింస్యాత్సర్వభూతాని యం
చ హహా! తానకదా క్రతు క్రియల
పశ్వాలంభమున్ మేదిని
రుహ విచ్ఛేదము చేయ చెప్పు;
అదియుం ద్రోహంబు కాదోకదా!
బహు భాషల్దిరు గంగ ఆడుటలునుం
ప్రామాణికత్వంబులే''

అని ప్రసంగమును నాటికి ముగించినాడు

విషధి కన్యక విజ్ఞాన కౌముదియై అవిముక్తమున పురంధ్రీ జనమానసాకాశములలో తరితీపి వెన్నెలలు కురియు చున్నది. ఆమె ఉపన్యాస చాతుర్యమునకు కాశికా వధూటీ జనము ముగ్ధంఅయిపోతున్నది. ఆమె వాక్కులు వారికి మాధుర్యగుణ ధుర్యములుగా వుంటున్నవి. ఆమె మధుసమయ మంథరగంధసారగిరిగంధవాహలహరికాసాల్ప వానందకందళిత మాకంద ఘుస్పణకిసలయ రసాస్వాదన కషాయ కంఠ కలకంఠకామినీ కోమల కుహూయమానకోలాహలమును అనుకరించు తిన్నని యెలుగునుఆనందకానన కామినీజన మానసాపహారిణి భావోన్మాదకారిణి అవుతున్నది.


బ్రహ్మము ఆనందరూపము అన్నారో, అది తథ్యము. మరి నానాత్వకల్పనమో, మిథ్య ముదిమిని ఇంద్రియ శక్తి మొలివ పోకుండగా మైథున క్రీడయేమర మి ఉరువు సౌఖ్యార్థియైన యాచకునికి పంచ భూతాత్మక ప్రకృతి తనువును ఇచ్చుటపాడి యౌవనము పోయెనా క్రమ్మరరాదు సంచయములు సపరిక్షయములు కడచినపుడు ఈ దేహము క్రిములకో, కాకులకో, కుక్కలకో ఆహారం అవుతున్నది. ఏలా ఆ దేహమున సత్తువయుండగా అర్థించిన వానికి దానిని అప్పనము చేయుటలో తప్పు లెన్నుట ఒప్పా! దాన గుణమునకు కాష్ఠ యెక్కడ? తన్ను తాను ఒకరికి ఇచ్చుకొన్నప్పుడు. విజ్ఞాన కౌముది విజ్ఞాన సౌరభము కాశికా నగరసీమంతినీ హృదయ వాంఛాసురభిళములై, రాజితకామవాదమర్యాదములై మోహనమోహనములై గుబాళిస్తున్నవి. విజ్ఞాన కౌముది వారికి మరియు బోధించుచున్నది. ''ఓ అక్కలార! వావియన్నది కలదా! వర్ణమన్నది వున్నదా! వృద్ధాచారమునే విచారించి చూద్దాము. బ్రహ్మకు మరీచి యెవరు? దక్షుడు ఎవ్వరు? పుత్రులు. మరి కశ్యపుడును బ్రహ్మకు పుత్రుడే కదా! ఆ కశ్యపుడు దక్షుని కన్యకలను పదమువ్వురను వివాహమైనాడు మర్త్యులు, ఇదానంతనులు, అల్ప బుద్ధులు, అల్పపరాక్రములు గనుక ఇది గమ్యము ఇది అగమ్యము అని విచారము చేస్తూ వున్నారు ఇదికాదు. చాతుర్వర్ణ్యముల పుట్టుక యెట్లు? పరమ పురుషుని ముఖ బాహూరు పాదములవలనగదా ఈ వర్ణముల వారు జనించినారు. వారు ఏమి అవుతారు? సోదరులు అవుతారా? కారా! అట్టి వారికి భిన్న వర్ణములు యెట్లు? కావున వర్ణావర్ణ వివేకము బాధ్యము. ఈ బాధ్యము మీరు, కాశికాపురం స్త్రీలు వదిలి పెట్టినచో ఆనంద రస బ్రహ్మ సహోదరమై సుఖమునుమేదురముగా పొందగల్గుతారు''

మందరమున పార్వతి గల్లున నవ్వినది ''స్వామి! త్ర్యంబక! నీవు ఆనందకాననమునందు పెంచుకొన్న మమకారముతో, ఈ దంపతులను ఏమి చేయుచున్నావు స్వామి! ఆ విన్నవు మాటలు సరే! లక్ష్మీ మాటలు వినినారా! మరల మీరు కాశిని బాగు చేసుకొనుటకు పిండ్లను పూండ్లను పట్టునువలె వున్నది'' అన్నది. తాను మెల్లనహసించినాడు

కాశిలో పుణ్యకీర్తి బోధనలు ఆకలేక సాగుచున్నవి. సౌగతధర్మ సౌరభములను ఆయన అవిముక్తమునందంతటను వెదజల్లుచున్నాడు అహింసకన్న పరమ ధర్మము లేదని, హింసను నరక హేతువులైన నరులు పరిత్యజించునదియని చెప్పుచున్నాడు. కాశికా వాసులు ఆయన ధర్మబోధకు ముగ్ధులయిపోవుచున్నారు. స్త్రీలు సరేసరి! వారు విజ్ఞాన కౌముది విజ్ఞాన పథమునబడి స్వైర విహారిణులయి పోవుచున్నారు. కాశిలోవున్న ధర్మములుపోయి నూతన ధర్మములు వినివేశితములవుచున్నవి. స్త్రీలు విశృఖలలు కాగా ధర్మము చెడిపోవుచున్నది మరిడుంఠి పుట్టించు ఉత్పాతముల విషయము చెప్పనే అక్కరలేదు ఇంతటి అండ దొరకగా యోగినీ గణము విజృంభించినది ప్రమథులు చెలరేగినారు. ఈ ఆగడమునకు పరిహారము అన్నట్లు శతానందుడు అవిముక్తములో అశ్వమేధ యాగములు ప్రారంభములు, చేసినాడు పుణ్యకీర్తి ధర్మములు నిరాటంక ధాటితో కాశికా విటంకముల స్కందితములు, రేచితము, ప్లుతములు, వల్గితములు అవుతున్నవి. ఆ ధర్మములను ప్రమథులు బహువేషములు ధరించి కాశికలో ప్రచారము చేయుచున్నారు. యోగినులు ప్రచారము చేయుచున్నారు ఒక యోగిని పుష్పలావికయై, మరి ఒక్క యోగిని బూమెకత్తియయై, మరిఇంకొక యోగిని హస్తాంఘ్రిరేఖా సమాలోకన క్రియా సాముద్రిక జ్ఞాన చతురయై, మరియొక్కర్తుక సలిలాగ్ని వాగ్స్తంభన విద్యా కళాప్రావీణ్యయై, ఇంకొ కర్తు స్వైరంధ్రియై,మరి ఒకర్తు యాచకమ్మయై, మరియునొక్కర్తు మంత్రవాదియై, ఇంకను ఒక్కర్తుక రంగవల్లికా చిత్ర రచన నిపుణయై, చదువుతూ, పాడుతూ, సరసమాడుతూ, కథలు చెబుతూ, నటిస్తూ, వీణ వాయిస్తూ, పొగడుతూ, విరులు కడుతూ, పుణ్యకీర్తి మతమును, విజ్ఞాన కౌముది ధర్మమును ఆనందకాననం అంతటా ప్రచారము చేయుచున్నారు

పుణ్యకీర్తి వినయకీర్తిద్వితీయుడై నగర మెల్లడల క్రుమ్మరిల్లుతూ, సౌగతధర్మోపదేశం కావిస్తున్నాడు ఆయన ఎక్కడకు పోయినను జనము ఇసుక వేసిన రాలుటలేదు ఒక్కరోజున ఆయన అహింసను గురించి ఉపన్యసించుచున్నాడు. మరియొక దివసమున దానమును గురించి ప్రసంగించుచున్నాడు. హింసచేసిన వానికి నరకము తప్పదు. అహింసకునికి స్వర్గము తథ్యము. దానములు అనేకములున్నవి ఎవ్వియు అభిమత దానములను పోలనేరవు భీతునకు అభయదానము, వ్యాధితునకు ఔషధ దానము, శుశ్రూషకునకు విద్యాదానము, ఆకొన్న వారికి అన్నదానము, దానములకెల్లను ప్రశస్తములని సర్వ శాస్త్ర సిద్ధాంతములు ఆలోకించిన పరమ పురుషులు చెబుతున్నారు అని బోధ చేస్తున్నాడు.

మరి ఒక్క రోజున ద్వాదశాయతనతత్వాన్ని వివరించి బోధ చేస్తున్నాడు పుణ్యకీర్తి కర్మేంద్రియ జ్ఞానేంద్రియ పంచకములును, మనోబుద్ధులను కలిసిద్వాదశాయతన సంజ్ఞాకములవు



తున్నవి కాని బహుమంది వాదులు బహు విధము లుగా వీనిని గురించి వాదములను పెంచుచున్నారు. ఆ వాదుల మాటలు పట్టించుకోరాదు ప్రత్యక్ష మైన జ్ఞానమే జ్ఞానము అది ఇంద్రియార్థ సన్ని కర్షచేత ఉత్పన్నమై, అవ్యభిచారి అవుతున్నది మరియు అది వ్యవసాయాత్మికము సర్వ జనులకు తేటతెల్లము. కావున ప్రత్యక్ష జ్ఞానముకన్న మరి ఒక ధర్మం శరీరధారులకు అవలంబనీయంకాదు ఓ కాశికావాసులార! ఈ ధర్మాన్ని మీరు అనుసరిం

హరివంశము

చండి అని హెచ్చరిస్తున్నాడు

కాశిలో సర్వులు సౌగత ధర్మావలంబనం చేస్తున్నారు వర్ణాశ్రమధర్మములు మూలపడిపోవు చున్నది ప్రజలలో ధర్మము క్షీణించగా, రాజునందు గూడా ధర్మ్తశైథిల్యము, శక్తి శైథిల్యములు ఏర్పడుచున్నవి. విచిత్రము ఆయన బుద్ధి ప్రవ్రజనాభిముఖం అవుతున్నది. డుంఠిభట్టారకుడేమో, ఎవరో బ్రాహ్మణుడు, ఉత్తర దేశము నుండి తన్ను ఉద్ధరించుటకు వచ్చునన్నాడు ఆ బ్రాహ్మణు డింతవరకును రాలేదు రేపే డుంఠి భట్టారకుడు పెట్టిన పదునెనిమిది దినముల గడువులో తుది దినము రాజు ఆ దినమునకై ఎచి వున్నాడు

(దివోదాసుని వృత్తాంతము శ్రీ నాథుని కాశీ ఖండము ననుసరించి వ్రాయబడుచున్నది) ★



(7-వ పేజీ తరువాయి)

మాత్రమే ఆక్రమించినప్పుడు బీహార్ ప్రాంతంలో ఉన్న పరిశ్రమకు బీహారీ కానివాడికి ఆధిపత్యం ఎందుకివ్వాలి? ఒక బెంగాలీని అధికారిగా నియమించేవరకు దండ కారణ్య పరిపాలనలో శాంతి నెలకొన లేదన్న విషయం అందరికి తెలిసిందే. బెంగాలీలకు బెంగాల్ కావాల్సివచ్చినప్పుడు, బీహారీలు కూడా అలాంటి కోరిక కోరితే అందులో అభ్యంతరం ఎందుకుండాలి.

దీని అసలు కీలకమంతా మ్యాడ్లీలో వుంది "డా బి సి. రాయ్ మన సహచరుల్లో వృద్ధుడు అందువల్ల ఆయన దోవన ఆయన్ని పోనివ్వండి ప్రా కట్జూ మన చిరకాల మిత్రుడు అందువల్ల ఆయన్నేమీ కదిలించకూడదు. శ్రీ జగజీవన్‌రావ్‌కు కృష్ణమీనన్‌తో సాహచర్యంవుంది. వారికి మద్దతు ఇవ్వాలి భారత్ కాశ్మీర్ సంబంధాల దృష్ట్యా మౌలానా హాఫిజుర్ రహమాన్ సంతుష్టి చాలా అవసరం." ఈలోగా దేశాన్ని వైదేశిక విధాన సమస్య వచ్చినప్పుడల్లా తప్పుదోవ పట్టించవచ్చు మన ప్రధాని మహా నటులు. అందుకే ఆయన 1946 నుంచి రాజకీయ నాటక రంగంమీద ప్రాధాన్యం వహిస్తున్నారు. భారత్‌కు సంబంధించని విషయాలపైన ఎప్పుడు ఎలా దూకుడు చూపాలో ఆయనకు బాగా తెలుసు

అఖిల భారత కాంగ్రెస్ దుర్గాపూర్ సమావేశాన్ని కొద్దిగా పరిశీలిద్దాం నాగపూర్ సమావేశంలో, ఆహార ధాన్యాల గూర్చి ప్రభుత్వ వ్యాపార సంస్థ వ్యాపారంపై తీర్మానం ఉన్నట్లుగానే ఈసమావేశంలో కూడా సమైక్యతపైన ఒక తీర్మానం వుంది సమైక్యతకు భాషతో నిమిత్తం లేనట్లు బెంగాలు అస్సాముల మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటున్నది పార్టీ తీవ్రవాది నాయకుడు శ్రీ యస్. యన్ మిశ్రా ఒక తీర్మానం ప్రవేశపెట్టారు ఈయనకు ప్రణాళికా సంఘంతో సంబంధం వుంది ఎన్నికల్లో పోటీ చేసే ప్రతికాంగ్రెస్‌వాది రు 2500 చెల్లించడంతో పాటు, తన పూర్వపు సేవను తెలిపే ఒక దరఖాస్తు పత్రాన్ని కూడా పూర్తిచేయాలని ఈయన గారు ప్రతిపాదించిన తీర్మాన సారాంశం

కాని ఇందులో రెండు చిక్కులు ఉన్నాయి మొట్ట మొదటిది ఆ చెప్పినపత్రంలో దరఖాస్తుదారు పేర్కొన్న వివరాలు నిజమో కాదో, పరీక్షించే అవకాశమే ఈ తీర్మానంలో లేదు ఇప్పుడు మంత్రి పదవిలోవున్న ఒక వ్యక్తిని తీసుకోండి ఆయన తమ పర్యటనలో ఎన్ని తడవలు వ్యాపారస్తుల అతిధిగా వున్నాడో వెల్లడించమంటే వెల్లడిస్తారా!

రెండోది ఈ సమాచారం ఆ అభ్యర్థికి మాత్రమే పరిమితమా, ఆయన కుటుంబ సభ్యులందరికీ వర్తిస్తుందా? పార్లమెంటుసభ్యునకు ఏ వ్యాపార సంబంధాలు లేకపోయినా ఆయన భార్య పేరనో, కుమారుడి పేరనో కొన్ని వ్యాపార సంస్థలు వుండొచ్చు ఇంక ముచ్చటగా మూడోది వ్యాపారస్తుల, మాజీ సంస్థానాధీశుల కాంగ్రెస్ ప్రవేశాన్ని శ్రీ మిశ్రా నిషేధిస్తారా? పార్లమెంటు కాంగ్రెసు సభ్యులలో చాలా కొద్ది మంది వ్యాపార్లు, కాంట్రాక్టర్లు వున్నారన్నది రహస్యమేంకాదుగదా!

పెట్టుబడిదారులే ఈ సమస్యకు కారకులు ఉదాహరణకి పంచదార పరిశ్రమ కాంగ్రెస్ ఎన్నికల నిధికి విరాళమిస్తే శ్రీ మిశ్రా ప్రభృతులు ఆ విరాళ నిషేధిస్తారా? ఏ పరిశ్రమ ఏ పార్టీకి విరాళమిచ్చినా స్వలాభం చూచుకునే ఇవ్వటం జరుగుతుంది పంచదార పరిశ్రమ కాంగ్రెస్ నిధులకు విరాళమిస్తే (ఇప్పుడు చేస్తున్నట్లుగానే), కాంగ్రెస్ పాలకులు ఇందుకు ప్రతిగా జనాన్ని కాదని ఈ పరిశ్రమను ఆదుకోవాల్సి వుంటుంది ఇది సామ్యవాదం కాదు ఇదే అమెరికా ఇజం .తప్పు అమెరికా పద్ధతి "ప్రజాస్వామ్యం"

అంగోలాపైన ప్రధానమంత్రి ప్రసంగమంతా విషాదమయంగావుంది. పోర్చుగీసు అంగోలా ఆఫ్రికనులపట్ల తమకు చాలా సానుభూతివుందని చెప్పారు పాపం ఆయన పంపగలిగిందల్లా ఆఫ్రికన్ల అభ్యున్నతిపట్ల ఆశాభావం. ఆవును మరి భారత సరిహద్దుల్లోవున్న భూటానీయులకు కూడా తెలును భారతదేశ నిస్సహాయస్థితి. గత రెండు సంవత్సరాలుగా చైనా భారత భూభాగంపై తిష్ఠవేసుక్కూచుందనీ, సంప్రదింపులు చర్చలు, నిరసన—ప్రకటనలతో వార్ని మెడ పట్టి గెంటటానికి భారతం నిర్విరామంగా ప్రయత్నిస్తున్నదనీ కూడా వారెరుగుదురు శ్రీ కృష్ణమీనన్ రక్షణ మంత్రిత్వం క్రింద 'తెగ పెరుగుతున్న' భారత సైనిక బలాన్నిచూచి ఇటీవల పాకిస్తాన్ అలజడి కూడా పొందింది శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వారు మాటతభావతు లేకుండానే చెప్పేశారు పాకిస్తాన్ భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతూ కవ్విస్తోందని అన్నారాయన ఈయన చెప్పినట్లుగా శ్రీ నెహ్రూ చౌ ఎన్ లైతో "సంప్రదిస్తా, సంప్రదిస్తా, ఇంకా . .సంప్రదిస్తా" అని చెప్పగల్గినప్పుడు పాకిస్తాన్‌తో సంప్రదించనని ఎలా అనగలరు?

దుర్గాపూర్ సమావేశం కార్మికరంగాన్నిగూర్చి గుణపాఠం నేర్చింది శ్రీ నందా దుర్గాపూర్ వెళ్ళారో లేదో తెలీదు కానీ, దుర్గాపూర్‌లో జరిగిన సంఘటనలు మాత్రం కమ్యూనిస్టు సమైక్యతను చూపించాయి మూడు ఉక్కు పరిశ్రమల శ్రామిక శక్తి అంతా కమ్యూనిస్టుల అధీనంలోనే వున్నదంటే వింతకావచ్చు అస్సాం నూనె గనుల దగ్గర కూడా సరిగ్గా ఇలాగే వుంది. నిజానికి, భారత ప్రభుత్వం పారిశ్రామిక ప్రాంతాన్నంతటినీ కమ్యూనిస్టుల చేతుల్లో పెట్టేసింది అస్సాంలో వున్న రెండు నూనె పరిశుద్ధి కర్మాగారాలు కమ్యూనిస్టుల వీరి అజమాయిషీ క్రిందే నడుస్తున్నాయి ప్రభావం చిన్నగా రాంచి, బరౌనీ, దుర్గాపూర్, భిలాయ్, అఖరికి రూర్కెలాలో కూడా పాకుకుంది

పోలీసులకు కాంగ్రెసేతర కార్మికులకు మధ్య జరిగిన సంఘర్షణ పురస్కరించుకొని, దుర్గాపూర్ ఉక్కు పరిశ్రమ కార్మికులు సమ్మె చేశారు వీటన్నిటిపైన ఎన్నికల ప్రభావం వుంది కార్మిక శక్తి సుసంఘటితమైతే ఎన్నికల ఫలితా

అను తల్లక్రిందులు చేసే శక్తి దానికి ఏర్పడుతుంది మత సంస్థల నిషేధం ముందుకు రావటంతో, అక్రమమైన సమ్మెలను నిషేధించాలన్న విషయం అడుగున బడిపోయిందన్నా ఆశ్చర్యం లేదు

దుర్గాపూర్ కాంగ్రెస్ తీర్మానంలో ఇంకో విశేషం కూడా వుంది కాంగ్రెస్‌కు కొత్త నెత్తురు ఎక్కించే ఉద్దేశ్యంతో ఇప్పుడున్న వాళ్ళలో మూడో వంతు సభ్యులు పదవులనుంచి తప్పుకోవాలనేది ఈ సూచన కేంద్రమంత్రివర్గంలో శ్రీయుతులు జగజీవన్ రామ్, సత్యనారాయణ్‌సిన్హా 1946 సెప్టెంబరు నుంచి వుంటున్నారు వారూ, శ్రీ యస్ యన్ మిశ్రా కూడా బీహారీలే పై వారిద్దరికి పార్టీ టిక్కెట్లు ఇవ్వకుండా వుండేట్లుగా అధిష్ఠానవర్గాన్ని శ్రీ మిశ్రా అడ్డుకోగలరేమో చూడాలి

20 సంవత్సరాల గతంలోకి తిరిగిచూద్దాం ఈ రోజుల్లో భారత దేశానికి తానే ప్రతినిధినని భావించినట్లుగా కాంగ్రెస్ ఆరోజుల్లో కూడా అనుకుంటూ, అన్ని కులమత విభేదాలను బ్రిటీషువారు సృజించారని నిందిస్తుండేది సరే 1947 ఆగస్టు 15 న తట్టా బుట్టా సర్దుకుని బ్రిటీషువారు వెళ్ళిపోయారు ఆ రోజునుంచి కాంగ్రెసు ఈ దేశానికి ఏకైక అప్రతిహత శక్తిని సంపాదించింది. ఇప్పుడు ప్రశ్నల్లా ఏమంటే అలాంటి కాంగ్రెసు సమైక్యత గూర్చి చెప్పుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందని? ఈ దేశాన్ని,ఏకైక అవిభాజ్య మానజాతిగ తీర్చిదిద్దటంలో కాంగ్రెస్ నిర్వహించిన పాత్ర ఎలాంటిది?.. వీటికి సమాధానం కూడా సమైక్యతా సంఘం చెప్పుకుంది అందులో కుల, మత, రాష్ట్రీయ, భాషాతత్వాలవల్ల ఏర్పడే ప్రమాదాన్ని వివరించింది. సంస్థలను నిషేధించినందువల్ల సమస్యలు పరిష్కారంకావు. మన హృదయాలలో, మస్తిష్కాలలో మార్పు తీసుకురావాలని మహాత్మాగాంధీ చెప్తుండేవారు. ఈ మార్పు తప్పకుండా రావాలి అయితే అది మాటల్లోకాదు చేతల్లో. మన ప్రధాన మంత్రిపైన కూడా ఒక పెద్ద అభాండం పడింది. అది ఇది నాలుగు రైల్వేల పబ్లిక్ సర్వీస్‌కమీషను మూడింటి అధ్యక్షులు షెడ్యూల్డు కులాలవారనీ శ్రీ జగజీవన్‌రామ్ ప్రమోషన్‌లలో మతతత్వాలను ప్రవేశపెడ్తూ ఉత్తర్వు జారీ చేశారనీ అంతేగాక ద్విసభ్య నియోజకవర్గాలు రద్దు చెయ్యటం ద్వారా దొడ్డితోవన ప్రత్యేక నియోజకవర్గాలు ప్రవేశపెట్టారనీ తెలుస్తోంది. కేంద్ర మంత్రి మండలి ఆమోదం లేకుండానే ఆయన ఇదంతా చేయగల్గారా? అసంభవమని స్పష్టంగా తెల్తుంది ఇంకోవిధంగా చెప్పాలంటే ప్రధాన మంత్రి అనుమతితో శ్రీ జగజీవన్ రామ్ చేస్తున్నారన్నమాట ఇలాంటి ప్రాధాన్యమే తమకు కావాలని ముసల్మానులుకోరితే మరి వారిపై ఎందుకో అలుక? సమైక్యతా సంఘ నివేదికమాట నాగపూరు తీర్మానం అమలు మాదిరిగానే! ★

న్నాడు రామయ్య రుక్మయ్యనిచూసి కూచోపెట్టి కుశలప్రశ్నలు వేస్తూ కాఫీకి ఇంట్లో వాళ్ళని కేకే శాడు రామయ్య సుందరం మొహమాటపడుతూ బావ పక్కన కూచున్నాడు సందడివిని లోనుంచి చంద్రంవచ్చి, రుక్మయ్యకి నమస్కారంపెట్టి సుందరం పక్కన కూచున్నాడు చంద్రంచెల్లి 'ట్రే' లో నాలుగు కప్పుల కాఫీ తెచ్చిపెట్టి వెళ్ళింది

"కాఫీ పుచ్చుకో రుక్మయ్యా!" అన్నాడు రామయ్య

"నేను కాఫీ పుచ్చుకోను" అన్నాడు తడుము కోకుండా రుక్మయ్య తాగబోతున్న కప్పుల్ని కిందికి దించి రుక్మయ్యవైపు విడ్డూరంగా చూశారు చంద్రం, సుందరం ఏదో ఘర్షణ తప్పదని సుందరానికి భయంగానే ఉంది

"ఏమిటి విశేషం? అలవాటు తప్పిందా?" అని రామయ్య ప్రశ్న.

"బావకి కాఫీ యిష్టమేనండీ!" అన్నాడు పూరు కోలేక సుందరం

"మరి కాఫీ పుచ్చుకోవేమయ్యా?" అని రెట్టిం చి అడిగాడు రామయ్య.

రుక్మయ్య సుందరం కళ్ళలోకి సూటిగా చూస్తూ—

"ఏమోయ్ సుందరం! నేను పొద్దుణ్ణించీ మీ యింట్లో వచ్చి మంచి నీళ్ళయినా ముట్టానా? చెప్పరాదూ ఆయనకి?" అన్నాడు

సుందరం బెంబేలుపడిపోయాడు ఏమిటి కథ? అన్నట్లు సుందరాన్ని చంద్రం కళ్ళు అడిగాయి

"ఒంట్లో బాగుంటంలేదా రుక్మయ్యా!" అన్నాడు జాలిగా రామయ్య

"దుక్కలా ఉన్నాను. నేను అనుకొన్న పని పూర్త య్యేవరకూ కాఫీలు ముట్టదలుచుకోలేదు. అన్నట్టు రామయ్యా! నీ వంద రూపాయ లివిగోనయ్యా!" అంటూ జేబులోనుండి పది పదిరూపాయల నోట్లు తీసాడు రుక్మయ్య

"ఇదేమి రుక్మయ్యా! నేను డబ్బు విషయంలో నిన్ను బలవంతం చెయ్యలేదే!" అని చిన్నబుచ్చు కున్నాడు రామయ్య

"ఓహో! డబ్బు అడిగింది నీ కొడుకు—కాదు— సుందరం! అయితే, నేను డబ్బు ఎగేస్తాననేకదూ నువ్వు అంత అర్జంటుగా మా సుందరంతో కబురు పెట్టించావ్ పట్టవయ్యా నీ డబ్బూ— దస్కం!"

రామయ్య ఈ ఆకస్మిక సంఘటనతో నోరు మెదపలేదు చంద్రంమటుకు తొణక్కుండా తన నాన్నని ఉద్దేశించి—"అవును నాన్నా! దీంట్లో తప్పేమున్నది? ఆయనకు వీలుగాఉంటే డబ్బు సర్ద మని సుందరంతో చెప్పాను ఆయన్ని ఏ విధం గానూ నేను అగౌరవపరచలేదు డబ్బు అవసరం కాబట్టి అడిగాం అయినా రుక్మయ్యగారికి అంత ఆగ్రహం పనికిరాదని చెప్పండి" అన్నాడు ఆవే శంతో "అలాగా, సరే! ఇదిగో నీ డబ్బు నీకే ముట్ట చెపుతున్నాను రామయ్యా! మన విషయాల్లో జోక్యం కలిగించుకునేందు కెవరయ్యా వీళ్ళు?"

"ఏదో పోనియ్ రుక్మయ్యా! అంత పట్టింపు వద్దు. నా మాటవిని—కాఫీ చల్లారిపోతోంది —

గుణపాఠం

(11 వ పేజీ తరువాయి)

"నేను కాఫీకోసం రాలేదు నువ్వు ఖచ్చితంగా నన్నే డబ్బు అడక్కపోవటం నీ పొరపాటు నీ కొడుకు ఎంతకయినా తగుదునని పెద్దవాళ్ళ మర్యాద పాటించకుండా నా బావ మరిదితో అడిగిస్తాడా? నే వెళ్తున్నా. ఎవరి కొడుకుల్ని వాళ్ళు సమర్థి స్తారేకాని పాతస్నేహాల్ని ఖాతరు చేస్తారా?" అంటూ రెచ్చిపోయి రుక్మయ్య లేచాడు రామయ్య ఇది సహించలేకపోయాడు

"రుక్మయ్యా! ఆగు! ఈ డబ్బు వాపసు తీసుకో నా కవసరంలేదు"

"ఏం, అప్పుడే అవసరం తీరిందా? నే చస్తే ముట్టుకోను ఆ డబ్బు" అన్నాడు, టేబిల్‌పై పడి గాలికి రెపరెపలాడుతున్న నోట్లవంక వేలుచూపుతూ రుక్మయ్య

"నేను చెప్పేది కూడా వినవయ్యా! నీ డబ్బు నా కక్కర్లేదు"

రుక్మయ్యకు అర్థం కాలేదు వంద రూపా యల నోట్లు గుప్పిట్లో తీసుకొని బలవంతంగా రుక్మయ్య చేతిలో పెడుతూ అన్నాడు రామయ్య "రుక్మయ్యా! ఇది నా డబ్బుకాదు నీది సంవత్సరం క్రితం నా కుమార్తె పెళ్ళి సందర్భంలో వంద రూపాయలు కానుకగా చదివించావు జ్ఞాపకముంది కదూ అది అటుంచి, మన స్నేహానికి చిహ్నంగా నేనేమీ ఇవ్వలేకపోయాను ఇప్పుడు మన స్నేహం ఇచ్చి పుచ్చుకోవటాలనే పట్టింపులో దిగింది కనుక ఈ డబ్బు నిర్మొహమాటంగా నీదే నాకెలాంటి హక్కులేదు"

రామయ్య కళ్ళలో నీళ్ళు తిరిగాయ్ రుక్మయ్య దిగాలు పడిపోయి రామయ్యని కౌగిలించుకొని


"రామయ్యా! నన్ను మన్నించవూ?" అన్నాడు. రామయ్య శాంతం వహించాడు కాని రుక్మయ్య ఎంత బలవంతం పెట్టినా డబ్బు వాపసు తీసుకో లేదు

ఆనాటి సాయంకాలం స్టేషనులో రైలెక్కు తూ, కూడా ఉన్న సుందరంతో అన్నాడు రుక్మయ్య "చూడవోయ్ సుందరం! ఈ వంద రూపాయలతో గట్టి చిక్కు వచ్చిపడిందోయ్. నువ్వి మాత్రం సాయం చేయాలోయ్ ఈ రూపాయల్ని నామాటగా చంద్రం చేతిలో పెట్టు బాబూ!"

సుందరం బెదిరిపోయి దూరంగా తొలగుతూ—

"నువ్వేమైనా అనుబావా! మీ గొడవల్లో మటుకు నేను దిగతలుచుకోలేదు. చంద్రం అసలే నేనంటే మండిపడిపోతున్నాడు. నువ్వే ఈ డబ్బు పంపించే ఏర్పాటు చెయ్యరాదా?" అన్నాడు.

ముక్కోపి రుక్మయ్య బావమరదిని చురచుర చూస్తూ "నువ్వింత అప్రయోజకుడివి అని తెలీ లేదోయ్ సుందరం!" అంటూ తప్పంతా సుందరం మీదికినెట్టి 'ముష్టి' వంద రూపాయలను పది లంగా జేబులో దాచుకున్నాడు! ★



వచ్చేవారం ప్రత్యేకసంచిక!



ఉత్తరాలు

(4-వ పేజీ తరువాయి)

"మల్లెలు—మిధనరాశి" అనే కథానిక, మన మ్నసును ఆకట్టుకొనే అత్యద్భుతమైన ఒక వింత పంథాలో నడిచింది "మధుర మనోహర సుందర వారి .. మందస్మిత నయనచకోరి" కుమారి "మల్లి" కథా నాయిక వీర (సు)కుమారుడు "రాముడు" నాయకుడు. "క్లర్కేశ్వరుడు"లాంటి సైనికులు నాయిక బొమ్మ అపర "శూర్పణఖ" ఇలా రామాయణం లోని పాత్రలతో కధలోని వారికి పోలిక తెచ్చి ఒక అపూర్వ సృష్టితో "మోడరన్ రామాయణం" రచించిన అపర వాల్మీకి" శ్రీ రామారావుగార్కి మా హృదయపూర్వక అభివందనములు"

పోలంరాజు రాధాకృష్ణమూర్తి (గుంటూరు)

*　　*　　*

ఆర్ ఎం చిదంబరంగారు వ్రాసిన క్రికెట్టూ క్రీగంటి చూపులు కథ చాలా బాగుంది కాని నర హరి మచిలీపట్నంలో బయలుదేరే మరదలు గౌరి ఏ రకం చీర కట్టుకుంటుందో, ఏరకం వాచి వానిటి బాగులు ధరిస్తుందో వూహించి క్రికెట్, వీరుడు (కాబోయే) గిరికి మద్రాసునుండి వుత్తరం వ్రాయడం హాస్యాస్పదంగా వున్నది రచయిత యిటువంటి చిన్న చిన్న విషయాలు దృష్టిలో వుంచుకుని వ్రాస్తే కథ యింకా రక్తి కట్టును రచయిత చిదంబరం గారికి నా అభినందనలు

యం ఎ డీన్ (మార్టేరు)

*　　*　　*

"క్రికెట్టు—క్రీగంటి చూపులు" కథ మన పత్రిక హోదాకు తగినదిగా వున్నది. కథ చదువుతున్నప్పుడు ఆ ఆనంధములో మరుగున పడిన సందేహం అల్లరి చేస్తోంది ఈ ఉత్తరం మీకు వ్రాయుట. గౌరితో కొన్ని గంటలపాటు ప్రయాణం చేసి, ఆమెను అంత నిశితంగా పరిశీలించిన గిరి ఆమె అవివాహిత అని ఎందుకు తెలుసుకోలేదో అరం అవుటలేదు. వివాహమైన హిందూ స్త్రీకి మెడలో మంగళసూత్రం, నల్ల పూసలు వుంటాయికదా? ఈ విషయం "లోవలి గిరి" కూడ గమనించక పోవుట శోచనీయం! గిరివంటి ఆటగాడ్ని అల్లరి పెట్టిన అమ్మాయి బందరు అమ్మాయి అవటం మాకు గర్వకారణం

—ఒక బందరు పాఠకుడు.

*　　*　　*

శ్రీ రంగధామ్‌గారు "వాత్సల్యౌషధం" కథ మొదలు, ముగింపు కూడా బాగా చేసినారు తండ్రి వాత్సల్యము బాగా చూపినారు. రామానికి మామయ్య చెప్పిన మాటలు, "ఒరేయ్ బాధ్యత అనేది అప్పు లాటిది ఇవాళ దానిని తీర్చకపోతే రేపు వడ్డీతోసహా ఇంకా భారమవుతుంది కొన్నాళ్ళకి పెరిగిపోయి తీర్చడం నీకలవి కాకుండా అయిపోయి నిన్ను పాతాళానికి తొక్కేస్తుంది" ఈ మాటలు ప్రతివారు జీవితములో జ్ఞాపకముంచుకొనవలసిన మాటలు ఇంతమంచి మాటలు, మాటలు అనుటకన్నా వజ్రాల మూట అనిన బాగుండును.

అ. శకుంతలాబాయి (సికింద్రాబాదు)

*　　*　　*

'ప్రియబాంధవి' కథ చాలా బాగుంది నిజంగా ఇది కల్పితకధ గాదు. కనీసము నూటికి యాభై మంది పంతుళ్ల కయినా యిలా తటస్థ మవుతూ ఉంటుంది పల్లెలో మధురాంతకం రాజారాం వ్రాసిన కథలన్నీ ఒక ఎత్తు, ఇది ఒక ఎత్తు వారు వ్రాసిన కథలన్నీ బాగుంటాయ్ అన్నింటిలో యిది మణిపూస లాంటిది

నారుశ్రీ (దిగువ అబ్బవరం)


*　　*　　*

బాలసాహితి

నారాయణరావుగారు వ్రాసిన "బుద్ధి ఒకరిసొత్తా" కథ చాల బాగున్నది. రచయితకు నా హృదయ పూర్వకాభి వందనములు.

నాసా సుబ్బయ్యలింగం, (నేలటూరు)

★



అడ్డం


2. వ్రర కనుపిస్తే నలువులో కొయ్య.
3. సమూహముకదూ!
6. మర్యాదముందు సాధారణంగా వస్తుంది.
7. లగ్నము.
8. పుట్టలో ఉంటుందా ?
9. పులులిక్కడ ఆమధ్య తక్కువ అయినదా?
11. మొదటి రెండంకెలుగల సంఖ్య.
12. అటునుంచి వ్రాసినా తెగేవస్తువే.
14. వడికేది.
15. తలక్రిందులుగా, ఆడే వ్యక్తి.
17. మాట ద్వారా, (మనస్సు ద్వారా జ్ఞాపకం చేసుకోండి!)
18. తిరగబడి ప్రవహించే నీరు 'మరీమాట్లాడు'
20. పత్రమా?
21. ఒక నది—శరతు నవలలలో ఒకదాని పేరు.
22. కలగాపులగమయిపోయిన వారిధి.
23. పోర్చుగీసువారిక్రిందనున్న ఒక ప్రదేశం.
24. అటునుంచి ఉండేచోటు వెతకండి!
26. తామరలో తిరిగేది.
27. నువ్వే!
29. మరలా ఆసక్తి చూపితే ఎర్రటి వర్ణము వెతికి చూడాలి.
30 బొగ్గుకి సంబంధించినదా?
32 అకటా! అక్క ఎక్కడ?
33 తిగలమధ్య శిరస్సు
35 అవును పూజకు కావలసినది ఇక్కడే ఉన్నది.
36. ప్రియమా?
37 మురని చంపినవా రెవరు?
38 క్షవరములోనే కాపలా కావాలి మరి!
39 తిరగబడిపోయి మాట్లాడేవాడు.

నిలువు

1. ఫలహారమనుకుంటారేమో కాని కాళిదాసు దీనికి ప్రసిద్ధిపొందాడంటారు!
2 కొలును స్ఫురింపచేసే రచయిత లెవరు?
4 ఉన్నది!
5 వినపడకుండాఉండే స్థితియేనా?
8 తిమిరము
10 క్రిందనుంచి పై వరకూ బట్టలు ఉతికే మనిషి
11. వేగమైన గమనము
13. ఇవేళ, రేపు, నిన్న, మొన్న అన్ని రోజులకీ ఉండేది .
16 తలక్రిందులుగా ముక్కులోనుంచి ప్రయాణంచేసి మనస్సుకు చేరేది.
17 గాలి!
19 విన్నావా దగ్గతెర? అంటే పెదవికోసం చూడండి.
20 ఆ పక్క తివ్వదానిలోనే ముక్కుఉందిటు
23 చపాతీలకు కావలసినదిదే
25 నక్షత్రమా?
26 కోరిక తమ మధ్యనే దాక్కుంది.
28 తేలికైనది
31 ఇది పడ్తేనే దెయ్యం పట్టిందంటారా?
32 రాత్రివంటి రాక్షసుడు
34 చిక్కువడిపోయిన తోక—క్రిందనుంచే వ్రాయండి
35 పూరిగుడిసె కనుక బూరె దొరికింది!

★

56-వ గళ్లనుడికట్టుకు జవాబు



యుక్తి

ఒకానొక రాజ్యమును ఒక రాజుగారు న్యాయంగా, ధర్మంతో పరిపాలిస్తున్నాడు. ఆయన తన ప్రజల కష్టసుఖాలను తెలుసుకొంటూ పాలించటమే కాక ప్రజాకంటకులైన వారిని, దొంగలు, దోపిడిగాండ్రను, తీవ్రంగా శిక్షిస్తూ ఉండేవాడు. ఆయన ఎప్పుడూ ఆడినమాట తప్పేవాడు కాదు.

ఒక రోజు రాజు సైనికులు ఇద్దరు దొంగలను తీసుకొని వచ్చి, రాజుగారి ఎదుట నిలబెట్టారు. వారిద్దరు పేరుమోసిన గజదొంగలు. రాజుగారు వారిద్దరకు ఉరిశిక్ష విధించి, మరునాడు ఉదయం వారిని ఉరితీయ మని ఆజ్ఞాపించారు.

మరునాడు ఉదయం వారిద్దరిని భటులు ఉరికంబం వద్దకు తీసుకువచ్చారు. రాజుగారు మొదటి దొంగనుచూచి 'చివరిసారిగా నీ కేమి కావాలో కోరుకో, ఇస్తాను' అని అన్నారు.

మొదటి దొంగ యుక్తిగా 'నా ప్రాణం నాకిప్పించండి' అని అన్నాడు. ఆడినమాట తప్పని రాజుగారు మొదటి దొంగను విడుదల చేయవలసి వచ్చింది.

ఆయన రెండవ దొంగతో "నీ ప్రాణం కాక నీ కేమి కావాలో కోరుకో" అని అన్నారు.

రెండవ దొంగ "నాకు దాహంగా ఉంది. మంచినీరు ఇప్పించండి" అని కోరాడు. రాజుగారు వెంటనే ఒక వెండి గిన్నెలో నీరు తెప్పించి, యిచ్చారు.

ఆదొంగ గిన్నెను తీసికొని, త్రాగబోయేముందు భయపడుతూ చుట్టూ చూశాడు. రాజుగారు అతనితో "భయపడవద్దు. నీవా నీరు త్రాగే



బొంబాయి పద్ధతి.

వరకు నిన్నేమి చేయము" అని అభయ మిచ్చారు.

వెంటనే ఆ దొంగ తన చేతిలో పాత్రను నేలమీదకు విసిరివేశాడు. ఆ నీరన్నీ ఒలికి, నేలలో యింకిపోయాయి. రాజుగారు "ఏమిటీపని" అని గద్దించారు.

ఆ దొంగ యిట్లా అన్నాడు: "మహారాజా, నేనా నీరు త్రాగనంతవరకు నన్నేమీ చెయ్యనని అభయమిచ్చారు. మీరు మీ మాట నిలుపుకొనండి"

ఈవిధంగా ఆ ఇద్దరు గజదొంగలు ప్రాణాలను కాపాడుకొన్నారు. తరువాత వారు రాజుగారి కొలువులోనే పని చేస్తూ, న్యాయంగా జీవించారు.

* * *

పంతులుగారు:- "ఒరేయ్ శ్యామూ! గోదావరిలో పడితే ఏంచేస్తావురా?"

శ్యామ్:- కాళ్లు విరగొట్టేస్తాన్ సార్.

పం:- (కంగారుగా) అదేమిట్రా! అలా అంటావ్!

శ్యామ్:- అవును సార్, గోద (గోడ్డు) ఆవరి (వరిపొలం)లో పడి మేసేస్తూంటే ఎవరైనా ఎలా ఊరుకొంటార్ సార్?

'సంగమేశ్వర్' (చినకొడపగల్లు)


* * *


ఇద్దరు మిత్రులు మాట్లాడుకొంటున్నారు. అప్పుడొక కోతి వారిదగ్గరకువచ్చి కిచకిచమంది.

మొదటివాడు రెండవవానితో ఇలా అన్నాడు. ఏరా బ్రదర్! అదుగో నీమిత్రుడు నిన్ను చూచి పలకరిస్తున్నాడు, నీకు వానర మిత్రులు కూడా వున్నారన్నమాట.

రెండవవాడు:- అదేమిట్రా అలా అంటావ్! నీకు వానర మిత్రులుకూడా వున్నారంటావేమిటీ "నా మిత్రులంతా వానరులేగా అన్నాడు.

టి. భాస్కరరావు (కాకినాడ)


(a+b+c)××


నేడే చూడండి!
మద్రాస్ సినీ లేబొరేటరీ వారు సమర్పించు
జూపిటర్ వారి..
కత్తి పట్టిన రైతు
డైరెక్షన్
A.S.A.స్వామి
మాటలు_పాటలు : సంగీతం
శ్రీశ్రీ • పామర్తి
REVATHI
STUDIO